ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

11-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 282, పేజీలు : 10+4 వెల : 6.50

రాజస్థాన్‌లో అతిచిన్న పోలింగ్ బూత్: 35 మంది ఓటర్లు 5లో
పగిలిన తాటిపూడి పైప్‌లైన్.. గ్యాలన్ల మంచినీరు వృథా 6లో

## గ్రామీణ సహకార వ్యవస్థలో
# వినూత్న సంస్కరణలు



### పారదర్శకంగా సహకార సంఘాల నిర్వహణ
### కంప్యూటీకరణ, ఇంటర్నెట్ సదుపాయం: సీఎం జగన్

**విజయవాడ.నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ సహకార సంఘ వ్యవస్థలో వినూత్న మార్పులు రైతుల మన్ననలను అందుకుంటున్నాయని సీఎం జగన్ స్పష్టం చేసారు. వ్యవసాయరంగానికి ఉపకరించు రీతిలో సహకార రంగంలో అనేక సంస్కరణలు చేసామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ వ్యవసాయ పరపతి సంఘాలు, ఇతర సహకార వ్యవస్థలపై సీఎం ప్రజలకు ప్రత్యేకంగా సందేశం పంపారు. ఈ సందర్భంలో ఆయా సభల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు సీఎం సందేశాన్ని, రంగాల వారీగా చేపట్టిన అభివృద్ధిని వివరిస్తున్నారు. రైతులకు సహకార వ్యవస్థ ఆర్థికంగా వెన్నుదన్ను నిలవాలన్న సిఎం ఆకాంక్షకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల నుంచి జిల్లా కేంద్ర సహకారబ్యాంకుల వరకు అనేక నూతన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గ్రామీణసహకార వ్యవస్థ పటిష్టానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ పెట్టింది. నష్టాల బాటలో ఉన్న సహకార సంఘాలను ఆర్థికంగా పరిపుష్టం చేస్తోంది. ఇప్పటికే గ్రామీణ సహకార వ్యవస్థల్లో పలు సంస్కరణలను తీసుకుని వచ్చింది. వాణిజ్య బ్యాంకుల తరహాలో సహకార బ్యాంకింగ్ రంగంలో కంప్యూటీకరణతో పాటుగా పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. నిర్వీర్యంగా మారిన గ్రామీణ సహకార వ్యవస్థకు పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత ≫2

## చంద్రబాబు స్కిల్‌స్కాం కేసు
# విచారణ 15కు వాయిదా

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు ప్రధాన బెయిల్ పిటిషన్ విచారణ ఈ నెల15కి వాయిదా పడింది. విచారణకు అదనపు ఏపీ హాజరు కాలేకపోతున్నట్లు సీఐడీ ప్రత్యేక పీపీ వివేకానంద కోర్టుకు తెలిపారు. ఈ అంశంలో సీఐడీ వాదనలు విన్పించడానికి మరింత సమయంగా అవసరమని ఆయన హైకోర్టును అభ్యర్థించారు. తొలుత విచారణను ఈనెల 22కి వాయిదావేయాలని ఏపీ హైకోర్టును ప్రత్యేక పీపీ వివేకానంద అభ్యర్థించగా హైకోర్టు అంగీకరించలేదు. మరో వారంపాటు గడువు పెంచాలంటే సాధ్యం కాదని స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు ప్రస్తుతం నాలుగువారాల మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. ఈ నెల 24వ తేదీతో ఈ బెయిల్ గడువు ముగుస్తుంది. ఇటీవలే చంద్రబాబు హైద రాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో ఐవోఎల్ నేత్ర శస్త్ర చికిత్సను చేయించుకున్నారు. ప్రస్తుతం ఆయన అక్కడి తన నివాస గృహంలో



ఉన్నారు. మధ్యంతర బెయిల్ పిటిషన్ నిబంధనలను అనుసరించి ఆయన మీడియాతో రాజకీయాంశాలు మాట్లాడకూడదు. ≫2

# రాజేష్‌ను హతమార్చే కుట్ర

### హైదరాబాద్‌లో ఏపి పోలీసులు రెక్కీ
### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సంచలన వ్యాఖ్యలు




**అమరావతి, నవంబరు10, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్ష పార్టీ నాయకులను భౌతికంగా ఇబ్బందులు పెట్టడం లేదా భౌతికంగా లేకుండా చేయాలని పోలీసుల సహకారంతో జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లో ఉన్న కిలారు రాజేష్‌పై కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు రెక్కీ నిర్వహించటాన్ని ఆయన తప్పుబట్టారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో రామయ్య మీడియాతో మాట్లాడుతూ పలు విషయాలను ప్రస్తావించారు. టిడిపి ముఖ్య నాయకులను పోలీసుల సహకారంతో అడ్డు తొలగించుకుని రాబోయే ఎన్నికల్లో గెలవాలని జగన్‌రెడ్డి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే మా పార్టీ ముఖ్యనాయకుడు కిలారు రాజేష్‌పై ఎపి పోలీసులు హైదరాబాద్‌లో రెక్కీ చేపట్టారని ధ్వజమెత్తారు. రెక్కీచేపట్టిన వారిలో కౌంటర్ ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులను హైదరాబాద్ పోలీసులు గుర్తించారని రామయ్య వెల్లడించారు. అతనితోపాటు ఉన్న మరోముగ్గురు ఎవరు? పులివెందుల రౌడీ బ్యాచా? లేక కిరాయి హంతకులా?వాళ్లు ఎవరో డిజిపి సమాధానం చెప్పాలన్నారు. మా పార్టీ నాయకుడు కిలారు రాజేష్‌ను వెంబడించి ఫొటోలు తీయాల్సిన అవసరం ఏమటని రామయ్య ప్రశ్నించారు. ముఖ్యనాయకులను అందరినీ చంపేసి, ఎన్నికలు చేసుకుంటారా? అంటూ నిలదీశారు. తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు కొందరు హైదరాబాద్‌లో ఉన్నారని, తరచూ వెళ్లి వచ్చే వారి కదలికలను గమనించటానికి ఎన్ని షాడో పార్టీలు వెంటాడుతున్నాయో ఎపి డిజిపి, సిఎం సమాధానం చెప్పాలన్నారు. మీకు ఏం హక్కు ఉందని, మా నాయకుల స్వేచ్ఛకు భంగం కల్గిస్తున్నారంటూ రామయ్య నిలదీశారు. ఇది రాజ్యాంగ విరుద్ధమే అవుతుందన్నారు. కిలారు రాజేష్‌ను చంపేయటానికి రెక్కీ నిర్వహించటం, కదలికలను గమనించటం వంటివి ≫2

# నిప్పుతో చెలగాటమా?

### బిల్లులలో గవర్నర్లు చేస్తున్న జాప్యంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్య

**న్యూఢిల్లీ,నవంబరు10 :** పంజాబ్ ప్రభుత్వం, ఆ రాష్ట్ర గవర్నర్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభన తీవ్ర ఆందోళన కలిగించే అంశమని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అసెంబ్లీ తీర్మానించి పంపిన బిల్లులకు ఆమోదం తెలపడంలో గవర్నర్లు ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారంటూ కొన్నిరాష్ట్రాలు ఆరోపిస్తున్న తరుణంలో భారత సర్వోన్నత న్యాయస్థానం మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో పంజాబ్ ప్రభుత్వం, ఆరాష్ట్ర గవర్నర్‌మధ్య నెలకొన్న ప్రతిష్టంభన తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. ఈ వ్యవహారంపై అసంతృప్తిగా ఉన్నామని తెలిపి ఈ క్రమంలో నిప్పుతో ఆడుతున్నారని పంజాబ్ గవర్నర్‌ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించిన సుప్రీం ధర్మాసనం బిల్లును ఆలస్యం చేయవద్దని సూచించింది. ఆసెంబ్లీ తీర్మానించిన బిల్లుఉ గవర్నర్ వద్ద పెండింగులో ఉన్న అంశంపై పంజాబ్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై భారత ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ≫2






Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

BHIMAVARAM: NEXA BHIMAVARAM WEST (NOVELTY REDDY AND REDDY MOTORS PVT. LTD. (NEXA DIV) PH: 04071326772).

Scan to book


Creative visualization. Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Trademarks used belong to respective Trademark Owners.
For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. Maruti Suzuki is the no. 1 makers of SUVs as per certificate issued by JATO dynamics limited on 12-September-2023 basis sales figures from April '2023 to August '2023.



శుక్రవారం డెహ్రాడూన్‌లో ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# వినూత్న సంస్కరణలు

ప్రాధాన్యత కుదుకున్నదని సీఎం భావిస్తున్నారు.ఈ క్రమంలో పెట్టుబడి అవసరాలతో పాటుగా ఆర్థికంగా సమృద్ధి సాధించే దిశలో సహకార వ్యవస్థను తీర్చిదిద్దుతుంది.సహకార వ్యవస్థ, ఏపీ సమాచార,పౌరసంబంధాల వర్గాల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు సహకార సంఘాలకు సంబంధించి పలు మార్గదర్శకాలు జారీ చేశారు.సహకార వ్యవస్థకు సంబంధించి సీఎం జగన్ అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు.సహకార సంఘాలు పంట రుణాలకు మాత్రమే పరిమితమయ్యే స్థితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని రావాలన్నారు. కోపరేటివ్ వ్యవస్థలో చోటు చేసుకున్న అవినీతి,అలసత్వంలాంటి పరిస్థితుల్లో పూర్తి మార్పును తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గత ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్థను బలహీన పర్చిందన్నారు.మన ప్రభుత్వం ఈ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చింది.ఆప్కాబ్‌ను రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో పటిష్టం చేయాలన్నారు.లాభాల్లో ఉన్న జిల్లా సహకార బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై నష్టాల్లో వున్న డీసీసీబీలకు అవగాహన కలిగించాలన్నారు. బ్యాంకింగ్ రంగంపై రైతులనుండి వచ్చే ఫిర్యాదులు, సలహాలు,సూచనలు కూడా స్వీకరించి దానిపై తగిన విధంగా చర్యలను తీసుకోవాలని సీఎం అన్నారు.ఆర్బీకెల్లో కియోస్కులను సమర్థవంతంగా వాడుకోవాలన్నారు.బ్యాంకింగ్ కార్యకలాపాల్లోను క్రియోస్కుల ద్వారా అప్‌లోడ్ చేసే సదుపాయంకుడా ఉండాలన్నారు. రైతులకు సంబంధించి డాక్యుమెంట్లను కియోస్కుల ద్వారా అప్‌లోడ్ చేసే సదుపాయంకూడా ఉండాలన్నారు.అందుకు అనుగుణంగా కియోస్కుల్లో మార్పులు,చేర్పులు చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో విప్లవాత్మక మార్పు దిశగా ప్రభుత్వ తీసుకువస్తున్న సంస్కరణల్లో భాగంగా మల్టీ పర్పస్ సెంటర్ల నిర్మాణాన్ని సీఎం జగన్ ఈ సందర్భంలో ప్రస్తావిస్తూ గిడ్డంగుల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు, నిర్దిష్ట వ్యవధిలో నిర్మాణాలు పూర్తికి కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.ప్రతి ఆర్బీకే పరిధిలోను మల్టీపర్పస్ సెంటర్లు ఏర్పాటు కావాలన్నారు,వీటిలో గిడ్డంగులు,డ్రైయింగ్ యార్డులు,కోల్డురూమ్‌లు,పంటల స్టోరేజి కేంద్రాలు,ఇతర వ్యవసాయ పరికరాలు,సామా గ్రి ఉండాలన్నారు.పాలవెల్లువ కార్యక్రమం రైతాంగ ప్రయోజనానికి ఉద్దేశించిందన్నారు.వ్యవసాయంలో అంతర్భాగంగానే పాడిపరిశ్రమను గుర్తించాలన్నారు. సహకార బ్యాంకింగ్ రంగాలో్లను,సంఘాల్లోను పాతుకుని పోయిన అవినీతిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డీసీసీబీలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటరీకరణ చేయాలన్నారు.మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దిష్ట సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.సహకార రంగం పునర్ వ్యవస్థీకరణపైన, పాలవెల్లువ,రైతుభరోసా కేంద్రాల పరిధిలో మల్టీపర్పస్ కేంద్రాలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోడీసీసీబీ (జిల్లా కేంద్ర సహకారబ్యాంకులు) సామర్థ్య పెరగాలన్నారు.మంచి యాజమాన్య పద్ధతులు రావాలన్నారు.పీఏసీఎస్‌లలో నిర్దిష్ట సమయంలోగా కంప్యూటరీకరణ చేయాలన్నారు. ఇందుకు వీలుగా కంప్యూటరీకరణకు ప్రణాళికను రూపొందించాలన్నారు,వచ్చే ఆర్థిక సంవత్సరంలోగా స్థిరీకరణ చేయాలన్నారు.చక్కెర కర్మాగారాల్లో ఇథనాల్ ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో వాణిజ్యబ్యాంకులు పోటీని తట్టుకునే స్థితిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, సహకార సంఘాలుండాలన్నారు. నాణ్యమైన రుణ సదుపాయం ఉంటే బ్యాంకులు బాగా వృద్ధి చెందుతాయన్నారు.మంచి ఎన్‌పీఏలను పాటించే విధంగా చర్యలు తీసుకున్నాం,.డీసీసీబీల ఆర్థిక పరిపుష్టంగా ఉండటంతో పాటుగా తగిన రీతిలో అడ్వాన్సులు ఇచ్చే,రాబట్టుకునే దిశలో చర్యలు చేపట్టాలి.డీసీసీబీలు పటిష్టంగా ఉంటే, రైతులు మేలు పొందుతున్నారన్నారు.రుణాలపై కచ్చితమైన భద్రత ఉన్నందున మంచి మేలు జరుగుతుంది. డీసీసీబీలు లాభాల బాట పట్టేలా కార్యచరణ చేసా.బంగారంపై రుణాలపై కచ్చితంగా సహకార బ్యాంకులో భద్రత ఉంటుందనే నమ్మకం రైతుల్లో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలి.రైతులు,సహకార బ్యాంకులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించే విధంగా చర్యలు చేపట్టాం.రైతులు సహకార బ్యాంకులను ఓన్‌చేసుకుంటే అవి లాభాలు సాధిస్తాయన్నారు,రైతులకు మంచి అండగా ఉంటాయన్నారు.బంగారం రుణాలు కీలకంగా వ్యవసాయ అవసరాలకు తీసుకునే లోన్లను సహకార బ్యాంకులు ఇవ్వాలన్నారు.తక్కువ వడ్డీకి బంగారు రుణాలు,గ్యారంటీ ఇస్తే రైతులు తమ ఇళ్లకు అందుబాటులో ఉండే సహకార బ్యాంకులను వినియోగించుకుంటారన్నారు. వ్యవసాయ రంగంలో మనం విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.వీటి ద్వారా రైతులకు గతంలో ఎన్నడు లేనిరీతిలో ప్రయోజనం జరుగుతుందన్నారు.



భారత్, అమెరికా 2+2 సమావేశం సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో భేటీ అయిన రక్షణమంత్రి రాజ్‌నాథ్, విదేశాంగ మంత్రి జైశంకర్, అమెరికా విదేశాంగమంత్రి బ్లింకెన్ తదితరులు

## చంద్రబాబు స్కిల్‌స్కాం కేసు విచారణ 15కు వాయిదా

తనపై స్కామ్ అభియోగంపైన వ్యాఖ్యానించకూడదు.ఆయన ఈ కేసులో పూర్తిస్థాయి బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌పై వచ్చే బుధవారానికి కోర్టు వాయిదా వేసింది

**ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబుపై పిటి వారెంట్‌పై విచారణ డిసెంబర్1వతేదికి వాయిదా:** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబుపై సీఐడీ దాఖలు చేసిన పిటి వారెంట్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణను డిసెంబర్1వతేదికి వాయిదా వేసింది. శుక్రవారం ఈ కేసుపై సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది.దీనిపై శుక్రవారం విచారణ జరిగింది.ఏసీబీ కోర్టులో విచారణ సందర్భంగా ఈ కేసులో ఈ నెల 30వ తేది వరకు చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం కోర్టు ఇటీవల ఆదేశించిన విషయాన్ని బాబు న్యాయవాదులు ప్రస్తావన తీసుకుని వచ్చారు. సీఐడీ తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

**స్కిల్ కేసులో ఏపీ హైకోర్టును ఆశ్రయించిన లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్:** స్కిల్‌స్కామ్ కేసులో టీడీపీ నేత నారా లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. స్కిల్ స్కామ్‌లో సీఐడీ అధికారులు తనకు సెక్షన్ 160 కింద నోటీసులు ఇచ్చారని రాజేష్ ఆరోపిస్తూ హైకోర్టులో తన న్యాయవాదుల ద్వారా పిటిషన్ దాఖలు చేశారు.విచారణ పేరుతో తనను సీఐడీ వేధించిందని ఆరోపించారు.శుక్రవారం ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.ఈ సందర్భంగా స్కిల్ కేసులో కిలారు రాజేష్‌ను ఎక్కడా నిందితునిగా పేర్కొనలేదని సీఐడీ తరపు న్యాయవాదులు న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లారు.రాజేష్ అభియోగాలను ఖండించారు. ఈ క్రమంలో ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు సీఐడీని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల17కు వాయిదా వేసింది.

# నిప్పుతో చెలగాటమా?

నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం మరోసారి విచారించింది. ఎన్నో ఏళ్లుగా మనదేశం సంప్రదాయాల ప్రకారం నడుస్తోంది. వాటిని అనుసరించాల్సిన అవసరం ఉంది. అని సుప్రీం ధర్మాసనం అభిప్రాయ పడింది. ఈ సందర్భంగా బిల్లులకు ఆమోదం తెలపకపోవడంపై పంజాబ్ గవర్నర్‌ను ఉద్దేశిస్తూ మీరు నిప్పుతో ఆడుతున్నారంటూ వ్యాఖ్యానించింది. అంతేకాకుండా అసెంబ్లీ సమావేశం రాజ్యాంగ విరుద్ధమని గవర్నర్ పేర్కొనడాన్ని తప్పుపట్టింది. ఇదే సమయంలో ప్రోరోగ్ చేయకుండా అసెంబ్లీ ఎందుకు వాయిదా వేశారంటూ పంజాబ్ ప్రభుత్వాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఇదిలా ఉంటే, బిల్లు పెండింగ్ విషయంపై ఇటీవల జరిగిన వాదనలు సమయంలో గవర్నర్ జాప్యంపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులం కాదనే వాస్తవాన్ని గవర్నర్లు విస్మరించరాదని న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంపై గవర్నర్లు తమ పనితీరుపై చిన్నపాటి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం కనిపిస్తోందని అభిప్రాయపడింది. గవర్నర్ల తీరుపై అసంతృప్తిని వ్యక్తంచేస్తూ వ్యాఖ్యానించింది.

# రాజేష్‌ను హతమార్చే కుట్ర

చేస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. రాజకీయ పదవులు శాశ్వతం కాదని, కానీ అధికారులు శాశ్వతం అన్నారు.. జగన్‌రెడ్డికి భజన చేయటం డిజీపి ఆపాలన్నారు. జగన్‌రెడ్డి సిఎం అయినప్పటి నుంచి పోలీసులు వారి విధివిధానాలను మర్చిపోయారన్నారు. పోలీసు వ్యవస్థ క్రైమ్ మీటింగ్‌లు కానీ, డ్యూటీ మీటీలు కానీ, వార్షిక తనిఖీలు కానీ చేయకుండా, కేవలం జగన్ సేవలో తరించటం కృతజ్ఞత కాదన్నారు.. తెదేపాకు చెందిన వందలాది మందిపై కేసులు పెట్టి, అరెస్టు చేశారన్నారు. కానీ ఒక్క కేసులో పూర్తిస్థాయి చార్జిషీట్లు లేవని అన్నారు. సోషల్‌మీడియాలో పోస్టింగ్‌లపై తాను 45 ఫిర్యాదులు ఇచ్చానని, కానీ అవి ఏం అయ్యాయో తెలియదన్నారు. పోలీసుల నుంచి స్పందన లేదన్నారు. కిలారు రాజేష్‌తోపాటు మా నాయకులపై ఎన్ని షాడో పార్టీలు పనిచేస్తున్నాయో డిజీపికి శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు.. హైదరాబాద్ పోలీసులు కేసు నమోదుచేసి కేసును తీవ్రంగా పరిగణించి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. బెట్టింగ్లులు, మావోయిస్టులు, జాతీయ-అంతర్జాతీయ విద్రోహ శక్తుల కదలికలను గమనించాల్సిన కౌంటర్ ఇంటెలిజెన్స్‌ను తెలుగుదేశం నాయకులపై ప్రయోగించటం చట్ట వ్యతిరేకమన్నారు. కిలారు రాజేష్‌ను వెంబడించిన ఆ నలుగురిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తున్నామన్నారు.కిలారు రాజేష్‌పై రెక్కీ నిర్వహించటం పౌరహక్కులకు భంగం కలిగించటమేనని వర్ల రామయ్య వ్యాఖ్యానించారు.

# పొంగులేటి ఇంటిలో కీలక పత్రాలు స్వాధీనం?!

**హైదరాబాద్,నవంబర్11.ప్రభాతవార్త:** పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసం నుంచి ఆదాయపన్ను శాఖ అధికారులు కీలకమైన డాక్యుమెంట్లు తీసుకొని వెళ్లినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గురువారం తెల్లవారు జాము నుంచి ఐటీ సోదాలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధించిన 33 ప్రదేశాల్లో చెన్నై, బెంగుళూరు వంటి మహానగరాలలో పాటు నారాయణపూర్ అనే కుగ్రామం వరకు అనేక వూళ్ళలో జరిగాయి. శుక్రవారం జూబ్లిహిల్స్‌లోని పొంగులేటి ఇంటిలో రెండు బృందాలు తనిఖీలు చేశారు. నివాసంలోని ఒక గదిలో అధికారులు చాలా సేపు ఉన్నారు. ఆఖరి ఆ గదిలో నుంచి మూడు బ్యాగులు (బ్రీఫ్‌కేసు ప్రింటర్,కీలక డాక్యుమెంట్లు తమ వెంట ఐటి అధికారులు తీసుకెళ్లినట్లు తెలిసింది. మరోవైపు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లో రాఘవా ప్రైడ్ ఆఫీసులో ఐటి అధికారులు తనిఖీ చేశారు. జూబ్లిహిల్స్, బంజారాహిల్స్,సికిందరాబాద్, లాంకోహిల్స్,రాయదుర్గం, బషీర్‌బాగ్, ప్రాంతాలతో పాటు ఖమ్మం నగరం ఖమ్మం రూరల్ పాలేరు స్వగ్రామం కల్లూరు మండలంలోని నారాయణపురంలో సోదాలు రెండో రోజు కూడా జరిగాయి. అంతే కాకుండా బెంగుళూర్ చెన్నైయిల్లో కూడా చేశారు.

# తెలంగాణ భవిష్యత్తుకు దారి కామారెడ్డి
## కెసిఆర్ పాలనకు చరమగీతం ప్రారంభం
## నామినేషన్ అనంతరం టిపిసిసి చీఫ్ రేవంత్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, నవంబర్10,ప్రభాతవార్త:** తెలంగాణ భవిష్యత్ కామారెడ్డి ప్రజలు నిర్ణయించబోతున్నారని, బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా వున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డిలో నామినేషన్ సమర్పించి అనంతరం జరిగిన బిసి డిక్లరేషన్ సభలో ఆయన ప్రసంగించారు. దేశం మొత్తం ఇవ్వాల కామారెడ్డి ప్రజలు ఇచ్చేతీర్పుపై ఆసక్తితో ఎదురు చూస్తున్నదని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కావాలనుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడైనా నన్ను గెలిపిస్తారు కానీ కెసిఆర్‌ను ఓడించేందుకు కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నాను అని రేవంత్‌రెడ్డి అన్నారు. గజ్వేల్‌లో 10ఏళ్ళ పాటు మోసం చేశారు. కామారెడ్డి భూములపై కెసిఆర్ కన్నుపడింది అందుకే ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. కెసిఆర్ సచివాలయానికి రారు ప్రజాసమస్యలు పరిష్కరించరు అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. 2015లో లింబయ్య అనే రైతు సెక్రటేరియట్ ఎదుట ఉరేసుకున్నాడు. దాన్యం విక్రయానికి తీసుకొచ్చి బీరయ్య అనే రైతు కుప్పల వద్ద పదిహేను రోజులు పడిగాపులు కాసి చివరకు గుండెపోటుతో ప్రాణం పోయింది ఇదే జిల్లాలో. కోనాపూర్ నీతల్లిగారి వూరని చెబుతున్నావ్ ఆత్మహత్య చేసుకున్న రైతులను ఎందుకు ఆదుకోలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు,. కామారెడ్డిని బంగారు తునక చేస్తా అంటున్నా నువ్వు గజ్వేల్‌లో ఏం చేసినవు? గజ్వేల్ ఎర్రవెల్లి రైతులకు నువ్వు ఏం చేశారు.గజ్వేల్ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడినావు గజ్వేల్ ప్రజలు నీకు అండగా వుంటే కామారెడ్డికి ఎందుకు వచ్చినవ్, గజ్వేల్ రైతుల ప్రాణాలతో చెలగాటమాడిన నువ్వు ఇప్పుడు కామారెడ్డి రైతుల ప్రాణాలతో చెలగాటమాడటానికి వస్తున్నావా? కామారెడ్డి మాస్టర్ ప్లాన్ తో భూములు కొల్లగొట్టడానికి వస్తున్నావు అని రేవంత్ ఘాటుగా విమర్శలు చేశారు. రైతులు తిరగబడటంతో కొడుకును పంపి మాస్టర్‌ప్లాన్ రద్దు చేసినవ్ రద్దుకావాల్సింది మాస్టర్ ప్లాన్‌కాదు మీ పాలన రద్దుకావాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఒక బిసి గంపగోవర్థన్ సీటు కెసిఆర్ గుంజుకున్నడు. గంపగోవర్థన్ గంపకింద కమ్మినట్లు కామారెడ్డి ప్రజలను కూడా గంపకింద కమ్మాలని చూస్తున్నడు కెసిఆర్ కామారెడ్డి ప్రజలు చూస్తూ వూర్కొంటారా? అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ పోటీ చేయాలనుకుంటే సిద్దిపేట, సిరిసిల్ల లేవా రేవంత్ ప్రశ్నించారు. కామారెడ్డి ప్రజలు కెసిఆర్‌ను బండకేసి కొట్టుడు ఖాయం అని జోస్యం చెప్పారు. కెసిఆర్‌ను రెండుసార్లు ముఖ్యమంత్రిని చేస్తే లక్షకోట్లు సంపాదించారు మూడోసారి గెలిపించుమని కోరుతున్నారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబానికే పదవులు వచ్చాయన్నారు. మీకు పదవులు అనుభవించేందుకు విద్యార్థులు ఆతహత్య చేసుకున్నారు ఆర్టిసి కార్మికులు ఉద్యోగులు ఉద్యమాలు చేశారు కానీ వారి సమస్యలు పరిష్కరించడంలో ఉదాసీనత వ్యక్తం చేశావు. కెసిఆర్‌ను రాజకీయంగాబొందపెట్టడానికి కామారెడ్డిని ఎంచుకున్నాను ప్రజలు దీవించాలి. కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలని షబ్బీర్ అలికి నాకు ప్రత్యేకంగా చెప్పారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేలను కొనడానికి పోయిన రేవంత్‌రెడ్డిని మీరు ఎమ్మెల్యే చేయొద్దని అంటున్నారు కదా 40మంది ఎమ్మెల్యేలను 12మంది ఎమ్మెల్సీలను ఇద్దరు ఎంపిలను కొన్నది నీవు కదా గంప ఏపార్టీవాడు ఆయన్ను టిడిపి నుంచి కొన్నది నువ్వుకాదా అని ప్రశ్నించారు. ఆలుగడ్డ శ్రీను సబితమ్మ ఏపార్టీనుంచి గెలిచారు ఏపార్టీలో మంత్రి పదవులు అనుభవిస్తున్నారని నిలదీశారు. టిడిపి కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీల నుంచి ఎమ్మెల్యేలను, జడ్పీటిసిలను ఎంపిటిసిలను కొనుగోలు చేసింది మీరు కాదా అని రేవంత్ బిఆర్ఎస్ అధినేతలు కెసిఆర్‌ను, కెటిఆర్‌ను హరీష్‌రావులను ఉద్దేశించి ప్రశ్నించారు,. రాష్ట్రాన్ని అమ్మకాలుకొనుగోలు కేంద్రంగా మార్చిందిమీరు కాదా అని ప్రశ్నించారు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, జడ్పీటిసిలు ఎంపిపిల కొనుగోలుపై సిబిఐ విచారణకు కెసిఆర్ కెటిఆర్ సిద్ధమా సూటిగా అడిగే ఈ ప్రశ్నకు సమాధనం చెప్పాలని డిమాండ్ చేశారు. నువ్వు సిద్ధమైతే సిబిఐకి ఉత్తరం రాయాలే రేవంత్ సవాల్ విసిరారు. కామారెడ్డిప్రజలకు న్యాయం జరుగాలంటే కాంగ్రెస్ గెలవాలి ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి అని ఆయనఅన్నారు.మూడోసారి ముఖ్యమంత్రిగా దోచుకోవడానికి వస్తున్నాడు. బూచోడు వచ్చి మీ భూములు గుంజుకుంటాడు మీకు కనబడదు మీకు వినబడదు అని అన్నారు.

# తెలంగాణలో 19 చోట్ల సిపిఎం, కొత్తగూడెంలో సిపిఐ నామినేషన్లు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం 19 స్థానాలకు పోటీచేస్తున్న నేపథ్యంలో శుక్రవారం నామినేషన్ల గడువు ముగిసే సరికి 19 మంది తమ నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు లేకపోవడంతో స్వతంత్రంగానే సీపీఎం 19 స్థానాల్లో పోటీ చేస్తుంది. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ సైతం సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరితో మాట్లాడినప్పటికీ తెలంగాణ రాష్ట్ర పార్టీ ససెమిరా అనడంతో కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా స్వతంత్రంగానే పోటీ చేస్తుంది. అయితే సీపీఐ పోటీచేసే స్థానంలో తాము పోటీ చేయబోమని ప్రకటించిన నేపథ్యంలో కొత్తగూడెంలో సీపీఎం తరపున పోటీ చేయలేదు.

రాష్ట్రంలోని 19 నియోజకవర్గాల్లో సీపీఎం పోటీ చేస్తుంది. భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లందు, పాలేరు, మధిర, వైరా, ఖమ్మం, సత్తుపల్లి, మిర్యాలగూడెం, నకిరేకల్, నల్గొండ, మునుగోడు, భువనగిరి, హుజూర్‌నగర్, కోదాడ, జనగాం, ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో సీపీఎం స్వతంత్రంగా పోటీ చేస్తుంది. కాంగ్రెస్ పార్టీతో సీపీఐ పొత్తు ఉన్నందున రాష్ట్రంలో కేవలం ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో మాత్రమే పోటీ చేస్తోంది.

సీపీఐతో తమకు అవగాహన ఉన్న నేపథ్యంలోనే కొత్తగూడెంలో తాము పోటీ చేయడం లేదని సీపీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. సీపీఎంకు ఓటేసి బూర్జువా పార్టీలను ఓడించాలని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజకీయ దళారీలకు, ప్రజా పోరాటాలకు మధ్య పోటీ జరుగుతుందని ఎవరిని గెలిపించాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీని ఓడించే శక్తి సీపీఎం ఒక్కటేనని.. బీజేపీకి భయపడే బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోలేదని బీవీ రాఘవులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి పార్టీ కాదని.. హ్యాండిచ్చే పార్టీ అని రాఘవులు మండిపడ్డారు.

## వారం - వర్జ్యం

తేది : 11-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
త్రయోదశి మ.1.58
చిత్త రా.1.46, వ.ఉ.8.41-10.23
దు.ఉ.6.09-6.55
శుభసమయం ఉ.7.40-8.10
స్వాతి కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఎదుటివారు చెప్పేది ఆసాంతం విని ప్రత్యుత్తరం ఇవ్వండి. వాహన యోగ సూచన.

**వృషభం :** నూతన వస్తు వస్త్రాలను కొనుగోలు చేస్తారు. సాంకేతిక రంగంలోని వారికి అనుకూలం.

**మిథునం :** నమ్మిన సిద్ధాంతాల కోసం కొన్ని త్యాగాలు చేయవలసి వస్తుంది. స్వల్ప ధనలాభ సూచన.

**కర్కాటకం :** అవసరాలకు అనుకూలమైనంత ధనాన్ని కలిగి ఉంటారు. ప్రచారాలలో పాల్గొంటారు.

**సింహం :** ఓర్పులేని వారి వలన కొంత ఇబ్బందులను ఎదుర్కొంటారు. సమన్యాయంతో వ్యవహరిస్తారు.

**కన్య :** చేతి వృత్తి పనివారికి, ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారస్తులకు సానుకూలంగా ఉంటుంది.

**తుల :** మీ శక్తి సామర్థ్యాలు గుర్తింపదగినవిగా ఉంటాయి. అసహనాన్ని కలిగి ఉంటారు.

**వృశ్చికం :** అన్యభాషలు నేర్చుకోవాలనుకునే మీ కోరిక నెరవేరే సూచనలు గోచరిస్తున్నాయి.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగాల పరంగా మీ ప్రతిభాపాటవాలు వెలుగుచూస్తాయి. ధనలాభం.

**మకరం :** అసహనాన్ని ఏమాత్రం దరిచేరనీయరు. స్వయం కృతాపరాధాలు చోటు చేసుకుంటాయి.

**కుంభం :** ఆర్థికపరమైన వ్యవహారాలు ఆశించిన స్థాయిలో ఉంటాయి. సభలలో పాల్గొంటారు.

**మీనం :** విదేశీయాన వ్యవహారాలలో ఏర్పడిన సాంకేతిక లోపాలు సద్దుమణుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో॰, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:10/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 621948
2nd Prize Rs.7000/- 51892
3rd Prize Rs.3500/-
09930 16485 31330 35751 38074
43882 67806 74568 76860 82890
4th Prize Rs.200/-
0678 0843 2520 2593 3819 4717 7004
7605 8000 8084
5th Prize Rs.100/-
0217 1818 4950 5645 5973 6647 6669
6873 8423 9612
6th Prize Rs.50/-
0137 1887 2853 4123 5444 7304 8839
0218 1989 2869 4180 5488 7512 8894
0281 2003 2986 4209 5596 7719 9009
0331 2009 3002 4516 5776 7886 9366
0774 2014 3014 4646 5793 7902 9513
0799 2275 3237 4747 5797 7984 9521
1157 2292 3341 4759 6004 8136 9752
1333 2300 3378 4843 6090 8150 9802
1428 2313 3384 4853 6134 8310 9956
1523 2395 3488 5023 6160 8528 9966
1583 2539 3503 5169 6317 8548
1774 2541 3817 5189 6476 8664
1824 2688 3836 5272 6713 8760
1826 2808 3868 5358 6984 8811
1838 2824 3931 5406 7261 8814

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 334455
2nd Prize Rs.7000/- 35112
3rd Prize Rs.3500/-
11368 13588 13875 23747 56522
59299 67202 87962 96775 97986
4th Prize Rs.200/-
1304 2154 2363 3219 3491 5461 5838
7228 9282 9366
5th Prize Rs.100/-
0584 2706 2891 3434 6002 6098 6872
7528 8736 9230
6th Prize Rs.50/-
0014 1167 2649 4302 5824 6796 8966
0069 1179 2655 4324 5827 6862 9035
0101 1354 2738 4466 5840 6890 9083
0114 1717 2744 4656 5877 6960 9114
0138 1723 3436 5027 6061 7020 9197
0247 1867 3455 5128 6156 7282 9210
0263 2006 3558 5185 6303 7615 9374
0634 2028 3623 5214 6405 7869 9411
0683 2062 3690 5231 6414 7908 9671
0947 2207 3839 5328 6719 8006 9906
0990 2224 4009 5340 6743 8358
1056 2287 4045 5495 6764 8399
1063 2357 4107 5535 6769 8457
1092 2435 4119 5681 6776 8580
1152 2499 4275 5813 6788 8851

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:10/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 272630
2nd Prize Rs.7000/- 87665
3rd Prize Rs.3500/-
11046 14997 16561 26726 38494
43565 48760 50249 58394 96660
4th Prize Rs.200/-
0485 0669 2359 3437 4152 4495 4580
4725 5885 8615
5th Prize Rs.100/-
2089 2151 2646 3454 4767 5180 8115
8189 8196 9101
6th Prize Rs.50/-
0325 2324 3567 4942 6960 8005 9349
0524 2368 3580 5100 7173 8246 9419
0813 2452 3592 5171 7182 8268 9499
0824 2477 3607 5183 7226 8410 9532
1227 2523 3824 5266 7289 8413 9550
1233 2656 4008 5375 7320 8497 9627
1287 2705 4034 5590 7335 8526 9708
1632 2996 4066 5670 7367 8543 9840
1636 3137 4174 5703 7401 8898 9841
1678 3162 4247 5707 7416 9023 9902
1739 3239 4474 6244 7446 9128
1806 3307 4690 6523 7457 9152
2003 3332 4697 6604 7633 9155
2163 3404 4756 6605 7859 9177
2301 3510 4812 6641 7958 9192

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 957712
2nd Prize Rs.7000/- 06238
3rd Prize Rs.3500/-
16514 29435 42409 49461 54751
61974 70380 79398 80258 92241
4th Prize Rs.200/-
0006 0893 1939 4561 5370 6886 7936
8094 8395 9480
5th Prize Rs.100/-
0652 1839 2213 3547 3659 5729 7016
8361 8517 9175
6th Prize Rs.50/-
0004 1197 2705 3999 5483 6890 8615
0031 1363 2791 4083 5513 7013 8633
0130 1639 3142 4220 5543 7122 9372
0209 1927 3245 4248 5759 7209 9407
0312 1975 3363 4272 5861 7244 9436
0322 2015 3364 4469 5905 7337 9573
0422 2037 3403 4494 5941 7472 9621
0518 2072 3419 4496 5946 7524 9641
0645 2085 3421 4580 6182 7706 9713
0737 2442 3617 4642 6287 7828 9847
0924 2522 3773 4724 6412 7840
0983 2547 3779 4876 6440 7930
1008 2590 3855 5079 6488 8064
1103 2595 3862 5183 6533 8111
1149 2701 3938 5286 6851 8413

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:10/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 591201
2nd Prize Rs.7000/- 81622
3rd Prize Rs.3500/-
12629 48308 59253 62050 62560
67089 69694 76749 79110 96916
4th Prize Rs.200/-
0224 0767 1867 2371 3897 3900 7141
7292 9618 9960
5th Prize Rs.100/-
0040 0926 1161 1800 2239 4306 5337
5409 6268 6463
6th Prize Rs.50/-
0046 1785 2990 4230 5828 7162 9070
0058 1848 3122 4382 5837 7333 9127
0237 1933 3123 4563 5932 7814 9130
0373 2076 3135 4629 6048 7825 9421
0500 2116 3248 4661 6051 7839 9461
0658 2134 3312 4741 6196 7901 9518
0705 2188 3414 4971 6333 7927 9606
0832 2431 3465 5375 6386 8173 9656
0864 2602 3596 5380 6390 8205 9897
0873 2710 3612 5441 6583 8312 9976
0883 2716 3754 5505 6694 8513
1135 2845 3875 5596 6815 8700
1232 2922 3949 5641 6880 8712
1349 2935 3959 5667 6989 8829
1586 2944 4191 5744 7114 8843

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 386156
2nd Prize Rs.7000/- 06473
3rd Prize Rs.3500/-
14679 38707 40931 46321 52592
57688 58435 71731 82982 88369
4th Prize Rs.200/-
0077 0526 0872 0933 1005 4345 7250
8442 8999 9113
5th Prize Rs.100/-
1658 2904 3193 3987 4216 4922 5668
6322 8394 8480
6th Prize Rs.50/-
0035 1812 2795 3915 5230 7953 9197
0141 1815 3019 3955 5422 8164 9198
0143 1818 3048 4010 5505 8223 9276
0230 1959 3073 4229 5899 8225 9478
0289 2002 3127 4310 6054 8236 9521
0376 2003 3280 4463 6235 8265 9527
0412 2026 3284 4678 6308 8336 9570
0572 2111 3369 4684 6348 8469 9644
0627 2186 3407 4700 6612 8636 9645
1137 2263 3410 4750 6875 8776 9960
1151 2317 3503 4805 7394 8875
1214 2362 3557 4845 7568 8901
1284 2365 3594 4887 7641 8945
1370 2404 3636 5131 7786 9127
1385 2446 3735 5140 7921 9156

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:10/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 413605
2nd Prize Rs.7000/- 77101
3rd Prize Rs.3500/-
08034 24682 30319 42081 60831
61410 68370 72569 85758 95232
4th Prize Rs.200/-
0983 1261 2814 4022 6453 7013 7018
7291 7718 9832
5th Prize Rs.100/-
0242 0349 2797 4231 4891 7420 8187
8936 8954 9483
6th Prize Rs.50/-
0016 1397 3325 5329 6427 8151 9485
0274 1481 3376 5353 6564 8193 9500
0573 1513 3718 5413 6805 8290 9631
0590 1569 3810 5472 6916 8521 9672
0653 1651 4567 5494 6953 8694 9704
0782 1913 4581 5527 6966 8804 9728
0828 2207 4822 5581 7003 8805 9767
0846 2259 5077 5634 7072 8819 9780
0847 2422 5109 5663 7520 8865 9954
0894 2671 5212 5674 7652 8905 9957
0974 2677 5221 6079 7714 8974
1096 2856 5239 6094 7863 8977
1196 2963 5251 6112 7899 8998
1212 3016 5281 6144 7909 9088
1368 3030 5314 6223 8000 9142

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 153529
2nd Prize Rs.7000/- 96608
3rd Prize Rs.3500/-
03804 19414 26938 28456 28623
34960 52364 57348 88840 96548
4th Prize Rs.200/-
0270 1476 3931 5218 6351 6657 7192
7324 9466 9752
5th Prize Rs.100/-
0460 0998 1041 1915 2788 3408 4186
4246 5073 8516
6th Prize Rs.50/-
0121 0867 2924 4817 6555 8109 9415
0136 0912 2937 4941 6745 8113 9467
0162 1034 3197 5036 6891 8268 9683
0168 1084 3358 5250 6896 8342 9747
0173 1154 3683 5299 6906 8346 9764
0186 1300 3884 5503 7008 8359 9836
0408 1339 4192 5759 7064 8766 9915
0418 1396 4256 5943 7067 8809 9972
0458 1444 4397 6077 7100 9088 9996
0471 1594 4454 6082 7529 9148 9999
0481 1669 4461 6093 7562 9208
0540 1893 4536 6483 7714 9228
0636 1973 4666 6487 7794 9282
0810 2435 4702 6523 7821 9330
0861 2910 4751 6547 8070 9390

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:10/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 524764
2nd Prize Rs.7000/- 79318
3rd Prize Rs.3500/-
19705 39391 47784 49493 67084
71817 73445 77340 84195 97170
4th Prize Rs.200/-
0773 0821 4446 5464 5914 6106 6746
8666 8714 8827
5th Prize Rs.100/-
0003 0397 1078 3371 4294 5979 7183
8428 9506 9706
6th Prize Rs.50/-
0172 1363 3187 5014 6315 7159 8892
0252 1703 3203 5039 6385 7200 8899
0278 1821 3486 5078 6398 7281 8985
0337 1826 3509 5201 6428 7426 9167
0349 1922 3737 5219 6585 7468 9253
0401 2055 3875 5220 6606 7533 9474
0458 2142 3990 5326 6625 7610 9655
0612 2154 4069 5364 6729 7959 9733
0672 2168 4094 5414 6830 8073 9817
0701 2327 4163 5453 6851 8226 9897
0732 2486 4342 5517 6925 8237
0963 2523 4775 5686 7088 8389
1143 2701 4820 5852 7121 8690
1145 3120 4899 6040 7133 8811
1203 3174 4902 6157 7134 8864

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 574323
2nd Prize Rs.7000/- 54236
3rd Prize Rs.3500/-
03589 06738 13837 18059 47106
54226 63685 70815 72338 98541
4th Prize Rs.200/-
2604 3145 4512 4923 6470 7749 7937
8157 8298 9249
5th Prize Rs.100/-
0875 1281 3351 5396 6163 6238 6335
8142 9363 9941
6th Prize Rs.50/-
0025 1067 2494 3670 5170 7118 8992
0232 1216 2540 3675 5255 7286 9032
0246 1260 2719 3782 5371 7294 9259
0359 1358 2787 3918 5710 7391 9292
0368 1359 2819 3956 5719 7440 9390
0467 1422 2837 4002 5846 7752 9465
0505 1523 3016 4265 6160 7807 9611
0518 1562 3352 4440 6294 7836 9759
0570 1666 3369 4536 6445 8062 9886
0580 1727 3409 4706 6554 8079 9900
0722 1728 3444 4787 6572 8200
0745 2049 3484 4878 6629 8296
0879 2060 3524 4947 6643 8529
0884 2099 3534 5007 6677 8761
1002 2192 3583 5077 6994 8851

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:10/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 843467
2nd Prize Rs.7000/- 65442
3rd Prize Rs.3500/-
19494 21237 32349 43209 54600
65959 76141 76833 87714 98588
4th Prize Rs.200/-
1352 1560 3032 4399 4803 5126 5346
6287 9350 9633
5th Prize Rs.100/-
1291 1893 1962 2033 2253 3150 3729
6407 7557 7715
6th Prize Rs.50/-
0116 1455 3055 4745 6312 7491 9029
0198 1518 3078 4815 6345 7827 9076
0212 1550 3141 5275 6354 7852 9180
0256 1581 3163 5503 6362 7905 9182
0467 1809 3427 5569 6395 8031 9466
0488 1948 3465 5643 6573 8157 9513
0515 2010 3512 5692 6694 8319 9532
0565 2144 3618 5707 6978 8361 9807
0597 2207 3792 5743 6980 8461 9903
0734 2453 4162 5877 7072 8494 9933
0824 2592 4355 5913 7208 8521
0989 2604 4384 5921 7254 8557
1027 2758 4404 6047 7402 8637
1063 2931 4471 6097 7427 8702
1199 3005 4566 6142 7442 8776

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 742827
2nd Prize Rs.7000/- 31640
3rd Prize Rs.3500/-
18557 29761 42180 53141 53584
64263 64738 75270 86973 97772
4th Prize Rs.200/-
0610 1667 2109 5109 5517 7077 7816
8552 9644 9758
5th Prize Rs.100/-
2260 2880 2970 3834 6217 7250 7635
7675 8034 8647
6th Prize Rs.50/-
0024 0926 2286 3677 5171 7604 9524
0035 0992 2386 3783 5789 7618 9601
0072 1043 2403 3949 5800 8012 9602
0092 1052 2456 4153 5858 8029 9607
0241 1406 2544 4170 5883 8068 9621
0354 1611 2550 4184 6060 8155 9678
0426 1643 2785 4388 6127 8451 9697
0485 1720 2820 4438 6229 8524 9719
0512 1903 2878 4532 6399 8567 9763
0540 1948 2969 4611 6567 8620 9910
0582 2082 3013 4660 7189 8750
0639 2181 3234 4672 7312 8783
0644 2230 3236 4715 7334 8895
0838 2233 3417 4783 7392 9326
0924 2253 3527 4971 7550 9492

# శివయ్య సన్నిధిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పూజలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 10 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంటుంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చిన ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ఇక్కడ నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే అధికారులు ఆలయంలోని సహస్రలింగేశ్వరస్వామి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు.



మహారాష్ట్ర ముఖ్యమంత్రి షిండే దంపతులకు మెమొంటో అందిస్తున్న ఎంఎల్‌ఏ ఇఓ

శుక్రవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే కుటుంబసమేతంగా మహిమాన్వితమైన కాలసర్పదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. వారు ఆలయానికి రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు వేదపండితులచే స్వాగతం పలికారు. ప్రోటోకాల్‌మేరకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయానికి

**ఎంఎల్‌ఏచే ప్రత్యేక ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భారత దేశ నలుమూలల నుంచి రాజకీయ నాయకులు, అధికారులు వచ్చినపుడు ఆలయాధికారులతో పాటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరై వారికి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఆయనే ఓ గైడ్‌లా ఆలయానికి సంబంధించిన చరిత్ర, ఆలయాభివృద్ధికి వైకాపా ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ, ఆలయంలో తాను అందించిన వితరణలను వివరిస్తున్నారు. అంతేకాక చారిత్రత్మకమైన ఆలయంకు సంబంధించిన సమాచారాన్ని ఆయా రాష్ట్రాల టూరిజంలో పొందుపరచాలని కోరుతున్నారు. శుక్రవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాగా ఆయనతో పాటు శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ఆలయంలోని పూజలు, పూజల ప్రాధాన్యత ఇక్కడ ప్రధానాంశాలను వివరించారు. స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేసి మూల విరాట్టుకు సంబంధించిన వివరాలను మహారాష్ట్రముఖ్యమంత్రికి వివరించారు. షిండే ఆలయంలో గోపూజలు నిర్వహించారు. గోవులకు ప్రత్యేకంగా దాణ తినిపించారు.

శివయ్యసేవలో అతిదుల తాకిడి:

**పంచభూత లింగాల్లో వాయులింగేశ్వ**రుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. ఇక్కడకు తమిళనాడు, కర్నాటకల నుంచే కాకుండా దేశ, విదేశీభక్తులు హాజరై రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు. వారికి సత్ఫలితాలు రావటంతో మళ్ళీ మళ్ళీ ఇక్కడ పూజలు జరిపించుకొనుటకు వస్తున్నారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత రెండు సార్లు ఇక్కడ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. 2014 ఎన్నికల ముందు బిజెపి నాయకుడుగా నరేంద్రమోదీ, నారాచంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లు ఈ ఆలయాన్ని సందర్శించుకున్నారు. నరేంద్రమోదీ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఆలయానికి నిత్యం కర్నాటక కు చెందిన దేవేగౌడ్ ప్రధాని హోదాలో ఇక్కడ దర్శించుకున్నారు. తన జన్మదిన వేడుకలను జరిపించుకున్నారు. నిత్యాన్నదాన పథకంలో భోజనం చేసారు. కాగా ఈ ఆలయాన్ని దేశాన్ని పరిపాలించిన ప్రముఖులు ఇందిరాగాంధీ, పివి నరసింహారావు, ముఖ్యమంత్రులుగా పని చేసిన జలగం వెంగళరావు, జనార్ధన్‌రెడ్డి, మర్రిచెన్నారెడ్డి, ఎన్‌టిరామారావు, నాదేండ్ల భాస్కర్‌రావులుస్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. వారందరూ బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించి పూజలు జరిపించుకున్నారు.

**గట్టి బందోబస్తు:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే కుటుంబసమేతంగారాగా వారికి ఆలయాధికారులతో పాటు ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి పర్యవేక్షించారు. ఇఓ కెవి సాగర్‌బాబు, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్, ఎపి మల్లికార్జున్ ప్రసాద్, సూపరింటెండెంట్ నాగభూషణం నాయక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్‌లు పర్యవేక్షించారు. పూజలు జరిపించుకున్న షిండేకు ఆలయం తరఫున, ఎంఎల్ఏ ప్రత్యేకంగా స్వామి అమ్మవార్ల చిత్రపటాలు, కలంకారి కళాఖండాలను అందించారు. డివైయస్‌పి భీమారావు, సిఐవిక్రమ్ వారి సిబ్బంది బందోబస్తును ట్రాఫిక్‌ను నియంత్రించారు. ముఖ్యమంత్రి సాయంత్రం 4 గంటల వరకు ఆలయంలోనే సేద తీరారు.

# తిరుమల సమాచారం



## చిన్నశేషునిపై సిరులతల్లి అభయం
## అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం

**తిరుపతి,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు శుక్రవారం రాత్రి ఐదుతలల చిన్నశేషుని వాహనంగా చేసుకుని అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకార్యలు ముగించుకున్న ఉత్సవమూర్తి పద్మావతిని విశేషాభరణాలంకృతుల్ని చేసి చిన్నశేషవాహనంపై అధిరోహింపజేశారు. అమ్మవారు గజ, అశ్వ, కళాబృందాల నడుమ మంగళవాయిద్యాలతో ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తుల కర్పూర నీరాజనాలు అందుకున్నారు. భక్తులు పద్మావతి దేవీ నమోనమ: అంటూ నామస్మరణలతో తిరుచానూరు మాఢవీధులు భక్తితో నిండిపోయాయి. ఈ వాహనసేవలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,భక్తులు పాల్గొన్నారు. తిరుచానూరు పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు జరిపించారు. అనంతరం నాలుగుమాఢవీధుల్లో తిరుచ్చి ఉత్సవంతో ధ్వజస్తంభంపైకి గరుత్మంతుని చిత్రం ఉన్న ధ్వజపటాన్ని ఆరోహణం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి పాల్గొన్నారు.

## 14న టిటిడి బోర్డు సమావేశం
## వైకుంఠ ద్వార దర్శనాలపై సమీక్ష



**తిరుమల,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ధర్మకర్తలమండలి మూడవసమావేశం ఈనెల 14వతేదీ మంగళవారం తిరుమలలో జరగనుంది. టిటిడి బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలోని సభ్యులు మూడవసారి సమావేశం కానున్నారు. ఈసమావేశంలో డిసెంబర్ 23నుండి 2024 జనవరి 1వరకు పదిరోజుల పాటు తెరచివుంచే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకు దర్శనాలుకల్పించడం, విఐపిల దర్శనాలు, సౌకర్యాలుపై సమీక్షించనున్నారు. అలాగే రానున్న నాలుగునెలల కాలానికి అవసరమైన ముడిసరుకులు, ఆహారపదార్థాలు కొనుగోళ్ళకు ప్రాధాన్యత నిచ్చి చర్చించనున్నారు. కొన్ని మరమ్మతులకు నోచుకోని కాటేజీల గదులు, అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించే సూచనలు కనిపిస్తున్నాయి.

# చంద్రబాబు కేసులపై సిబిఐ విచారణకు డిమాండ్

### - సిబిఐకి అప్పగించటానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేకుంటే అఫిడవిట్ చేయాలని ఆదేశం

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్ష నేత చంద్రబాబుపై స్కిల్ స్కామ్ కేసుతో ఆయన ప్రమేయం ఉన్న పలు కేసులను సీబీఐకి అప్పగించాలని మాజీ ఎంపీ, న్యాయవాది ఉండవల్లి అరుణ్‌కుమార్ ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో తాము బాధ్యులుగా పేర్కొన్న పలువురికి నోటీసులు జారీ చేయడంలో తీవ్ర జాప్యం జరిగిందని ఉండవల్లి తరపు న్యాయవాది ఏపీ హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. నోటీసులు జారీ చేయడంలో జరిగిన ఆలస్యంపై విచారణ జరపాలని హైకోర్టు రిజిస్ట్రీని కోరింది. నోటీసులు ఆలస్యం కావడానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ కేసు పరిధిలో ఉండవల్లి లేవనెత్తిన అనేకంశాలను చంద్రబాబు తరపు న్యాయవాదులు తీవ్ర అభ్యంతరకరంశాలుగా పేర్కొన్నారు. కేసు అసత్య అభియోగాలతో, ఆధారాలు లేకుండా నమోదు చేసినప్పుడు, ఇంకా సీబీఐ విచారణ ఏమిటని ప్రశ్నించారు. ఈ కేసుపై సమగ్ర విచారణ జరగాల్సిందేనని ఉండవల్లి తరపు న్యాయవాదులు వాదించారు.

ఈ కేసు ప్రభుత్వ వైఖరిని న్యాయస్థానం ప్రశ్నించింది. కేసును సీబీఐకి అప్పగించడానికి తమకు అభ్యంతరం లేదని ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ కోర్టుకు తెలిపారు. ఇదే విషయాన్ని అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలివ్వని ప్రభుత్వం

### - జగన్ సర్కారు కక్షసాధింపు చర్యలపై న్యాయపోరాటం - టిడిపి
### అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌రెడ్డి చెప్పేదానికి, చేసేవాటికి ఎక్కడా పొంతన ఉండదని, ప్రజల ముందుకొచ్చిన ప్రతిసారి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వటం, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అని కపటప్రేమను ఒలకబోయటం తప్ప కనీసం పేద మహిళలు, చిన్నారుల కడుపు నింపే అంగన్‌వాడీ కేంద్రాలను కూడ సమర్ధంగా నిర్వహించలేని చేతగాని, సిఎంగా చరిత్రే సిగ్గుపడేలా పనిచేస్తున్నారని టిడిపి అంగన్‌వాడీ , డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఎద్దేవా చేశారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలోఆమెమీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోఅంగన్‌వాడీ కేంద్రాలు ఎంత అధ్వానంగా ఉన్నాయో చూస్తూనే ఉన్నామని అన్నారు. ఆయా కేంద్రాల్లో సరఫరా చేసే బియ్యం, చిక్కీల్లో పురుగులు, ఖర్జూర ప్యాకెట్లలో పాము కళేబరాలు, కాలపరిమితి ముగిసిన పాలప్యాకెట్లు సరఫరా ఘటనలు విదితమే అన్నారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో జరిగే తప్పిదాలు, లోపాలను కూడ సరిచేయలేని అసమర్ధ సిఎం ఊరికే ఉపన్యాసాల్లో ప్రజలపై ఎక్కడా లేని ప్రేమ చూపటం జగన్‌రెడ్డి నయవంచన విద్యల్లో ఒకటనే చెప్పాలన్నారు.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పేదల పిల్లలు తినే ఆహారాన్ని జగన్‌రెడ్డో, ఆయన సతీమణి భారతిరెడ్డో ఒకసారి తింటే పిల్లలు ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలుస్తోందన్నారు.

వేలకోట్ల ప్రజల సొమ్ముతో నిర్మించుకున్న ప్యాలెస్‌ల్లో రాజభోగాలు అనుభవిస్తున్న జగన్‌రెడ్డికి, అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు పెంచటానికి మాత్రం మనసు రాదన్నారు.



ఎన్నికలకు ముందు అంగన్‌వాడీ కేంద్రాలను బ్రహ్మాండగా పునరుద్దరిస్తానని , ఆయా కేంద్రాల్లోని సిబ్బంది జీతభత్యాలు పెంచుతానని, , మహిళలు, పిల్లలకు మంచి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తానని ఇలా జగన్‌రెడ్డి అనేక ప్రగల్భాలు పలికారన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక, అంగన్‌వాడీ కేంద్రాలను అనాధ కేంద్రాలుగా గాలికొదిలేశారని దుయ్యబట్టారు. గతంలో జగన్ ఇచ్చిన హామీ నెరవేర్చాలనిడిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ సిబ్బంది ఛలో విజయవాడకు పిలుపునిస్తే వారిని పోలీసులు ఉక్కుపాదంతో దారుణంగా అణచివేశారన్నారు. తన చుట్టూ 40 మందికిపైగా సలహాదారుల్ని నియమించుకుని, వేలకోట్ల విలువైన ప్యాలెస్‌ల్లో రాజభోగాలు అనుభవిస్తున్న జగన్‌రెడ్డి, అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలు పెంచటానికి మాత్రంమనసు రాదన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు విశాఖపట్నంలో రుషికొండపై జగన్‌రెడ్డి నిర్మించుకుంటున్న భారీ భవనంలోని బాత్‌రూమ్ ఖరీదు కూడ చేయవా? అని ఎద్దేవా చేశారు. రాత్రిపగలు తేడా లేకుండా పనిచేసూనత, పేదలపిల్లల కడుపు నింపుతున్న అంగన్‌వాడీ సిబ్బందిపై కక్షసాధింపులకు పాల్పడటం ఈ సిఎంకే చెల్లిందన్నారు. ఏం తప్పుచేశారని కుప్పంలోని 86 అంగన్‌వాడీ సిబ్బందికి మెమోలు ఇచ్చి, ఇద్దరిని సస్పెండ్ చేశారో సిఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్సీ ని కలిసి తమ బాధలు చెప్పుకోవటమే వారి నేరమా? అని ప్రశ్నించారు. కుప్పం వైకాపా ఎమ్మెల్సీ భరత్ తన కార్యక్రమాలకు, ఆయన సతీమణినిర్వహిస్తున్న జగనన్నతో జనం-భరతన్నతోమనం ..అనే కార్యక్రమంలోఅంగన్‌వాడీ సిబ్బందిని వినియోగిస్తుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించదు అని నిలదీశారు.. ఎలాంటి విచారణ లేకుండా కనీసం సిబ్బందిని సంప్రదించకుండా అన్యాయంగా 85 మంది సిబ్బంది జీతాలు ఆపేసి, వారి కడుపులపై కొడతారా? అని ప్రశ్నించారు. అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలే ఇవ్వని సిఎం, బహిరంగవేదికలపై మాత్రం వారిని ఉద్ధరిస్తున్నాని , తనది పేదల ప్రభుత్వమని సిగ్గులేకుండాగొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. కుప్పంలో అంగన్‌వాడీ సిబ్బందిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై న్యాయపోరాటం చేస్తామని, ప్రభుత్వం తక్షణమే వారికి ఇచ్చిన మెమోలు వెనక్కి తీసుకుని, సస్పెండ్ చేసిన ఇద్దరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సునీత డిమాండ్ చేశారు.

# అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్ష మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే

**తిరుమల,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని, మహారాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్థించినట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే తెలిపారు. నవీముంబైలో టిటిడి నిర్మిస్తున్న శ్రీవారి ఆలయం పనులు జోరుగా సాగుతున్నాయన్నారు. దేవుని ఆశీస్సులతో ఆలయం పూర్తయి స్వామివారి సేవలను మహారాష్ట్ర ప్రజలకు మరింత చేరవగా అందిస్తామన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో షిండే కుటుంబంతో కలిసి శుక్రవారం వేకువజామున ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. వేకువజామున స్వామివారి అభిషేకసేవలో పాల్గొని తన్మయులయ్యారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, విఎస్‌ఒ నందకిశోర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన షిండే దంపతులు ఎదురుగా ఉన్న అఃలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వీరివెంట మహారాష్ట్రకు చెందిన టిటిడి పాలకమండలిసభ్యులు సౌరభ్‌బోరా, మిలింద్‌నర్వేకర్ ఉన్నారు. ఆలయం వెలుపల బిజెపి నాయకులు గుండాల గోపీనాధరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి స్వామివారి చిత్రపటం బహుకరించారు.



# విజయవాడలో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహం ఆవిష్కరించిన కమల్‌హాసన్

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుచలన చిత్రాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఘనత నటుడు, నిర్మాత, దర్శకుడు సూపర్ స్టార్ కృష్ణకు దక్కుతుందని విలక్షణ నటుడు కమల్ హాసన్ అన్నారు. జెమ్స్ బాండ్, చారిత్రక, పౌరణాకి, సాంఘిక చిత్రాల్లో చిరస్థాయి నిలిచి ఉండే పాత్రలను ఆయన పోషించారన్నారు. విజయవాడ గురునానక్ కాలనీలో కేడీజీవో పార్కులో ఏర్పాటు చేసిన నటశేఖర శేఖర కృష్ణ విగ్రహాన్ని కమల్ హాసన్, తూర్పు నియోజకవర్గ వైకాంగ్రెస్ ఇన్‌చార్జీ దేవినేని అవినాష్‌తో కలిసి ఆవిష్కరించారు. కళారంగంలోను, జీవితంలోను ఆయన సాహసవంతుడన్నారు. దక్షిణ భారత దేశంలో సినిమా స్కోప్, 70ఎంఎంతో పాటు మారుతున్న టెక్నాలజీలకు అనుగుణంగా ఆయన చిత్రాలు నిర్మించారన్నారు. ఆయన చిత్రాలు అంతర్జాతీయ భాషల్లోకి డబ్ కావడం అపూర్వమన్నారు. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం తనకు రావడం సంతోషంగా ఉందన్నారు. కృష్ణ ఏ పాత్రలో నటిస్తే ఆ పాత్రలో ఒదిగిపోయే వారన్నారు. నూతనత్వాన్ని ప్రేక్షకులకు అందించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. విజయవాడ నగరం, పరిసరాలు చలనచిత్రాల చిత్రీకరణకు ఎంతో అనువుగా ఉన్నాయన్నారు. శంకర్ దర్శకత్వంలో నిర్మితమవుతున్న ఇండియన్(భారతీయుడు)-2ను ఇక్కడ చిత్రీకరిస్తున్నామని తెలిపారు. దేవినేని అవినాష్ మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్‌బాబు అభిమానులు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసారన్నారు. ఇందుకు కేవలం 10 రోజుల వ్యవధిలో సహాయ సహకారాలను అందించిన సీఎం జగన్‌కు సభాపూర్వకంగా కృతజ్ఞతలను తెలుపుతున్నామన్నారు. అల్లూరి సీతారామరాజుగా, క్రీస్తుగా, అర్జుననిగా కృష్ణ నట విశ్వరూపం మరువలేదన్నారు, ఆయన దర్శకత్వం వహించిన సింహాసనం తెలుగు, హిందీ భాషల్లో రికార్డులు సృష్టించిందన్నారు. కృష్ణ విగ్రహ ఉన్న ప్రపాంతాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామన్నారు. విజయవాడ నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పద్మావతి అమ్మవారికి ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి పట్టువస్త్రాల సమర్పణ



**తిరుపతి,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం తరపున తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మసుకృతమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం టిటిడి అన్ని వసతులు కల్పించిందన్నారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి సస్యశ్యామలంగా ఉండాలని, రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు నారాయణస్వామి దంపతులు, కుటుంబసభ్యులు పట్టువస్త్రాలతో అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

# ఓటమి భయంతోనే వైఎస్సార్సీ టిడిపి నేతలపై దాడులు చేస్తున్నది: లోకేష్

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేతలు ఓటమి భయంతో టిడిపి నేతలపై దాడులకు తెగబడుతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆరోపించారు.. చంద్రగిరి మండలం భీమవరం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మునిరత్నం నాయుడుపై వైకాపానేత కొటాల చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులు హత్యాయత్నం చేయటం దారుణమన్నారు.. మునిరత్నం నాయుడు పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోందని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలన్నారు. ఆయనకు అన్నివిధాలా పార్టీ అండగా ఉంటుందన్నారు వైకాపా ఫ్యాక్షన్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని లోకేష్ పేర్కొన్నారు.

# టిడిపి ఇన్‌చార్జిల నియామకం

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ పలు నియోజకవర్గాల్లోపార్టీ ఇన్‌చార్జిలను నియమించింది.. వివరాలిలా ఉన్నాయి.. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సొంగా సంజయ్ వర్మ (విజయవాడ తూర్పు నియోజకవర్గం)ను నియమించటం జరిగిందని ఎపి టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా బద్వేల్ (ఎస్సీ) నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిగా బొజ్జ రోషన్నను నియమించటం జరిగిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# జ్ఞానప్రసూనాంబకు బంగారు పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,నవంబర్ 10 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయం కార్తీక మాసానికి ముస్తాబు చేస్తున్నారు. ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయాధికారి కెవి సాగర్‌బాబు వారి సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే గడిపారు. కార్తీక మాసం మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాక ఈ నెల 13న ఉదయం 7గంటలకు ఆలయంలో సామూహిక కేదార గౌరీ వ్రతానికి వేయికాళ్ళ మండపాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఏర్పాట్లును ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు పర్యవేక్షిస్తున్నారు.

**అమ్మవారికి నిత్యోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీత మౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది. ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు. దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.

పంజాబ్ నేషనల్ బ్యాంకు ...విశ్వాసానికి మరో పేరు !
punjab national bank ...the name you can BANK upon!
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
క్రెడిట్ డిపార్ట్‌మెంట్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్-500004. ఈ-మెయిల్: zohydcredit@pnb.co.in ఫోన్: 040-23235212, 24475158
**కార్పొరేట్ రుణగ్రహీతల డ్యూ డిలిజెన్స్ కోసం సి.ఎ./సి.ఎస్./ కాస్ట్ అకౌంటెంట్ యొక్క ఎంప్యానెల్‌మెంట్**
పంజాబ్ నేషనల్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్, కార్పొరేట్ రుణగ్రహీతల డ్యూ డిలిజెన్స్ కోసం సి.ఎ./సి.ఎస్./కాస్ట్ అకౌంటెంట్ ఎంపానెలింగ్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారమ్‌ను బ్యాంక్ వెబ్‌సైట్ www.pnbindia.in (డౌన్‌లోడ్ ఫారమ్‌లు - థర్డ్ పార్టీ సంస్థల ఎంప్యానెల్‌మెంట్) నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు ఫారమ్‌లను సమర్పించడానికి చివరి తేదీ 28-11-2023 సాయంత్రం 5.00.
ఈ ప్రకటనకు సంబంధించి ఏదైనా సవరణ/వివరణ ఉన్నచో బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే తెలియజేయబడతాయి. భవిష్యత్ సవరణ/వివరణ కోసం తరచుగా ఈ వెబ్ సైట్ సందర్శించగలరు: https://www.pnbindia.in.
బ్యాంకర్లు/ఇంతకు ముందున్న యజమానుల నుండి సంతృప్తికరమైన సూచన నివేదికలు దరఖాస్తు ఫారమ్ మరియు సపోర్టింగ్ డాక్యుమెంట్‌లతో పాటు జతచేయబడతాయి.
సం/-, అసిస్టెంట్ జనరల్ మేనేజర్

వార్త

ఉపయోగపడని శాంతికంటే,
ఉపయోగకరమైన సంఘర్షణ మేలు.

-గోర్కీ

# మాటల్లోనే వ్యవ'సాయం'

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దంపడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు,రైతుల సంక్షేమంకోసం మరెన్నో పథకాలు, కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పురావడం లేదు. ఎవరుఎన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకున్నా రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏవైనా దేశంలో రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. ఈ దుస్థితికి ఎంతోమంది, మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ పగబట్టి, పంతంబూని రైతులపై దెబ్బమీద దెబ్బ వేస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో వరదల బీభత్సాలతో అల్లాడిపోతుంటే మరికొన్ని చుక్కనీటి కోసం అర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టి, కుంభవృష్టిలతో వరుణదేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి సంగతి దేవుడెరుగు తాగునీటికి కటకటలాడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఈసారి దేశవ్యాప్తంగా ఐదువందల జిల్లాల్లోపైగా కరవు ఛాయలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే గత రెండు,మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు కొన్ని ప్రాంతాల రైతులకు ఊరట కల్పిస్తున్నాయి. మొత్తం మీద దేశవ్యాప్తంగా చూస్తే ఈసారి కరవు ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయరంగ నిపుణులే అంచనా వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాల మీదనో బతకాలని దేశంలోని ఏ రైతూ కోరుకోవడం లేదు. కోరుకోరు కూడా. వారికి న్యాయబద్ధంగా కావాల్సింది, రావాల్సింది సకాలంలో అందిస్తే చాలు. ఆ బాధ్యతలను నిర్వహించడంలో పాలకులు విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఆ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు, వ్యవసాయరంగం కుదేలుకు కారణమవుతున్నాయి. ఈ విషయాన్ని విస్మరించి ఏదో చేస్తామని, ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పడం ఎంత వరకు న్యాయమో ఆలోచించాలి. విత్తేదగ్గర నుంచి విక్రయించే వరకు రైతులకు అన్ని కష్టాలే. ప్రతిస్థాయిలోనూ దళారుల దోపిడీకి గురవుతున్నారు. మొత్తం వ్యవసాయ రంగానికి మూలం విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించే విషయంలోపాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చెప్తూనే ఉన్నా అవి మాటలకే పరిమితమవుతున్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. గత నెలలో ఈ నకిలీ విత్తనాల విషయంలో ఒక లేఖకు స్పందించి తెలంగాణ హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. విత్తనాల కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తున్నదని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదం టూ అందిన ఒక లేఖను రాష్ట్ర హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా తీసుకొని రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి, వ్యవసాయరంగ ముఖ్యకార్యదర్శి రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌తోపాటు మరికొందరు ఉన్నతాధికారులకు నోటీసులుఇచ్చింది. వాస్తవానికి నకిలీ,నాసిరకం విత్తనాల సమస్యలు రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకువచ్చే సమయంలో అవి నాసిరకమో, నకిలీవనో తేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీపెట్టుబడికి అప్పుతెచ్చేమార్గం లేక ఆత్మాభిమానం చంపుకొని అప్పుల వాళ్ల ముందు తలవంచుకోలేక అన్నదాతలు బలవన్మరణాలకు గురవుతున్నారు. ఒకరుకాదు ఇద్దరుకాదు. దేశవ్యాప్తంగా వేలాది మంది నేలతల్లిని నమ్ముకున్న హాలికులే అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదోఇప్పుడు ఈ ప్రభుత్వా లు వచ్చిన తర్వాత మొదలు కాలేదు. గత రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తున్నది. రాను రాను పెరిగిపోతున్నది. వ్యవసాయాన్ని ఇంతగా సంక్షోభంలోకి నెడుతున్న నకిలీ విత్తనాలను నిర్మూలించేందుకు ఎంతోకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నా, కేసులుపెడుతున్నా అవి ఆగడంలేదు. చట్టంలోనే లోపం ఉంది. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. ఇక అన్నింటికంటే ముఖ్యమైంది, మూలమైంది గిట్టుబాటు ధర. వ్యవసాయ రంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇక పెరిగిన డీజిల్ ధర వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. కూలీల రేట్లు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. గ్రామీణ ఉపాధి హామీపథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగాన్ని కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో సాగుచేస్తేనే నష్టం వస్తుందనే ఆలోచనతో కొందరు రైతులు వ్యవసాయానికి మంగళం పాడుతున్నారు. కాడి కింద పెడుతున్నారు. ఇది విస్తరిస్తే ఏమవుతుందో పాలక పెద్దలు ఒక్కసారి ఆలోచించాలి. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమేననే విషయాన్ని విస్మరించరాదు.

# నేరచరితులతో పెరుగుతున్న రాజకీయ కాలుష్యం!

**ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు సుదీర్ఘంగా ఆలోచించి మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. కొత్త చట్టాలు, సవరణలు అటుంచి ఉన్న చట్టాలను త్రికరణశుద్ధితో వేగవంతంగా దర్యాప్తులు జరిపి తీర్పులిస్తే ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలాగే కొనసాగితే నేరచరితులు విజృంభించి రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుంటారు. ప్రజాస్వామ్యం అపహాస్యమై అరాచకం ప్రబలిపోతుంది.**

దామెర్ల సాయిబాబ

ఎన్నో సమస్యలు ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశప్రజలకు దిశా,దశ నిర్దేశించాల్సిన ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలుగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న ప్రజాప్రతినిధుల సభల్లో నేరచరితులు ప్రవేశిస్తుండడం పట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ విషయంలో న్యాయస్థానాలు కూడా జోక్యంచేసుకొని కొన్ని సూచనలతోపాటు,ఆదేశాలు ఇచ్చాయి. కేసుల విచారణ దర్యాప్తులో జరుగుతున్న జాప్యం కొందరికివరంగా మారుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఎమ్మెల్యేలు,ఎంపిలు, ఎమ్మెల్సీలు లాంటి ప్రజాప్రతినిధులు నిందితులుగా ఉన్న క్రిమినల్ కేసుల్లో విచారణలను వేగవంతం చేసేందుకు సుప్రీంకోర్టు గురువారం అత్యంత కీలకమైనతీర్పు వెలువరించింది. సంవత్సరాల తరబడి పెండింగులో ఉంటున్న కేసులు భారత రాజకీయ ప్రజాస్వామ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నదని ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. వీటిసత్వర పరిష్కారానికి హైకోర్టుల్లో జిల్లాజడ్జిలు, ప్రత్యేక న్యాయస్థానాలకు గురువారం దేశఅత్యున్నత న్యాయస్థానం నిర్దిష్టమైన సూచనలు చేసింది. ముఖ్యంగా విచారణలో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు హైకోర్టుల్లో ప్రత్యేక ధర్మాసనాలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీచేసింది. ప్రజాప్రతినిధులపై కేసులు వేగవంతంగా విచారణ పూర్తిచేయాలని, శిక్షపడ్డ దోషులపై జీవితకాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు ఇస్తూ విచారణలో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించడంపై మార్గనిర్దేశాలు ఇచ్చింది. అయితే జీవితకాలం నిషేధం విధించాలన్న పిటిషనర్ విజ్ఞప్తి విచారణను పెండింగ్‌లో పెట్టింది. దేశంలో ఏళ్లతరబడి ప్రజాప్రతినిధు లపై ఉన్నకేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఎన్నికై ఐదేళ్లకాలం పూర్తయిన తర్వాతకూడా ఈకేసులు విచారణ జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఐదేళ్లకు పైబడి దాదాపు 2116 కేసులు విచారణలో ఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక మొత్తం దేశవ్యా ప్తంగా కేసులు 5,175పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికల ఎన్నికలకు కేసులు పెరిగిపోతున్నాయి. నేరచరితుల విషయంలో దేశఅత్యున్నత న్యాయస్థానం కల్పించుకొని ఆదేశాలు ఇవ్వడం ఇది మొదటిసారి కాదు. నాలుగేళ్ల క్రితం కూడా సుప్రీంకోర్టు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్ని మార్గదర్శకాలు సూచించింది. తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అభియోగాలు ఎదుర్కొంటున్న వారిని పోటీకి అనర్హులను చేసే విషయంలో పార్లమెంటే చట్టంచేయాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. భారతదేశంలో నేరమయ రాజకీయాల సమస్య ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటుచట్టం తెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీం వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హతవేటువేయాలని, ఇంటెగ్రేటెడ్ ఫౌండేషన్ సంస్థ మరో రాజకీయ నాయకుడు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం నాలుగేళ్లక్రితమే ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్తచట్టం కోసం భారత ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ప్రజాస్వామ్యదేశంలో రాజ్యాంగబద్ధమైన పాలనలో జీవించాలన్నఆకాంక్షతో సమాజం ఎంతోఆశతో ఎదురుచూస్తున్నదని, ఐదుగురుసభ్యులతో కూడిన ధర్మాసనం ఆనాడే వ్యాఖ్యానించింది. అంతే కాదు రాజకీయాల్లో నేరమయం కావడం ప్రజాస్వామ్యవెన్నుల్లో వణుకుపుట్టిస్తుందని, రాజ్యాంగపరమైన ఆదేశాలను దెబ్బతీస్తుందని, చివరకు ప్రభుత్వ మూలాలపై కూడా దాడిచేస్తుందని నేరచరితులను రాజకీయాల్లో నిషేధించడం ద్వారా దీనికిఅడ్డుకట్ట వేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం అన్నింటికంటే గొప్ప శక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందంటూ ఈ విషయంలో చట్టం చేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఈసందర్భంగా కొన్ని మార్గదర్శకాలను కూడా సుప్రీం జారీచేసింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాల్లో తమపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను పేర్కొనడమేకాక, ఎలక్ట్రానిక్ మీడియా, దినపత్రికల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచనలు ఇచ్చింది. ఈ నిబంధనలను కొంతమేరకు అమలు చేస్తున్నా శతకోటి దరిద్రాలకు

## ఒక్క మాట

అనంతకోటి ఉపాయాలన్నట్లు అవి విస్తృతంగా ప్రచారం కాకుండా కొందరు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందుకే ఈ నేరచరితులు రాజకీ యాల్లోకి ప్రవేశించడంతో పెద్దమార్పు కన్పించడం లేదు. అన్నిటికంటే ముఖ్యంగా కేసువిచారణలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజాప్రతినిధులు పూర్తికాలం కొనసాగి, మళ్లీ ఎన్నికవుతున్నారు. న్యాయస్థానాలేకాదు ప్రజాస్వామ్యవాదులు, స్వచ్ఛందసంస్థలు ఏనాటి నుంచో నేరస్తులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఎలుగెత్తిచాటుతూనే ఉన్నాయి. మనసులో ఎలావున్నా నేరచరితులపట్ల వ్యతిరేకత ఉన్నట్లు పార్టీల నేతలు కన్పిస్తున్నారు. కానీ ఆచరణకు వచ్చేసరికి త్రికరణశుద్ధిగా నేరచరితులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయకపోగా కొన్ని పార్టీలు రెడ్‌కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయి. అందుకే నేరచరితులు అవకాశాలను బట్టి పరిస్థితులకు అనుగుణంగా ఆయా పార్టీల్లో చేరి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై మంత్రిపదవులు వెలగబెడుతున్న వారెందరో ఉన్నారు. దేశంలో ప్రస్తుతం సిట్టింగ్ ఎంపిల్లో నలభై శాతం వరకు క్రిమినల్ కేసులు నమోదైనట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్ (ఏడీఆర్) నేషనల్ ఎలక్షన్‌వాచ్ విశ్లేషించాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 763సిట్టింగ్ ఎంపిలు పోటీచేసే ముందు సమర్పించిన అఫిడవిట్‌లను విశ్లేషించడం, అందులో 300లకుపైగా సిట్టింగ్ ఎంపిలపై క్రిమినల్ కేసులున్నట్లు ఆసంస్థలు వెల్లడిం చాయి. అందులో 194మందిపై దాదాపు 25శాతం హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై నేరాలువంటి క్రిమినల్ కేసులు ఉన్నట్లు కూడా పేర్కొంది. ఈ రాష్ట్రమని, ఆ రాష్ట్రమని కాదు. అన్నిరాష్ట్రాల్లో హెచ్చుతగ్గులుగా క్రిమినల్ కేసులు తేటతెల్లమైనట్లు ఏడిఆర్ పేర్కొంది. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయా లకు నేరచరితులను దూరం చేయాలనే నినాదం చాలాకాలంగా వినిపిస్తూనే ఉన్నది. అయితే 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టడానికి ప్రజలు ఏమనుకుంటారోననే జంకు, భయం ఉండేది. కాలంతోపాటు పరిస్థితులు మారాయి. నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి దిగే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇది ఎంతో కాలంగా గౌరవప్రదంగా రాజకీయమే జీవనంగా సాగించేకొందరు నేతల మనోవేదనగా మారింది. అప్పుడప్పుడు ఆ వేదన కట్టలుతెంచుకొని బయటకువస్తున్నది. గతంలో నేరచరితులను దూరంగాపెట్టాలనే విషయం అప్పటిఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్నిరాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొన్ని స్వచ్ఛందసంస్థలు వివిధ పార్టీలకు చెందిన పలువురు నేరచరితుల పేర్లను కేసుల రికార్డులతోసహా బయటపెట్టాయి. కానీ ఆయాపార్టీల వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. గతంలో ఒకసారి ఈవిషయం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికలప్రచారంలోపాల్గొంటూ నేరచరితులకు, సారా కాంట్రాక్టర్లకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించిందని బహిరంగంగానే ప్రకటించారు. ఆ తర్వాత ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారు కదా అలాంటివారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నించాడు. దానికి ఆయనవెంటనే స్పందిస్తూ 'ఏం చేయమంటావు బ్రదర్ వజ్రాన్నివజ్రంతోనే కోయాలి, దుష్టుడిని దుష్టుడితోనే కొట్టాలి' అని జవాబు ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులు అవునో కాదోకానీ తమ పార్టీతరపున పోటీచేసేవారిలో దుష్టులు ఉన్నారని తేల్చేశారు. ఇది అక్కడున్న ఆనాటి తెలుగుదేశం నేతలకు చాలా ఇబ్బంది కలిగించింది. వాస్తవంగా చూస్తే ఎన్టీఆర్ అన్నది నూటికి నూరుపాళ్లు నిజం. ఇలా ఒకరిని చూసి మరొకరు నేరచరితులను రంగంలోకి దింపుతున్నారు. విజయమే లక్ష్యంగా గెలుపుగుర్రాలను ఎన్నుకుంటున్నారు తప్ప వారి నేరచరిత గురించి పట్టించుకోవడం లేదు. ఏయేనేరాల్లో శిక్షపడిన వారు ఎంతకాలం పోటీకి అనర్హులో స్పష్టంగా నిబంధనలున్నాయి. ఇప్పుడు తాజాగా అభియోగదశ నుండే (చార్జిషీట్)అనర్హతవేటు వేయాలనే అభ్యర్థనను కొందరు ప్రజాస్వామ్యవాదులు వాదన లేవనెత్తారు. పోలీసువ్యవస్థ ఎంతటి పతనఅవస్థకు చేరిందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఉన్నరాజకీయ నేతలను ఎదిరించి పనిచేయలేని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దురదృష్టపు పరిస్థితుల్లో అధికారంలో ఉన్నవారు తమ ప్రత్యర్థిపార్టీలకు చెందినవారిపై ఎప్పుడైనా, ఎలాగైనా కేసులు పెట్టించడం పెద్దకష్టం కాకపోవచ్చు. ఒకవేళ చార్జిషీట్‌తోనే అనర్హతవేటుపడే పరిస్థితులువస్తే ఎన్నివేలమంది నేతలుముఖ్యంగా అధికారపార్టీకి వ్యతిరేకంగా ఉన్నవారు అనర్హులవుతారో వేరే చెప్పక్కర్లేదు. ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయ కోవిదులు సుదీర్ఘంగా ఆలోచించి మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరముంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. కొత్త చట్టాలు, సవరణలు అటుంచి ఉన్న చట్టాలను త్రికరణశుద్ధితో వేగవంతంగా దర్యాప్తులుజరిపి తీర్పులిస్తే ప్రజాస్వామ్యానికి ఎంతోమేలు జరుగుతుంది. ఇలాగే కొనసాగితే నేరచరితులు విజృంభించి రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుంటారు. ప్రజాస్వామ్యం అపహాస్యమై అరాచకం ప్రబలిపోతుంది. ●

దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.



స్వామి వివేకానంద

మనిషి తన చిత్తంలోని ప్రవృత్తులను నియంత్రించుకొని, తన వశంలో ఉంచుకోవడమే యోగం.



పతంజలి

# ప్రజాసమస్యలను పరిష్కరించే నాయకులు రావాలి

మేకిరి దామోదర్

తెలంగాణ శాసనసభకు ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులంతా ఖరారు అయ్యారు. అన్ని పార్టీలు తమ జాబితాను వెల్లడించాయి. ఆ మేరకు అభ్యర్థులకు బి ఫారములు ఇచ్చింది. తమతమ స్థానాల్లో అభ్యర్థులు ప్రచార హోరును పెంచుతున్నారు. కీలకపోరు, ప్రచారహోరు ఊపందుకొని దూసుకుపోతున్నారు. ప్రజా పాలకులంటే? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నికల్లో ఓట్లద్వారా ఎన్నుకోగా పాలకులుగా అధికారపీఠాన్ని అధిష్టిస్తారు. పాలకుల్ని ప్రజలు మోస్తున్నా ప్రజలందరినీ వారు మోయాలి. ప్రజల కష్టాలను తొలగించి సంక్షేమ, సమ్మిళిత, సమసమాజాన్ని నిర్మిస్తూ పాలితుల రక్షణ బాధ్యతలు చేపట్టాలి. కన్నతండ్రి ఎలాబాధ్యతతో ఉంటాడో అలా ఉంటూ ప్రజల ప్రీతి పాత్రుడవ్వాలి. బిడ్డ ఏడుపు విని తల్లి ఎలా పరిగెడుతుందో అలా ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు నాయకుడు అలా పరుగెత్తాలి. అలాంటి వారే నిజమైన ప్రజాసేవకులు. లీడర్ అంటే వైబ్రేషన్ దండును ముందుండి నడిపించేవాడు. మంచికై పరితపించడం, ముక్కుసూటితనం నిజమైన నాయకుడి నైజం. జనాన్ని తన వెంట నడిపించుకునే నైపుణ్య శీలి. ఆత్మస్థైర్యాన్ని కొండంత నింపుకొని ప్రజాఅనుగ్రహాన్ని పొందుతూ అభద్రతా భావం లేనివాడే నాయకుడు. ఎంత చదువు ఉన్నా మిడిసిపడకుండా వినయంగా ఉండాలి. ఎన్ని అభివృద్ధి పనులు చేసినా ఓర్పుకలిగి ఉండాలి. ఎలాంటి స్వార్థం లేకుండా మంచి పనులు చేయాలి. ప్రజాపాలనంటే కల్లబొల్లి మాటలు చెప్పడం కాదు. పారదర్శకమైన ఆచరణే ఆ నాయకున్ని రక్షిస్తుంది. లేకుంటే ఎంతటి నాయకుడైనా ఓటర్ల మన్నను పొందనప్పుడు అగాదంలో పడిపోకతప్పదు. ఈ ప్రశ్న పాతదైనా నేటికీ ఎప్పటికీ ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. మన రాష్ట్రంలోఎన్నికల ప్రక్రియ పార్టీల బి ఫారములతో గుర్తింపుపొంది ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. తుఫాన్ వేగంతో మేనిఫెస్టోలో హామీల జోరు, ప్రచార హోరును చూస్తున్నారు. భరిస్తున్నారు ప్రజలు నాయకులు ఎసిబంగ్లాలు, అట్టహాసాలు, ఆర్భాటాలు వైభోగాలు వదిలిపెట్టి ప్రజల ఇళ్లముందు ఓట్లకోసమై వాలుతున్నారు. ఎవరి గొప్పలు వారు సభలు, సమావేశాల్లో, ర్యాలీలో ఊదరగొడుతున్నారు. ప్రత్యర్థుల బలహీనతలను ఓటరు మహాశయుల చెవులు పగిలేలా ఢంకా బజాయిస్తూ దండోరా వేస్తున్నారు. రాజకీయ పార్టీలు ఈ ఎన్నికల్లో వేస్తున్న ఎత్తులు, జిత్తులన్నీ ప్రజలను ప్రలోభపెట్టి అమలు కాని హామీలతో అధికారపక్షం అధికారాన్ని నిలుపుకోవడానికి ప్రతిపక్షం ఏదోలా అధికారాన్ని చేపట్టడానికి ప్రజలపై వల్లమాలిన ప్రేమ ఒలకబోస్తున్నారు. నేడు జరుగుతున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ఇలాంటి అవకతవకలు వల్ల రాత్రికి రాత్రే పార్టీలుమారడం చూస్తున్నాం. ఎన్నికల ప్రచారంలో రాజకీయపక్షాలకు దేశం, రాష్ట్రం మీద గాని ప్రజల మీదగాని ఏమాత్రమైనా గౌరవభావం, ప్రేమ, భక్తి ఉంటే ఏరులైపారుతున్న నల్లధనాన్ని, మద్యాన్ని, ఆల్‌ఫ్రీ హామీలను నిరోధించేందుకు రాజకీయాల్లో విలువల కోసం చేతులు కలపాలి. రాజకీయ పార్టీలన్నీ ధనవంతులనే ప్రజాప్రతినిధులుగా చేయాలనుకునే దౌర్భాగ్య సంస్కృతికి చరమగీతం పాడాలి. జాతీయ, ప్రాంతీయ, పార్టీలు ఆ దిశగా రాజకీయాల్లో నైతికవిలువలు పెంపొందేలా చిత్తశుద్ధిని ప్రదర్శించాలి. డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసే హీన సంస్కృతి క్షమించరాని నేరం. అన్ని పార్టీలు తరతమ భేదాలు లేకుండా యధేచ్ఛగా ఆ మహా అపరాదానికి ఒడిగడుతున్నాయి. ఇలా కాసుల మూటలతో జనాన్ని ప్రలోభపెట్టిపార్టీలు దండుకుంటున్న ఓట్లు దేశానికి తీవ్రంగాచేటుచేస్తున్నాయి. ప్రజాస్వామ్య పాలనలో అధికారం పొందడానికి ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలి. గెలిచే పదవిలోకి వచ్చాకమాట తప్పి, మడమ తిప్పుతున్నారు. పార్టీలు ఓట్లేసినప్రజలను అలా నిలువునాముంచి వేస్తున్నాయి. అందుకే గతంలోనే ఎన్నికల సంఘం మీరు చేయగలిగేవే చెప్పండి. ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారు? ఎంత కాలం పూర్తిచేస్తారో మేనిఫెస్టోలో స్పష్టంగా వివరించండి అని హితబోధ చేసింది. వారి హితబోధలు పార్టీలకు రుచించడంలేదు. ఇలా ఆపద మొక్కులు మొక్కడంలో పార్టీలు పోటీపడుతున్నాయి. గడువులోగా హామీలను నెరవేర్చని పార్టీలు గద్దె దిగిపోయేలా మరో ప్రత్యేకచట్టాన్ని అమలులోకి తీసుకురావలసిఉంది. ●

# ప్రజావాక్కు



## పర్యావరణహితంగా దీపావళి

దీపావళి దేశవ్యాప్తంగా ఆనందోత్సవాలతో జరుపుకునే వెలుగుల పండుగ. చెడుపై నుంచి సాధించిన విజయానికి ప్రత్యేకంగా ప్రజలు ఈ పండుగను జరుపుకుంటారు. ఈ రోజున ఆనందంతో ప్రతిఇంటా సాయంత్రంవేళ దీపాలు వెలిగించడం, బాణాసంచా చాల్చడంఆనవాయితీ. అయితే బాణాసంచా తయారీకి ఉపయోగించే ప్రమాదకర బేరియం, మెగ్నీషియం, సీసం, సోడియం తదితర రసాయనాల కారణంగా వీటిని కాల్చడం ద్వారా కాలుష్యం అధిక మోతాదులో విడుదలవుతుంది. ఈ పొగను పీల్చడం ద్వారా ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, రక్తపోటు, నాడీమండల సమస్యలు తలెత్తుతున్నాయి. సుప్రీంకోర్టు కూడా ప్రమాదకర రసాయనాలు కలిసిన బాణాసంచాపై నిషేధం విధించింది. ధ్వని, వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు దీపావళి పండుగను హరిత టపాసులతో జరుపుకోవాలి.

-చల్లా చంద్రశేఖర్‌రావు, కలువాయి, నెల్లూరుజిల్లా

## ప్రవర్తనలో మార్పురావాలి

సమాజం చాలాత్వరగా మారిపోతుంది. మానవుల మనస్తత్వం కూడా మారిపోయి మనిషి జీవితం యాంత్రికం అయిపోయింది. విద్య ద్వారా సంస్కారాలు అబ్బి మనిషి సమాజానికి ఉపయోగపడతాడని చాలా మంది మేధావులు భావించారు. కానిచదువు స్వార్థాన్ని ఉపాధిని కోరుకుంటున్నాయి. ఏ చదువు చదివితే విదేశాలకు వెళ్లవచ్చు అని ప్రతివారు ఆలోచిస్తున్నారు. అన్యాయం జరిగితే ప్రశ్నించే 'ఆ నలుగురు' నేడు ఎక్కడా కనిపించరు. ఆనలుగురు స్వార్థపరులైపోయారు. కనుక మనిషిపై మనిషి నియంత్రణ లేదు. చదువు కేవలం ఉద్యోగం కోసమే. 'మేము మా కోసమే అనే ధోరణి మాత్రం రాబోవు తరాలకి చేటు తెస్తుంది. ఇది సమాజానికి ఎంతో నష్టం.

-వి. కనకమ్మ, విశాఖజిల్లా

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం

తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలకు జాతీయపార్టీలు, ప్రాంతీయ పార్టీలు కొన్ని మేనిఫెస్టోలను సిద్ధం చేశాయి. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం తమతమ రాజకీయ పార్టీలలో వారి సంక్షేమం కోసం, వారి జీవన విధానం కోసం ఆర్థిక, సామాజిక రాజకీయ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని, వారి జీవితాలను మెరుగుపరచాలని ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు కోరుకుంటున్నాడు.

-రాపాక రవీందర్, జనగాం

## రెడ్లు, కమ్మలు బిసిలే!

ఇటీవల కాలంలో మనదేశంలో కులాల కుమ్ములాటలు పెరిగిపోతున్నాయి. మన రెండు తెలుగు రాష్ట్రాల్లో అదే పరిస్థితి. ప్రాచీన కాలంలో మనదేశంలో వర్ణాలు నాలుగు మాత్రమే. బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్ర కులాలు. అప్పటి పరిస్థితుల్లో శూద్రకులాలపై అగ్రవర్ణాల వారికి సేవలు చేయడం. కాని వారి దాష్టికం భరించలేక శూద్రకులాల నుంచి అగ్రవర్ణాల వారి ఆధిపత్యాన్నికి ఎదురు తిరిగిన కులాలు రెడ్లు, కమ్మలు. శూద్ర కులాలలో అనేక ఉపకులాలు ఉన్నాయి. ఆర్థికంగా ఎదిగిన బిసిలే రెడ్లు,కమ్మలు. ఈ రెండు కులాలు మన తెలుగు రాష్ట్రాల్లోనే ఉంటాయి. పూర్వకాలంలో గ్రామపెద్దను రెడ్డి అని పిలిచేవారు. కాలక్రమేణా అది కులంగా రూపాంతరం చెందింది. ఉత్తరప్రదేశ్‌లో యాదవులు అగ్రవర్ణాలవారు. మనరాష్ట్రంలో బిసిలు. అందువలన కులాల కుమ్ములాటలు వద్దు.

-సరికొండ రవిప్రకాశరాజు, సూర్యాపేట జిల్లా

## బస్ సౌకర్యం కల్పించాలి

మహబుబాబాద్ జిల్లా నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండల కేంద్ర పరిధిలో ఉన్న కోమటిపల్లి, చుట్టుపక్కల గిరిజన తండాలకు బస్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో ప్రతి పనికి కేసముద్రం, మహబూబాబాద్ లాంటి టౌన్‌లకు వెళ్లాలంటే ఏకైక రవాణా సాధనం ప్రైవేట్ ఆటోలే శరణ్యం. ఈ ఆటోలో ప్రయాణించడం అంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకోవడం. ఓవర్‌లోడ్ వల్ల చాలాసార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. కావున రవాణా శాఖ అధికారులు వెంటనే బస్ సౌకర్యం కల్పించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## ప్రజా సమస్యలపై స్పందించాలి


ఎలక్ట్రానిక్ మీడియా రంగంకాని, ప్రింట్ మీడియా రంగం కాని దశాబ్దాల కాలంక్రితం నాటితోపోలిస్తే ప్రస్తుతం చాలా వేగవంతంగా సమాచారాన్ని సేకరించగలుగుతోంది. ఒక పాతిక సంవత్సరాలక్రితం సమాచార వ్యవస్థ విస్తరించడానికి టెక్నాలజీ అందుబాటులో లేక చాలా అవరోధాలు ఉండేవి. కానీ నేడు టెక్నాలజీ పెరిగి అన్నిరంగాలతోపాటు సోషల్‌మీడియా విస్తృతంగా వాడకం పెరిగాక క్షణాల్లో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే మీడియాకు అందుతోంది. కానీ ప్రస్తుతం గ్రామాల్లోను, చిన్న పట్టణాల్లోనూ జరుగుతున్న కష్టనష్టాలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు వెలుగులోకి రావడం లేదని ప్రజల భావన.

-జి.వేణుగోపాల్, హైదరాబాద్

# విద్యాహక్కు పరిరక్షణ అందరి బాధ్యత

ఎస్.రామకిష్టయ్య

ప్రతి సంవత్సరం నవంబరు 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. దీన్నే రాష్ట్రీయ శిక్షా దివస్ అని కూడా పిలుస్తారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మనదేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ పనిచేశారు. 1947 నుంచి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్థంగా నిర్వహించారు. భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా కూడా ఆయన సేవలందించారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని 2008 నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. విద్యాహక్కు చట్టం హామీ ఇచ్చిన విధంగా పిల్లలను వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్యనందించడము ఒక సవాలే. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగం మంది, ప్రణాళిక సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మానివేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55 శాతం, షెడ్యూల్డ్ తెగల్లో 63 శాతం దాకా ఉందని అంచనా. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు. సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేకపోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధి స్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపా ధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అంది స్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిల్లో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించగలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైనవారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశురాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంసమొదలైన వారంతా పేరొందిన గురువులు.



విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతో మంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మనదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియగానే చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞానసముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దగలగాలి. సమాజాలు మారొచ్చు. సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించవలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖస్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దుతు న్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించుకోవాలి. తమ జీవితకాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తినైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేయాలి. ఉపాధ్యాయ లోకం రిమోట్ లెర్నింగ్ అందించడానికి, వెనకబడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయులు కృషిపరంగా ఇది చాలా కీలక సమయం. ఉపాధ్యాయుడు తన బోధనాపద్ధతుల్ని పునఃసమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారు చేసే విధంగా విద్యా లక్ష్యం ఉండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారిపోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందరు కంకణబద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉత్తర గాజాలో భీకరంగా భూతల పోరు


**ఖాన్ యూనిస్, నవంబరు 10:** భూతల పోరులో కీలక దశకు చేరుకున్నామని ప్రకటించిన ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలో తీవ్ర పోరు సాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఉత్తర గాజాలో తమ గ్రౌండ్ ఫోర్సెస్ అనేక మంది హమాస్ ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) వెల్లడించింది. ఇందులో ఆ ముఠాకు చెందిన నఖ్బా విభాగంలో కీలక కమాండర్లు కూడా హతమైనట్లు తెలిపింది. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన నరమేధంలో ఈ నఖ్బా దళాలు కీలకంగా పాల్గొన్నాయి. ఈ నేపథ్యంలో భూతల దాడుల్లో ఈ విభాగంపై ఐడిఎఫ్ నిఘా పెట్టింది. షిన్‌బెట్ సెక్యూరిటీ ఏజెన్సీ ఇచ్చిన నిఘా సమాచారంతో జబాలియా ప్రాంతంలో ఐడిఎఫ్ దళాలు భీకర దాడులు చేపట్టాయి. ఈ దాడుల్లో నఖ్బా కీలక కమాండర్లు అహ్మద్ మౌసా, అమర్ అల్హంది హతమైనట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. అక్టోబరు 7న ఇజ్రాయెల్ ఆర్మీ పోస్ట్, జికిమ్ బేస్‌పై దాడికి మౌసా నాయకత్వం వహించినట్లు ఐడిఎఫ్ తెలిపింది. మరోవైపు, ఉత్తర గాజాలో చాలా దూరం చొచ్చుకొచ్చిన ఐడిఎఫ్ దళాలు.. అతిపెద్ద అల్ షిఫా ఆస్పత్రి సమీపంలోకి చేరుకున్నాయి. ఈ ఆస్పత్రి కింద.. హమాస్ ప్రధాన కమాండ్ సెంటర్ ఉందని, దానిని గుర్తించామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ప్రస్తుతం అక్కడ హమాస్ దళాలతో తీవ్రపోరు జరుగుతోందని తెలిపింది. ఈ పోరులో పలువురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు తెలిపింది. మరోవైపు, ఈ ఆస్పత్రిపై ఇజ్రాయెల్ జరిపిన బాంబు దాడిలో 13 మృతి చెందినట్లు గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది.

**యుద్ధం విస్తరణ అనివార్యమే: ఇరాన్**

ఇదిలా ఉండగా.. గాజాలో ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ మరోసారి తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల కారణంగా గాజాలో పౌరుల మరణాలు పెరుగుతున్నాయని, ఈ పరిస్థితులు చూస్తుంటే.. యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం ఖాయంగానే కన్పిస్తోందని ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమిరబ్దుల్లా హెచ్చరించారు. "గాజాలో పౌరుల నివాసాలపై ఇజ్రాయెల్ తమ దాడులను నానాటికీ విస్తరిస్తోంది. అటు అమెరికా దౌత్య ప్రయత్నాలు చేస్తున్నా.. తమ నౌకాదళాన్ని తూర్పు మధ్యధరా సముద్రంలో మోహరిస్తోంది. ఇవన్నీ చూస్తుంటే యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం అనివార్యంగా కన్పిస్తోంది" అని ఇరాన్ మంత్రి వ్యాఖ్యానించారు.

## హమాస్ కీలక కమాండర్ల హతం : ఐడిఎఫ్





## కాల్పుల విరమణ అంటే హమాస్‌కు లొంగిపోవడమే

### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

**జెరూసలేం, నవంబరు 10:** తమ దేశంపై ఉగ్రదాడికి పాల్పడిన హమాస్ సంస్థను అంతమొందించే లక్ష్యంతో గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. ఈ సమయంలో కాల్పుల విరమణ అంటే హమాస్‌కు లొంగిపోవడమే అవుతుందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. తమ సైనిక ఘర్షణకు ఎటువంటి టైంటేబుల్ లేదని అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ వెల్లడించారు. అలాగే అమెరికా అధ్యక్షుడు బైడెన్, తనకూ మధ్య ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. అయితే..యుద్ధంలో మానవతా విరామం ఇచ్చేందుకు ఆయన అనుకున్న దానికంటే ఆలస్యమైందన్నారు. మానవతా కారిడార్ల ద్వారా ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి, బందీల విడుదలకు ఉత్తర గాజాలో జరుపుతోన్న పోరుకు రోజూ నాలుగు గంటలు విరామం ఇవ్వడానికి ఇజ్రాయెల్ అంగీకరించింది. ఇదొక కీలక అడుగు అని శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కిర్బీ అభివర్ణించారు. అయితే కాల్పుల విరమణకు మాత్రం ఇజ్రాయెల్ ససేమిరా అంది. 'హమాస్‌తో కాల్పుల విరమణ అంటే లొంగిపోవడమే. సైన్యం యుద్ధంలో దూసుకుపోతోందని భావిస్తున్నారు. ఈ యుద్ధానికి ఎంత సమయం పట్టినా.. మా పని కొనసాగిస్తాం. అలాగే ఘర్షణ విషయంలో ఎలాంటి టైమ్‌టేబుల్ లేదు' అని బెంజమిన్ వెల్లడించారు. అలాగే గాజాలో సుదీర్ఘకాలం ఉండే ప్రణాళిక ఏదీ తమ వద్ద లేదని చెప్పారు. 'మేం గాజాను పాలించాలని అనుకోవడం లేదు. దానిని ఆక్రమించుకోవాలని అనుకోవట్లేదు. ఎవరినీ తరలించం.కానీ ఆ ప్రాంతానికి మెరుగైన భవిష్యత్తు ఇవ్వాలని కోరుకుంటున్నాం. పేదరికంలో ఉన్న ఆ నగరాన్ని పునర్నిర్మించాలి. అక్కడ ప్రజా ప్రభుత్వం రావాలి' అని తన ఆలోచనను తెలిపారు. అలాగే హంతకులను అంతమొందించేందుకు సైన్యం సిద్ధంగా ఉండాలన్నారు. దానివల్ల హమాస్ వంటి సంస్థలు తిరిగి పుట్టుకురాకుండా నిరోధించడం వీలవుతుందని చెప్పారు. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ సృష్టించిన నరమేధంలో సుమారు 1400 మంది మృతిచెందారు.దానికి ప్రతీకారంగా గాజాపై జరుపుతోన్న దాడుల్లో ఇప్పటిదాకా 10,500 మంది పౌరులు మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.



## చెత్తకుప్పలో లభ్యమైన నకిలీ రూ.25కోట్లు

**బెంగళూరు,నవంబరు10:** ఓ చెత్తకుప్పలో లభ్యమైన రూ.25కోట్ల విలువైన అమెరికన్ కరెన్సీ నోట్లు నకిలీవని పోలీసులు గుర్తించారు. కర్నాటక రాజధాని బెంగళూరు శివారులో చెత్త ఏరుకునే వ్యక్తికి అక్కడి చెత్తకుప్పలో రూ.25కోట్ల విలువైన అమెరికన్ డాలర్లు లభ్యమైందన్న విషయం తెలిసిందే. వాటిని క్షుణ్ణంగా పరిశీలించగా ఆ నోట్లు నకిలీవిగా తేలాయి. పోలీసులు ఈ విషయాన్ని వెల్లడించారు. వాటిని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారికి పంపగా ఆనోట్లు ఫోటోకాపీ లేదా ప్రింట్ తీసినవిగా అధికారులు తెలిపారన్నారు. సల్మాన్ షేక్ అనే ఇటీవల బెంగళూరు శివారులో చెత్త ఏరుకుంటుండగా అమెరికన్ డాలర్ల కట్టలు 23 కనిపించాయి.అతడి యజమానికి సామాజిక కార్యకర్త ద్వారా ఈ వ్యవహారం బెంగళూరు పోలీసులవద్దకు చేరింది.ఈ మొత్తం 25కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ఈ నోట్లపై కొన్ని రకాల రసాయనాలను పూసినట్లు గుర్తించారు. బ్లాక్ డాలర్ స్కామ్‌కు పాల్పడుతున్న ముఠాకే చెందిన వారు ఈ కరెన్సీ నోట్లను అక్కడ వదిలేసి వెళ్లిపోయి ఉంటారని అనుమానించారు.డబ్బుతోపాటు ఐరాస ముద్రతో కూడిన ఓ లేఖ కూడా షేక్‌కు లభించింది. దక్షిణ సూడాన్‌లోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు సాయం కోసం ఐరాస భద్రతామండలి ఆమోదంతో ఎకనామిక్‌ఫైనాన్షియల్ కమిటీ ప్రకటించిన ప్రత్యేక నిధి అని రాసి ఉంది. ఈ క్రమంలోనే అవి నిజమైన డాలర్లేనా? నకిలీవా? అని గుర్తించేందుకు వాటిని ఆర్బీఐకు పంపగా చివరకు నకిలీవిగా తేలాయి. ఈ ఘటనకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



కృత్రిమ వర్షానికి ముందే మోస్తరు వాన ..

## ఢిల్లీ వాసులకు కాలుష్యం నుంచి స్వల్పఊరట

**న్యూఢిల్లీ,నవంబరు10:** శుక్రవారం కురిసిన వర్షంతో ఢిల్లీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఉదయం కాలుష్యం కాస్త తగ్గి గాలి నాణ్యత మెరుగుపడింది. తీవ్రవాయుకాలుష్యంతో అల్లాడిపోతున్న దేశ రాజధాని ఢిల్లీ వాసులకు శుక్రవారం కాస్త ఊరట లభించింది. గురువారం అర్ధరాత్రి నుంచి కురిసిన ఓమోస్తరు వర్షంతో ఈ ఉదయం వాయు నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. నేడు కూడా వర్షం పడే ఆవకాశమున్నట్లు వాతావరణశాఖ అంచనావేయడంతో ఢిల్లీ ప్రజలకు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. పశ్చిమ గాలులు దిశ మార్చుకోవడంతో వాయువ్య భారతంలో కొన్ని చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో కూడా నిన్నఅర్ధరాత్రి నుంచి మోస్తరు వర్షం కురిసింది. దీంతో శుక్రవారం ఉదయం 7గంటల ప్రాంతంలో ఢిల్లీ సగటు గాలి నాణ్యత సూచీ 408కి తగ్గింది. నిన్న సాయంత్రం ఇది 437గా నమోదైంది.శుక్ర, శనివారాల్లో కూడా ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో వర్షం కురిసే ఆవకాశముందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దీంతో దీపావళి నాటికి ఢిల్లీలో వాయు కాలుష్యం మరింత తగ్గే అవకాశం ముందుందని ఐఎండీ పేర్కొంది. ఢిల్లీలో గత వారం రోజులుగా వాయునాణ్యత విపరీతంగా క్షీణించి ప్రమాదస్థాయికి పడిపోయింది. అంతటా విషపూరిత పొగమంచు కమ్మేసింది. ఈ నేపథ్యంలో కాలుష్యాన్ని నియంత్రణకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం ఈ నెల 20నకృత్రిమ వర్షం కురిపించాలని యోచించింది. ఐఐటీ కాన్పూర్‌తో కలిసి మేఘమథనం జరిపే అంశాన్ని కేంద్రం దృష్టికితీసుకెళ్లింది.ఈ లోగా వర్షం కురుస్తుండంతో కాస్త ఉపశమనం కల్గింది. సరి-బేసితో రద్దీ తగ్గుతుంది. ఢిల్లీ వాయు కాలుష్యంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు కాలుష్యనివారణకు చర్యలు చేపట్టాలని పొరుగురాష్ట్రాలను ఆదేశించింది.దీనిపై ఆప్ సర్కారు న్యాయస్థానానికి అఫిడవిట్ దాఖలు చేసింది. సరి-బేసివిధానం వల్ల రహదారులపై రద్దీ తగ్గుతుందని ఢిల్లీ ప్రభుత్వం పేర్కొంది.దీని ద్వారా రవాణా పెరగడంతోపాటు 15శాతం ఇంధనం తగ్గుతుంది. రోడ్లపై వాయుకాలుష్యం నియంత్రణ ఉంటుంది అని కోర్టుకు తెలియజేసింది.

# సంకీర్ణ దళాలపై నాలుగుసార్లు దాడులు!



**సిరియా,నవంబరు 10** పశ్చిమాసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతోంది. తాజాగా అమెరికా, సంకీర్ణ దళాలపై దాడులు జరిగాయి. పశ్చిమాసియాలో ఉన్న అమెరికా దళాలపై బుధవారం సాయంత్రం నాలుగుసార్లు దాడులు జరిగాయి. సిరియాలోని ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ ఆయుధగారాన్ని అమెరికా పేల్చేసినప్పటి నుంచి ఈ దాడులు మొదలయ్యాయి. బుధవారం సాయంత్రం తూర్పు సిరియాలోని గ్రీన్ విలేజ్ వద్ద ఒమర్ చమురు క్షేత్రం సమీపంలోని అమెరికా సైనికులు గాయపడ్డారని పెంటగాన్ ప్రతినిధి సబ్రీనా సింగ్ గురువారం వెల్లడించారు. ఇక గురువారం ఇరాన్‌లోని అల్-అసద్ ఎయిర్ బేస్ వద్ద తమదళాలపై ఒక డ్రోన్ దాడికిదిగిందని చెప్పారు. అక్టోబర్ 17వ తేదీ నుంచి అమెరికా, సంకీర్ణ దళాలపై ఇప్పటి వరకు మొత్తం 46సార్లు దాడులు జరిగాయి. వీటిలోని మొత్తం 56 మంది సైనికులు గాయపడ్డారని సింగ్ వెల్లడించారు. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ బలగాలపై అమెరికా బుధవారం రెండోసారి గగనతల దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో తొమ్మిది మంది మృతి చెందినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ చీఫ్‌రామీ అబ్దెల్ రెహమాన్ వెల్లడించారు. ఇరాక్, సిరియాలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ మద్దతున్న సాయుధ బలగాలు గత కొన్ని రోజుల్లో12సార్లు దాడి చేశాయి. వాటి ప్రతీకారంగానే అమెరికా ఈ దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌లోని ఐలాట్ ప్రాంతంలో ఓ పాఠశాలపైశుక్రవారం డ్రోన్ దాడి చేసింది. దీనిని సిరియా నుంచి ప్రయోగించినట్లు గుర్తించారు. దీంతో డ్రోన్ ప్రయోగించిన వారిపై తమ దళాలు ఎదురు దాడి చేసినట్లుఐడీఎఫ్ ఒక ప్రకటనలో వెల్లడించింది. కాకపోతే ఈ ఘటన వెను ఎవరున్నారో మాత్రం వెల్లడించలేదు. వీటికి ఐడీఎఫ్ తీవ్రంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించింది. దాడి జరిగిన సమయంలో ఆ పాఠశాలలో 40 మంది విద్యార్థులున్నట్లు సమాచారం.



## బరితెగించిన పాక్ రేంజర్స్

**శ్రీనగర్,నవంబరు10:** కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ పాకిస్తాన్ రేంజర్స్ జరిపిన కాల్పుల్లో సరిహద్దు భద్రతాదళ (బీఎస్‌ఎఫ్) హెడ్ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబా జిల్లాలోని రామ్‌గఢ్‌సెక్టార్‌లో భారత్-పాక్ సరిహద్దువెంట గురువారం ఈ ఘటన జరిగింది. సరిహద్దు పెట్రోలింగ్‌లో ఉన్న 50ఏళ్ల లాల్ ఫామ్ కీమాపై కాల్పులు జరపడంతో రక్తమోడుతున్న ఆయనను వెంటనే స్థానిక ఆస్పత్రికి, మెరుగైన చికిత్సకోసం జమ్మూలోని జీఎంసీ ఆస్పత్రికి తరలించినా ప్రాణాలు దక్కలేదని ఆర్మీ అధికారులు వెల్లడించారు. పాకిస్తాన్ కాల్పులకు దీటుగా బీఎస్ఎఫ్ బలగాలు కాల్పులమోత మోగించాయి. సమీపంలోని జెర్రా గ్రామంపైనా పాక్ రేంజర్లు కాల్పులు జరిపారని ఆర్మీ ఒక ప్రకటనలో పేర్కొంది.

# విద్యుత్ తీగలు తెగి 20 మంది భక్తులకు షాక్!

**బెంగళూరు, నవంబరు 10:** కర్ణాటకలోని హసన్ జిల్లాలో ఉన్న ప్రఖ్యాత హాసనాంబ ఆలయం వద్ద తొక్కిసలాట చోటుచేసుకుంది. విద్యుత్ తీగ తెగిపడటంతో కొంతమంది భక్తులు కరెంట్ షాక్‌కు గురయ్యారు. దీంతో అక్కడే ఉన్న ఇతర భక్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురై పరుగులు పెట్టారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. హాసనాంబ ఆలయం ఏడాదిలో వారం రోజుల మాత్రమే తెరిచి ఉంటుంది. ఏటా దీపావళి ఏడు రోజులు ముందు ఆలయాన్ని తెరుస్తారు. ఈ సందర్భంగా అక్కడ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఏటాలాగే ఈ యేడా కూడా ఆలయంలో నవంబర్ 2 నుంచి వార్షిక హాసనాంబ జాతర మహోత్సవం జరుగుతోంది. ఈ ఉత్సవం నవంబర్ 14తో ముగియనుంది. దీంతో రాష్ట్ర నలుమూలల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు. శుక్రవారం కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ సందర్శనకు పోటెత్తారు. అమ్మవారి దర్శనం కోసం మధ్యాహ్నం క్యూలో నిల్చున్న సమయంలో విద్యుత్‌తీగ తెగి పడటంతో 20 మంది భక్తులు కరెంట్ షాక్‌కు గురయ్యారు. దీంతో భయాందోళనకు గురైన భక్తులు క్యూ నుంచి బయటకు వచ్చేందుకు పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాటచోటుచేసుకుంది. ఈ ఘటనలో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన ఆలయ నిర్వాహకులు స్థానిక పోలీసులు క్షతగాత్రులను చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వారికి ఎలాంటి ప్రాణాపాయంలేదని హాసన్ ఎస్పీ మహ్మద్ సుజీత తెలిపారు. ఈ హాసనాంబ ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. సంవత్సరం పొడవునా ఈ ఆలయం తెరచి ఉండదు. ఏడాదిలో వారంరోజులు మాత్రమే ఆలయం భక్తులకు అందుబాటులో ఉంటుంది. దీపావళికి ఏడు రోజుల ముందు ఈ దేవాలయం తలుపులను తీస్తారు. దీపావళి రోజున ఆలయాన్ని మూసివేస్తారు. ఆ సమయంలో అమ్మవారిని ఉదయం 7గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సందర్శించుకోవచ్చు. ఆలయాన్ని మూసే ముందు నెయ్యితో దీపం వెలిగిస్తారు. రెండు బస్తాల బియ్యం, నీరు పెట్టి ఆలయ తలుపుల్ని వేసేస్తారు.ఆ నెయ్యి దీపం తిరిగి ఆలయ తలుపులు తెరిచే వరకు వెలుగుతూనే ఉంటుందట. పువ్వులు కూడా వాడిపోవని, దేవత ముందు పెట్టిన రెండు బస్తాల అన్నం కూడా వేడిగానే ఉంటుందని స్థానికులు చెబుతారు.అది కూడా తినడానికి అనుకూలంగానే ఉంటుందని, ఆలయ తలుపులు తెరిచిన తర్వాత ఆ అన్నాన్ని భక్తులు ప్రసాదంగా తీసుకుంటారని చెబుతారు.

### కర్ణాటకలోని హాసనాంబ ఆలయంలో తొక్కిసలాట



## ప్రపంచంలోనే మొట్టమొదటి చికన్‌గున్యా టీకాకు అమెరికా అనుమతి!



**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రపంచంలోనే మొట్టమొదటి సారి చికున్‌గున్యా జ్వరాల నివారణకు తయారు చేసిన టీకాకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదముద్ర వేసింది. దోమల కారణంగా వ్యాపించే ఈ వ్యాధితో జ్వరం, తీవ్రమైన కీళ్ల నొప్పులు వస్తాయి. శిశువులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. ఇటీవల కాలంలో దీని వ్యాప్తి కూడా తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో టీకాకు ఎఫ్‌డీఏ అనుమతులు రావడంతో ప్రపంచ వ్యాప్తంగా దీనిని విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. ఈ వ్యాక్సిన్‌కు ఇక్స్‌చిక్ అనే పేరు పెట్టారు. ఐరోపా కంపెనీ వల్నేవా దీనిని తయారు చేసింది. దీనిని 18 ఏళ్లు ఆ పై వయసు వారు తీసుకోవాలి. సింగిల్ షాట్ అవసరమవుతుంది. ముఖ్యంగా ఈ గ్రూపు వయస్సు వారే గున్యా జ్వరాలకు గురవుతుంటారు. గున్యా తీవ్రమైన దీర్ఘకాల ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. ముఖ్యంగా పెద్దలు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారిలో ఇది ఎక్కువ సమస్యలు సృష్టిస్తుంది అని ఎఫ్‌డిఎ సీనియర్ అధికారి పీటర్ మార్క్స్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాధి చికిత్సకు ఖచ్చితమైన ఔషధాలు లేవు. ముఖ్యంగా తేమ వాతావరణం ఎక్కువగా ఉండే దక్షిణ అమెరికా, ఆఫ్రికా, దక్షిణాసియా దేశాల్లో గున్యా జ్వరాల వ్యాప్తి తీవ్రంగా ఉంది. ఈ ప్రాంతంలో వైరస్ వ్యాప్తి ఆధారంగా అంతం చేయలేని వ్యాధిగా మారింది. గత 15 ఏళ్లలో ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధి 50 లక్షల మందికి సోకి ఉంటుందని అంచనా. ముఖ్యంగా దురదలు, తల, కండరాల నొప్పులు, కొందరికి కీళ్ల నొప్పులు తీవ్రంగానుంటాయి. కీళ్లనొప్పులు తగ్గేందుకు నెలల నుంచి సంవత్సరాలు పట్టవచ్చని అమెరికా ఎఫ్‌డిఎ వెబ్‌సైట్ చెబుతోంది. రోగి సాధ్యమైనంత విశ్రాంతి నిద్రపోవడం, ద్రవాలు ఎక్కించడం, ఒళ్లునొప్పులు, జ్వరానికి మందులు వాడాలి.

## కేజ్రీవాల్‌పై కాషాయ పాలకుల భారీ కుట్ర: ఆప్ నేత సంజయ్ సింగ్



**న్యూఢిల్లీ, నవంబరు 10:** ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను మద్యం కుంభకోణంలో ఇరికించేందుకు భారీ కుట్రకు కాషాయ పాలకులు తెరలేపారని ప్రస్తుతం జైలులో ఉన్న ఆప్ నేత సంజయ్ సింగ్ ఆరోపించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్‌సింగ్‌ను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ వీడియోను ఆప్ ట్విట్టర్‌లో షేర్ చేసింది. కేజ్రీవాల్‌ను ఇరికించేందుకు భారీ కుట్ర జరుగుతోంది. ఆయనను అరెస్ట్ చేయడమే కాదు కాషాయ పాలకులు ఆయనకు హాని తలపెట్టేందుకు పెద్ద స్కెచ్ వేస్తున్నారని సింగ్ ఈ వీడియోలో పేర్కొన్నారు. మద్యం స్కామ్‌కు సంబంధించి గత నెలలో ఇడి సంజయ్‌సింగ్‌ను ఆయన నివాసంలో సుదీర్ఘంగా ప్రశ్నించిన అనంతరం అదుపులోకి తీసుకుంది. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి మనీల్యాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు ఇడి కేజ్రీవాల్‌కు ఇటీవల సమన్లు జారీ చేసిన నేపథ్యంలో సంజయ్‌సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బీజేపీ కనుసన్నల్లోనే ఇడి తనకు సమన్లు జారీ చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కాగా ఇదే కేసులో అరవింద్ కేజ్రీవాల్ సహచరులు మనీష్‌సిసోడియా, సంజయ్‌సింగ్‌లు ఇడి కస్టడీలో ఉన్నారు.



## పూరీ ఆలయంలో తొక్కిసలాట, 10 మంది భక్తులకు గాయాలు

**భువనేశ్వర్, నవంబరు 10:** ఒడిశాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పూరీజగన్నాథ ఆలయంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో సుమారు 10 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పూరీ శ్రీమందిర్‌లో మంగళ హారతి సందర్భంగా ఈ తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఒడిశాలో గత పౌర్ణమినుంచి కార్తీక మాసం ప్రారంభమయింది.ఈ నేపథ్యంలో కార్తీకమాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని నేడు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయ సందర్శనకు వెళ్లారు. ఈ క్రమంలో ఉదయం ఆలయంలో మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారి దర్శనానికి అనుమతించారు.దీంతో ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో భక్తులుఆలయంలోకి నెట్టుకుంటూ వెళ్లడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో సుమారు 10మంది భక్తులకు గాయాలయ్యాయి. వారందరినీ పూరీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రాజస్థాన్‌లో అతి చిన్న పోలింగ్ బూత్

### ఒకే కుటుంబంలో 35 మంది ఓటర్లు




**జైపూర్, నవంబరు 10:** రాజస్థాన్‌లో అతి చిన్న పోలింగ్ బూత్‌ను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఒకే కుటుంబానికి చెందిన 35మంది ఉన్న ఆ మారుమూల గ్రామంలో ఈ మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పాకిస్తాన్, భారత్ సరిహద్దు ప్రాంతమైన బార్మర్ జిల్లాలోని బాడ్మేర్ కాపార్‌లో ఒకే ఒక కుటుంబం నివసిస్తున్నది. 35మంది కుటుంబసభ్యులే ఆగ్రామ జనాభా. వీరిలో 18 మంది పురుషులు కాగా 17 మంది మహిళలు. ప్రతి ఎన్నికలప్పుడు ఓటు వేసేందుకు సుమారు 20 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. దీంతో కేవలం మగవారు మాత్రమే అతికష్టంమీద కాలినడకన లేదా ఒంటెలపై ఆ పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేసేవారు. మహిళలు, వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేవారు కాదు. కాగా, ఈసారి బాడ్మేర్ కాపార్ గ్రామస్తుల కష్టాలు తీరనున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన 35 మంది ఓటర్ల కోసం ఈ గ్రామంలో ప్రత్యేకంగా పోలింగ్ బూత్‌ను ఇసి ఏర్పాటు చేసింది. దీంతో గ్రామంలోని 35 మందితో కూడిన ఒకే ఒక కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. ఈసారి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మగవారితో పాటు మహిళలు, వృద్ధులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# నూజివీడులో సీఎం జగన్మోహన్ రెడ్డి సభకు భారీ ఏర్పాట్లు

## ఈనెల 17వ తేదీన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

నూజివీడు, నవంబరు10 ప్రభాతవార్త: శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతితో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన అసైన్డ్ భూములకు సంబంధించిన భూహక్కు పత్రాలను లబ్ధిదారులకు అందించే కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నూజివీడు విచ్చేస్తున్నారని, ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు నిర్దేశించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వర్తించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అనువైన స్థలాన్ని నిర్ణయించేందుకు సారథి ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రాంగణం, జగనన్న ఎంఐజి టౌన్షిప్ ప్రాంగణాన్ని, బైపాస్ లో స్టేడియం నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్, కూడా ఉన్నారు నూజివీడులో పలు అభివృద్ధి పనులకు



ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు అనంతరం తిరువూరు రోడ్ లోని సి ఆర్ డి ఏ లేఅవుట్ ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం హెలికాప్టర్ ద్వారా ట్రిబుల్ ఐటీ సమీపంలోని సారది ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొని నూతనంగా ఆధునికరించిన బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ కేంద్రం, గుండె ఇతర శస్త్ర చికిత్సల థియేటర్లను ప్రారంభించనున్నారు. అక్కడ నుంచి పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా బహిరంగ సభకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గురించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ప్రభుత్వ%వా% అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకోనున్నారు. డ్వాక్రా, ఆశ, అంగన్వాడి, తదితర మహిళా సంఘాలు, రైతులు, చిరు వ్యాపారస్తులు అధికంగా పాల్గొనేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు. కృష్ణ, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల నియోజక వర్గాలు మైలవరం, తిరువూరు, విజయవాడ రూరల్, నూజివీడు, గన్నవరం, ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 30 వేల మందికి పైగా ప్రజలు బహిరంగ సభకు పాల్గొనే విధంగా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఏపీఎస్ ఆర్టీసీ నుంచి ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాటు చేసి ప్రజలను బహిరంగ సభకు తరలించనున్నారు.

## ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ విజయవంతం చేయాలి



ప్రభాతవార్త-ఏలూరు : సచివాలయం స్థాయినుంచి పోటీలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వె. పిఎస్ ప్రద్యుమ్నా, స్పోర్ట్స్ మరియు స్పెషల్ సెక్రటరీ టోర్నమెంట్ నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వె. ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు విజయవాడ నుండి రాష్ట్ర క్రీడాకాధికార సంస్థ వైస్ నుండి డిఎస్డిఓ బి.శ్రీనివాసరావు తదితరులు రాష్ట్రస్థాయివరకు నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా ప్రసన్న వెంకటేష్ చెప్పారు. శుక్రవారం స్పోర్ట్స్ సెక్రటరీ గవర్నమెంట్ ముత్యాలరాజు రేవు ఆడుదాం ఆంధ్రా సమీక్షించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ తీసుకున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో చైర్మన్, యండి హెచ్ఎం.ధ్యానచంద్ర పాల్గొనగా ఏలూరు పాల్గొన్నారు.

## రోడ్డుపై వాహనం నిలపరాదు



ఆగిరిపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త.: ఆగిరిపల్లి మెయిన్ బజార్లో వాహనాలు రోడ్డుపై పెట్టడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని శుక్రవారం సాయంత్రం ఎస్ఐ ఎన్ చంటిబాబు తన సిబ్బందితో ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వాహనదారులకు షాప్ యజమానులకు రోడ్డుపై వాహనాలు నిలపవద్దని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ప్రధానంగా పెద్దకోటయం వద్ద ఆంధ్ర బ్యాంకు ముందు అమ్మవారిగూడెం వెళ్లే దారిమలుపులో, శివాలయం దగ్గర షాపుల వద్ద వాహనాలు రోడ్డుపై నిలుపుతున్నారని అన్నారు. పార్కింగ్ లేని ప్రదేశాలు వాహనా నిలిపితే పైన కట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## వైసీపీ పాలనలోనే అభివృద్ధి



ఆగిరిపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త : ఆగిరిపల్లి ఒకటవ సచివాలయంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో శుక్రవారం వైసీపీ పాలన లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను పలువురు వక్తలు వివరించారు. సంక్షేమ అభివృద్ధి పై ఏర్పాటు చేసిన డిస్ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఈ సచివాలయం పరిధిలో డైరెక్ట్ బెన్ఫిట్ ట్రాన్స్ఫర్ నాన్ డెబిట్ ద్వారా వచ్చిన 41 కోట్ల 91 లక్షల రూపాయలు చెల్లించినట్లు వెల్లడించారు. అనంతరం వైసిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు జిల్లా పార్టీ కార్యదర్శి మచ్చా హరిబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు సుజనా పావని కుమారి, ఎంపీపీ అనూష ఇషాక్, జడ్పీటీసీ వీరబాబు ఎంపీటీసీలు సాదం గోపి, షేక్ నాగుల్ మీరా నాయకులు చి మట శ్రీనివాసరావు వాకాసకేశ్వరరావు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## తణుకు లో జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



.అత్తిలి - నవంబర్ 10( ప్రభాత వార్త ): తణుకు లో జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ వైసీపీ అధ్యక్షుడు మంగెన సూర్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు కొనసాగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ తిరిగి ఎన్నిక కావాలన్నారు. జగన్ సీఎం కావాలంటే రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ యిందుగుపల్లి బలరామ కృష్ణ , ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణ వేణి , స్టేట్ మైనారిటీ బోర్డు డైరెక్టర్ మేహార్ అన్సారీ , వైసీపీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సుద్దుల పాండు జిల్లా ఏరియాల్ హాస్పిటల్ డైరెక్టర్ కుడిపూడి చంద్రరావు ,వైస్సార్సీపీ నాయకులుబండి సతీష్,మండ నూరిబాబు గానశాల సింగ్,మల్లిపూడి వెంకటరావు,తానేటివీరయ్య,కాసాని రమ్మన్నఆచంట లక్ష్మణరావు,కాసాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ సిఎండి పృథ్విని కలిసిన బొండాడ వెంకన్న బాబు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ఎలక్ట్రికల్ సిఎండి యిమ్మడి పృథ్వీతేజ్ ద్వారకాతిరుమల మండలం ముఖ్య నేతలతో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శార్వాతో సత్కరించిన మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండాడ వెంకన్న బాబు అనంతరం ఆయనతో మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న విద్యుత్ సంబంధిత సమస్యల గురించి వివరించి వాటిని పరిష్కరించమని కోరారు. చెప్పిన ప్రజా సమస్యల విన్న సీఎండీ పృధ్వితేజ ఆ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ జంగా వెంకట కృష్ణారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్సారీ భాష, వెంకటకృష్ణాపురం సర్పంచ్ కామిరెడ్డి శ్రీను, వున్నారు.

## నాలుగేళ్ళలో నలభై కోట్లు








నరసాపురం రూరల్ నవంబర్ 10. ప్రభాతవార్త : మండలంలోని సీతారాంపురం సౌత్ గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన వై ఏ పి నీడ్స్ జగన్ కార్యక్రమంనకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ దొండపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నాకు మరోసారి ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే అంశంపై మాట్లాడారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఏ కుటుంబానికి ఏమి చేసాం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రగతిపై ఆయన ప్రజలకు వివరించారు. ఈ గ్రామంలో సంక్షేమ కార్యక్రమాలకు రూ:27, కోట్లు అభివృద్ధికి రూ:13, కోట్లు మొత్తం 40 కోట్లు, నాలుగున్నర సంవత్సరాలలో కాలంలో ఖర్చు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. అనంతరం గ్రామంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల శిలాఫలకంను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న ,జడ్పీటీసీ బొక్క రాధాకృష్ణ, ఎంపీపీ మై లా బత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు ,సర్పంచ్ దొండపాటి వెంకటేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు ఇంజేటి జాన్ కెనడి అద్దంకి బ్రహ్మాజీ, దొంగ మోహన్ రావు, తిరుమణి కృష్ణంరాజు, కస్తూరి,శయ య్యపరాజువర్మ ,అడబాల అయ్యప్ప నాయుడు, ముదునూరి మర్ రాజు, జె వి ఆర్, వంగలపూడి ఎషయ్య, కడలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కట్కూరు అందాలు చూడతరమా!


## చూపరులను కట్టిపడేస్తున్న వైనం..,



**వేలేరుపాడు, నవంబర్-10, ప్రభాతవార్త:** వేలేరుపాడు మండలం లోని కట్కూరు గ్రామ అందాలు అరకు అందాలతో పోటీ పడుతున్నాయి. ఈ అందాలు ప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తున్నాయి. వేలేరుపాడు నుండి 15 కిలోమీటర్ల దూరంలో ఈ కట్కూరు గ్రామ అందాలు చూడవచ్చు. వేలేరుపాడు నుండి కట్కూరు వైపు అలా వెళుతుంటే అరకు లోయను తలపించే గుట్టలు, మరొకవైపు అందమైన గోదావరి పరవళ్లు, ఆ గోదావరిని ఆనుకుని పచ్చని పంట పొలాలు చూపరులను ఇట్టే ఆకర్షిస్తుంటాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే ఈ ప్రాంతం లో ఆహ్లాదకరమే కాకుండా ఆధ్యాత్మికత కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. కట్కూరు గుట్ట పైన వున్న ప్రాచీన దేవాలయం లో మహా శివుడు కొలువై వున్నాడు. ఈ గుడి వద్ద మహా శివరాత్రి ఘనంగా జరుపుతారు. గోదావరి ఆవలి వైపు ఉన్న ఎతైనా కొండలు, గల గల పారుతున్న గోదావరి, ఆనుకొని పచ్చని పొలాలు చూస్తుంటే చల్లటి అరకు, ఊటీ లో ఉన్నామా? అనే వాతావరణాన్ని గుర్తుచేస్తుంది. కట్కూరు కి వెళ్లే దారిలో ఎడమ వైపు గోదావరి కుడి వైపు కొండ మీద శివుని గుడి ఉంటాయి. ఈ ప్రాంతం







పర్యాటకులకు సుందరమైన వాతా వరణాన్ని అందిస్తుంది. ఈ ప్రాంతానికి అసలైన తేజస్సు శివాలయంమే. ఈ



శివాలయం గుట్ట పై భాగంలో నిర్మించారు. ఇక్కడి నుండి చూస్తే దట్టమైన చెట్ల మధ్యలో చక్కటి గాలి వీస్తూ మనసుకు ప్రశాంతంగా ఉంటుంది. గుడి వద్ద ఇంకో అద్భుతమైన విశేషం దాగుంది. చెట్టు వేరు నుండి జలధార ఏర్పడి .. రాళ్లలో నుండి నీరు నిరంతరం ఉబికి వస్తుంది. ఆ నీరుని చూసి శివాలయానికి వచ్చిన భక్తులు మంత్ర ముగ్దులై వీక్షిస్తారు. పర్యాటకులు ఈ ప్రాంతాన్ని వీక్షించినపుడు మరపురాని అనుభూతులతో తిరిగి వెళ్తారు. ఈ పర్యాటక స్థలం పోలవరం ప్రాజెక్ట్ కారణంగా కనుమరుగవుతుందని గిరిజనులు వాపోతున్నారు. గోదావరి ఉధృతి వున్నపుడు ఈ ప్రాంతానికి వెళ్లడం కష్టం అవుతుంది. శీతాకాలంలో అయితే ఈ ప్రదేశం చూడదగిన పర్యాటక స్థలం.



## జవాన్ 90% హామీలు నెరవేర్చారు - చైర్ పర్సన్ వెంకటరమణ



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం 24.27 సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి) కార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి వెంకట రమణ జయరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 90 శాతం పైనే హామీలు అమలు చేసినందుకు మళ్ళీ "ఏపి కి జగనే కావాలి. మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు జరగాలంటే జగన్ కావాలి. మహిళలు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలంటే జగన్ కావాలి అన్నారు ఈకార్యక్రమంలో. కొత్తపల్లి భుజంగరాయులు(నాని).వైస్ చైర్ పర్సన్ .మల్లాడి శేష వేణి.బర్రి జయరాజు.కావలి రామసీత నాని గారు. కేసరి గంగరాజు .గోరు రమాదేవి సత్తిబాబు గారు.పతివాడ పద్మ మార్కండేయ గారు.పార్టీ నాయకులు మరియు.మున్సిపల్ కమిషనర్.



కె.వెంకటేశ్వరరావు గారు.మరియు.సిబంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవముగా ధర్మ ప్రచార మహోత్సవం

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : చిన్న వెంకన్న ఆలయ ధర్మ ప్రచార మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవముగా నిర్వహించారు. ముందుగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు చిన్న వెంకన్న ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు పూర్ణకుంభ స్వాగతం పలుకుగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలకగా దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ నివృత్తి రావు ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు స్వామివారి జ్ఞాపకను ప్రసాదాలను అందించారు. అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పినిపే విశ్వరూప్, జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ, స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఎలక్ట్రికల్ సిఎండి ఇమ్మడి పృధ్వీరాజ్, లతో కలిసి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సాయంత్రం ధర్మ ప్రచార మహోత్సవ రథాన్ని ప్రారంభించారు. గ్రామంలోని పురవీధులలో 500 మంది కళాకారుల తో చిత్ర విచిత్ర వేషధారణలతో తీన్మార్ వాయిద్యాలతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక భావన కలిగి భక్తులు స్వామివారిని దర్శించుకుని



మంత్రముగ్దులయ్యారు. ఈ క్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రంథాలయ సెస్ రూ.6 కోట్లు బకాయి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లాలో 74 గ్రంథాలయాలు ఉన్నాయని, వీటిలో 58 గ్రంథాలయాలు సొంత భవనాల్లో ఉన్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మాతంగి శేఖర్‌బాబు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శేఖర్‌బాబు శుక్రవారం ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడారు. వీటిలో ఎనిమిది అద్దె భవనాల్లో ఉన్నాయని, మరొక ఎనిమిది అద్దె లేకుండా ఉచితంగా సమకూర్చిన భవనాల్లో కొనసాగుతున్నాయన్నారు. జిల్లాలో లింగపాలెం, కామవరపుకోట, నరసాపురం, మార్టేరు, పాలకొల్లు, వైఎంహెచ్ఎ గ్రంథాలయం, పోడూరు, భీమడోలు గ్రంథాలయాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నామని జిల్లా కార్యదర్శి శేఖర్‌బాబు తెలిపారు. వీటిలో నరసాపురం గ్రంథాలయ భవనం నిర్మాణంలో ఉందన్నారు. అద్దె లేకుండా ఉచితంగా సమకూర్చిన భవనాల్లో ఎనిమిది గ్రంథాలయాలు చంద్రవారం, దెందులూరు, ఏలూరు విమెన్స్ గ్రంథాలయం, ఏలూరు లక్ష్మీరావుపేట, గణపవరం, పండితవిల్లూరు, తీపర్రు, కుకునూరులలో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో మూడు మాత్రమే గ్రామీణ గ్రంథాలయాలు పాలి, మీనవల్లూరు, దొమ్మేరులలో ఉన్నాయన్నారు. బుక్ డిపాజిట్ సెంటర్లు (బీడీసీ) జిల్లాలో 89 ఉన్నాయని, బీడీసీ నిర్వాహకులకు నెలకు రూ.3వేలు చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నామన్నారు. జిల్లాలో అటెండర్, రికార్డు అసిస్టెంట్, గ్రేడ్-1,2, 3 గ్రంథాలయ పాలకుల మొత్తం పోస్టులు 129 ఉండగా, వీటిలో 75 పోస్టులు ఖాళీగా ఉన్నాయనా్ఉ. అందువల్ల కొందరు గ్రంథాలయాధికారులు ఒక్కొక్కరు రెండేసి గ్రంథాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు స్థానిక సంస్థల నుంచి రూ.9కోట్లు గ్రంథాలయ సెస్ జమ కావలసి ఉండగా, 2022-23వ ఆర్థిక సంవత్సరంలో రూ.3కోట్లు మాత్రమే జమ అయిందని వివరించారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ ఒకటే రూ.5కోట్లు సెస్ చెల్లించవలసి ఉందన్నారు. మిగిలిన సెస్ పంచాయతీ రాజ్‌కు చెందిన స్థానిక సంస్థల నుంచి రావలసి ఉందన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీలను, రీడర్స్ ఫోరంలను ఆయా గ్రంథాలయాధికారులే ఏర్పాటు చేసుకోవలసి ఉందన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు, యువతకు ప్రతీ గ్రంథాలయానికి కాంపిటేటివ్ బుక్స్‌ను అందిస్తున్నామన్నారు. ఈ నెల 14 నుంచి జరగనున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణకు ఆయా గ్రంథాలయాల స్థాయిని బట్టి నిర్వహణకు గ్రాంటును మంజూరు చేస్తున్నామన్నారు. జిల్లలో గ్రంథాలయాల అభివృద్ధికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ చీర్ల పద్మశ్రీ ఎంతో సహకరిస్తూ కృషి చేస్తున్నారని జిల్లా కార్యదర్శి శేఖర్‌బాబు తెలిపారు.

# గ్రంధాలయ వారోత్సవాల పుస్తకాన్ని ఆవిష్కరించిన

## రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం నవంబర్ 10 (ప్రభాతవార్త) : పట్టణంలోని డా. వైయస్సార్ మెమోరియల్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభం కానున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సాంస్కృతిక కార్యక్రమాల పుస్తకాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 14 నుండి 20 తేదీ వరకు వివిధ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ వారోత్సవాల్లో పాల్గొంటారని, ఈ సందర్భంగా విద్యార్థులకు దేశభక్తి గీతాలు, వ్యాసరచన, పాటల, నృత్య, క్విజ్, పోటీలు నిర్వహించి చివరి రోజున బహుమతులు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో చదువరుల సంఘం అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, డి వి



ఎస్ చంద్రా జి వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, అడగర్ల ప్రభాకర్ గాంధీ, కలిగొట్ల గోపాల శర్మ, అల్లు శ్రీనివాస్, గ్రంథాలయ అధికారి ఎస్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలి ఆర్డీవో యం అచ్యుత అంబరీష్

మొగల్తూరు నవంబర్ 10 (ప్రభాతవార్త) :జగనన్నకు చెబుదాం ( స్పందన ) కార్యక్రమంలో అందిన వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి శాశ్వత పరిష్కారం చూపాలని రెవిన్యూ డివిజనల్ అధికారి యం.అచ్యుత అంబరీష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక యంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రత్యేక గ్రీవెన్స్ మండల స్థాయి కార్యక్రమంకు జిల్లా మండల స్థాయి అధికారులతో కలసి రెవిన్యూ డివిజనల్ అధికారి పాల్గొన్నారు. మొగల్తూరు గ్రామీణ మండలం వివిధ గ్రామాల నుండి నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జగనన్నకు చెబుదాంలో వచ్చిన ప్రతి అర్జీని ఆయా శాఖల అధికారులు ఫాలోఅప్ గా తీసుకొని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించి ఫిర్యాదు దారులకు చక్కని పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారుల సమస్యకు సంబంధించిన ఫోటోలను పరిష్కార నివేదికకు జత చేయాలన్నారు. అలాగే పరిష్కారం అయిన తర్వాత ఫిర్యాదు దారులకు తెలియ చేయాలని, నిర్ణీత గడువులోగా పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకుంటున్నామని రెవిన్యూ డివిజనల్ అధికారి యం.అచ్యుత అంబరీష్ తెలిపారు. నిర్వహించిన జగనన్నకు చెబుతాం కార్యక్రమానికి 38 ఫిర్యాదులు స్వీకరించారు. వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి రామన్నపాలెం పంచాయతీ జెట్టిపాలెం గ్రామ నివాసి అయితం భారతి స్వరాజ్యలక్ష్మి .మా భూమికి మరల సర్వే చేసి సరి హద్దులు నిర్ణయించి, మా భూమి మాకు అప్పగించాలని కోరారు మొగల్తూరు కోట నివాసి శ్రీ రాజ కలిదిండి నర్వం లో ఓక్తిక సమస్యతో చాలా ఇబ్బందులు పడుచున్నాము కొత్త ట్రాన్సఫర్ మంజూరు చేసి లో ఓల్టేజ్ లేకుండా చూడాలని కోరారు రామన్నపాలెం పంచాయితీ -2 నివాసి అయితం అమృత. తెల్ల రేషన్ కార్డులో నా పేరు నమోదు కాలేదు.అమ్మఒడి గాని మరి ఏ ఇతర ప్రభుత్వ పథకాలు మాకు రావడం లేదు. నా పేరు రేషన్ కార్డు లో నమోదు చేసి చదువు కోడానికి అవకాశం కల్పించాలని కోరారు శేరేపాలెం వైయస్సార్ కాలనీ నివాసి మండ రాజ కుమారి. మా కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించి.మాకు న్యాయం చేయ్యాలని కోరారు మొగల్తూరు గ్రామ నివాసి వీరవల్లి చేతన దుర్గ మా చేపల చెరువు ఆక్రమణకు గురి అయింది. సర్వే చేయించి హద్దు నిర్ణయించి మాకు పట్టదారు పాసు పుస్తకం ఇప్పించాలని కోరారు మొగల్తూరు గ్రామ నివాసి చెల్లబోయిన సత్యనారాయణ. నేషనల్ హైవే వేసేటప్పుడు నా ఒరిజినల్ దాక్యుమెంట్లు తీసుకుని వెళ్లారు. ఇంతవరకు ఇవ్వలేదు ఇప్పించాలని కోరారు

# గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

అత్తిలి - నవంబర్ 10( ప్రభాత వార్త ):గీత కార్మికులను ప్రభుత్వము ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బివి ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .తణుకులోని అమరవీరుల భవనంలో కల్లుగీత కార్మిక సంఘం తణుకు డివిజన్ మహాసభ 15 మహాసభ గుబ్బల వీర రాఘవులు అధ్యక్షతన జరిగినది . ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప్ మాట్లాడుతూ స్వయంకృషితో కల్లుగీత కార్మికులు కల్లును గీసుకొని అమ్ముకొనుచున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు ఫెడరేషన్ కు ఇస్తామని చెప్పినా ఇవ్వలేదని అన్నారు .రాష్ట్రంలో లిక్కర్ వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టడం వల్ల గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. ప్రతి వీధిలో లిక్కర్ వ్యాపారము చేయుట వలన కల్లు అమ్ముడు కాక గీత కార్మికులు ప్రస్తుతం ఉంటున్నారన్నారు. గీత కార్మికులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .జిల్లా అధ్యక్షులు కామన మునిస్వామి మాట్లాడుతూ సమగ్రమైన చట్టం చేయాలని , కల్లును శీతల పానీయంగా ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు . ఈ మహాసభలో గీత కార్మికులు పెన్షన్ 2000 నుండి 5 వేలకు పెంచాలని ,సొసైటీకి 5 ఎకరాలు భూమిని చెట్లు పెంచుకొనుటకు ప్రభుత్వ భూములు ఇవ్వాలని, ప్రమాద శాతం వృత్తిలో వికలాంగులైన మరణించిన వారి కుటుంబాలకు పది లక్షల నుండి 15 లక్షల వరకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని తీర్మానాలను చేశారు. ఈ మహాసభలో గీత కార్మిక నాయకులు మామిడి చెట్ల నాగభూషణం, కట్టా వెంకటేశ్వరరావు, కడలి బాలాజీ కాసాని శ్రీనివాసు వీరవల్లి వెంకటేశ్వరరావు ,కంకటాల నాగేశ్వరరావు కడుపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# నేడు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

పెనుమంట్ర, నవంబర్-10, ప్రభాతవార్త: : ప్రయాణికులకు ఆర్టీసీ వారు అందిస్తున్న ప్రజా రవాణా సేవలు, కార్గో సేవలు, కార్గో డోర్ డెలివరీ గురించి మరియు విద్యార్థులకు రాయితీలు, శుభకార్యములకు విహారయాత్రలు, ప్రత్యేక బస్సులు, సిబ్బంది ప్రవర్తన, సూచనలు, ఫిర్యాదులు, అందించడానికి వీలుగా శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నరసాపురం డిపో మేనేజర్ ఎస్ సుబ్బన్న రెడ్డి శుక్రవారం తెలిపారు. ప్రయాణికులు, వినియోగదారులు 9959225486 అను నంబర్ కు కాల్ చేసి సమస్యలను తెలియజేయాలన్నారు.

# వేల్పూరు లో 2 వ రోజు బాబు ష్యూరిటీ కార్యక్రమం

అత్తిలి - నవంబర్ 10( ప్రభాత వార్త ):తణుకు మండలం వేల్పూరు గ్రామంలో 2వ రోజు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం తోపాటు రాబోయే తెలుగుదేశం,జనసేన ప్రభుత్వం అందించే పథకాలను తెలియజేశామన్నారు. ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత పడుతున్నటువంటి బాధలను తెలియజేస్తున్నారని అన్నారు. ఒకపక్క సంక్షేమ కార్యక్రమాలు అని చెబుతూ మరొక ప్రక్క నిలువుదోపిడి చేస్తున్నట్లు ప్రతి ఒక్కరు చెప్తున్నారని అన్నారు. మరల తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం రావాలని ప్రతి ఒక్కరు కూడా ఆకాంక్షిస్తున్నారని అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ నిధులతో నిర్వహించడాని తీవ్రంగా ఖండించారు. సచివాలయాల దగ్గర ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సిగ్గుచేటని అన్నారు. ఎందుకు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి మళ్ళీ కావాలి అని ప్రతి ఒక్కరు కూడా ప్రశ్నించుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం బాగుపడాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని



అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం రావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని ఆ దిశగా ప్రజలందరూ ఆలోచిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ రావు సప్పరపు నాగేశ్వరరావు, చల్లా సాంబశివరావు, వెంకటప్పయ్య, గుత్తుల రంగారావు, అవిడి శ్రీనివాస్, కురుటి శ్రీను, యమ్. నాగేశ్వరరావు, మీసాల రాము తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాపునాడు మండల పట్టణ ప్రజాప్రతినిధుల సమావేశం

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : స్థానిక శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం నందు పూర్వపు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కాపునాడు మండల మరియు పట్టణ ప్రతినిధిల సమావేశ శుక్రవారం ఉదయం నిర్వహించారు. కార్యక్రమంలో కాపు ప్రతినిధులు మాట్లాడుతూ ఇటీవల మృతి చెందిన వట్టి వెంకట పార్థసారథి చేసిన సేవలు చిరస్మరణీయంగా స్మరించుకుంటూ ఆయన మృతి పట్ల కాపు సోదరులు సంతాపం తెలియజేశారు.అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన జిల్లా కాపు సంఘ అధ్యక్షులు చిన్నమిల్లి వెంకటరాయుడు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కాపు సంఘంల అభివృద్ధి గురించి ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఆరేటి ప్రకాష్,జెట్టిగురునాథ రావు, ఆకుల రామకృష్ణ,మాక శ్రీనివాసరావు,రుద్ర వెంకట శివాజీ,పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివా,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అంబడి గాంధీ,కొల్లి సుబ్బారావు,అచ్యుత ఏసుబాబు,పెద్దిరెడ్డి నాగేశ్వరావు,నాయకులు పెద్దలు ఉక్కుర్తి వెంకటరావు,పుప్పాల మురళి,మైగాపుల మోహన్ రావు,మరియు కాపు సోదరులు పాల్గొన్నారు.





**చామకూరి పాలెం సీతారాంపురం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు పి రామరాజు జక్కం శ్రీమన్నారాయణ తదితరుల ప్రచారం భవిష్యత్తుకు బాబు గారంటే నినాదంతో ఇంటింటికి ప్రచారం ప్రభాతవార్త నర్సాపురం**


వార్త

**విలేకరులు కావలెను**

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్ కు సంప్రదించవలెను. వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం

ఫోన్: 94403 74577


# వివేకానంద పాఠశాలలో దీపావళి సంబరాలు



పెనుమంట్ర, నవంబర్-10, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వివేకానంద పాఠశాలలో దీపావళి వేడుకలు విద్యార్థుల కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. పిల్లలు దీపావళి రోజున మందులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దీపావళి పండుగను అందరూ ఆనందముగా జరుపుకోవాలని కోరారు. ఈ వేడుకలలో గుడిమెట్ల రామారెడ్డి, కొనాల శ్రీనివాసరెడ్డి, బి తులసి, విస్సప్రగడ సత్య హరి, రాజేశ్వరి, వి సుందరి, కె యస్వంత్ కుమార్, కె ప్రభాకర్ రావు, వి భ్రమ రాంబ, కె కరుణ, యు భారతి, జి మాధవి, కె విజయ తదితరులు పాల్గొన్నారు.

# 2 వ సచివాలయ పరిధిలో జగనే ఎందుకు కావాలి కార్యక్రమం




అత్తిలి - నవంబర్ 10( ప్రభాత వార్త ): అత్తిలి 2 వ సచివాలయ పరిధిలో జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మండల వైసీపీ నాయకులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందచేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి గా జగన్ తిరిగి రావాలని తెలియజేసారు. వైసీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ ,ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణి ప్రసాద్ , ఎంపీపీ మక్కా సూర్యనారాయణ ,అత్తిలి సర్పంచ్ గంట విజేత నాగరాజు , ఉపసర్పంచ్ మద్దాల శ్రీను , అత్తిలి మండల ప్రచార అధ్యక్షులు పెన్మత్స రామరాజు , అత్తిలి మండల సేవాదల్ అధ్యక్షులు కంకటాలా సతీష్ (రోశయ్య ), ఎంపీటీసీ రంభ సుజాత , బి సి సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు , మండల కన్వీనర్లు గారపాటి నాగరాజు , అత్తిలి మండల ఎంఎల్ ఓ విజయభాస్కరరెడ్డి , కాకర్ల విశాలాక్షి , దాసరి శ్రీనివాస్ , పెచ్చెట్టి రామకృష్ణ కోరుకొల్లు వెంకట్రావు , బొంతు దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవతా ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం

అత్తిలి -నవంబర్ 10( ప్రభాత వార్త ):అత్తిలి మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బల్లిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు , అత్తిలి ఎస్ వి ఎస్ ఎస్ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ,నైతిక విలువలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మానవతా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కెరీర్ గేడెన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ కోదూరి రాధా పుష్పావతి విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు ప్రిపేర్ కావడం, సమర్థవంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించడం, సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే ఎటువంటి నైతిక విలువలు పాటించాలి అనే అంశాలపై పలు సూచనలు చేశారు. ఉత్తమ సమాజ నిర్మాణమే మానవతా ధ్యేయమని అత్తిలి మానవతా చైర్మన్ ఆనాల ఆదినారాయణ రావు అన్నారు ఈ కార్యక్రమాలకు అత్తిలి మానవతా అధ్యక్షుడు బోడపాటి సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. బలిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తు బల్లిపాడు గ్రామ ప్రముఖులు మానవతా ప్రధాన కార్యదర్శి కొరిపల్లి హరి ,కన్వీనర్ తోట సుబ్బారావు, కోశాధికారి కె.వి.రామారావు, మానవతా సభ్యులు జీ వై వి రమణ,సంకు సతీష్, ఆకుల ఆంజనేయులు,అల్లబాని అప్పారావు, ముదునూరి బాలకృష్ణ రాజు, బడేటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ సిఐ కె వెంకటరావు ,డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణమూర్తి ,శర్మ అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ,విద్యార్థులకు మానవతా షీల్డ్ లు, మెరిట్ సర్టిఫికెట్స్ ,స్టడీ మెటీరియల్స్ అందించారు.

# మందు గుండు సామాను లు ఏర్పాట్లను పరిశీలించిన తాసిల్దార్ కృష్ణ జ్యోతి



చింతలపూడి ప్రభాతవార్త నవంబర్ 10: చింతలపూడి మండలం తహసిల్దార్ కృష్ణ జ్యోతి దీపావళి పండుగ సందర్భంగా నిర్వహించు మందు గుండు సామాన్ల విక్రయ దుకాణములను పరిశీలించి వ్యాపారం జరుగు సమయాలలో తీసుకొనవలసిన ముందస్తు చర్యలు మరియు జాగ్రత్తలు వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగినది

# త్వరలో టిడ్కో గృహాలు పంపిణీ....

భీమవరం నవంబర్ 10 ప్రభాతవార్త : పట్టణంలో ఇప్పటికే మొదటి విడతగా టిడ్కో లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ 2 వేల గృహాలను పంపిణీ చేశారు. మిగిలిన 6 వేల 368 మంది లబ్ధిదారులకు గృహాలను పంపిణీ చేయడానికి స్థానిక మున్సిపల్ కార్యాలయం కార్యాలయంలో శుక్రవారం టిడ్కో ఉన్నత అధికారులతో, కాంట్రాక్టు సంస్థ అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సుమారుగా రెండు గంటలపాటు సమీక్ష జరిపారు. గృహాలకు సంబంధించిన పనులు ఎంతవరకు జరిగాయి, పనులు జరిగిన గృహాలకు ఫినిషింగ్ వర్క్ ఎప్పుడు జరుగుతుంది అనేదానిపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడ్కో పథకంలో మొత్తం 8 వేల 368 లబ్ధిదారులు ఉన్నారని, మొదటి విడతగా 2వేల గృహాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందని అన్నారు. మిగిలిన వారికి ఈ నెల 25వ తేదీ నుండి మొదలుపెట్టి వచ్చే ఏడాది జనవరి నెలాఖరు నాటికి దఫ, ధఫాలుగా మొత్తం లబ్ధిదారులకు గృహాలను అప్పగిస్తామని అన్నారు. ఈనెల 25వ తేదీన 960 మందికి, డిసెంబర్ 10వ తేదీన 640 మందికి, డిసెంబర్ 30వ తేదీన 2 వేల 48 మందికి, వచ్చే ఏడాది జనవరి 15 న 1376 మందికి, జనవరి 31వ తేదీన 1344 మందికి ఈ గృహాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ గృహాలను నిర్మించే కాంట్రాక్టు సంస్థకు ఒక్క రూపాయి కూడా బకాయి లేదని స్పష్టం చేసారు. సంస్థ కావాలనే బకాయిలు ఉన్నట్లుగా అసత్య ప్రచారం చేసుకుంటూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తుందని అన్నారు. ఒక ప్రక్క అభివృద్ధి, మరో ప్రక్క సంక్షేమంతో భీమవరం నియోజకవర్గం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా ముందుకు వెళుతుందని అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించకూడదని, సకాలంలో పనులు పూర్తి చేసి ప్రభుత్వంలోనూ ,ప్రజల్లోనూ అధికారులు మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. టిడ్కో గృహాలలో నివసిస్తున్న ప్రజలు వాడిన నీటిని శుద్ధి చేసే ఎస్ టి పి ట్యాంక్ పనులు త్వరలోనే ముగుస్తాయని అన్నారు. ఈ గృహాల్లో నివసించే వారికి అన్ని



సదుపాయాలను ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ముఖ్యంగా త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం ఇప్పటికే కల్పించడం జరిగిందని ఈ గృహాల నిర్మాణం విషయంలో జాప్యం జరిగితే సహించేది లేదని కాంటాక్ట్ సంస్థ అధికారులకు గట్టి వార్నింగ్ కూడా ఇవ్వడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. 95 శాతం పూర్తయిన గృహాల నిర్మాణానికి సంబంధించి ఫినిషింగ్ వర్క్ ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఈ గృహాల విషయంలో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. త్వరలోనే అమృత పథకంలో నిర్మించిన మూడు మంచినీటి రిజర్వాయర్లు ప్రజా వినియోగం లోకి వస్తాయని అన్నారు. ప్రస్తుతం పట్నానికి ప్రతిరోజు ఒక కోటి లీటర్ల త్రాగు నీటిని పంపిణీ చేస్తున్నామని, త్వరలోనే దీని కెపాసిటీ పెంచి రెండు కోట్ల 70 లక్షల లీటర్ల త్రాగునీటిని ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. టిడ్కో గృహాలలో నివసించే లబ్ధిదారులు ఎంతో సంతోషంతో జీవనం సాగించే విధంగా అనేక చర్యలు తీసుకోవడం జరిగింది అని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, టిడ్కో ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వామి నాయుడు, కాంట్రాక్టు సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ చంద్రమౌళి, సైట్ ఇన్చార్జ్ గౌతమ్, పార్టీ నాయకులు తోట భోగయ్య , కోడే యుగంధర్, కొప్పర్తి వీర రాఘవులు, పేరిచర్ల సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు జగన్

టి. నర్సాపురం, నవంబరు-09, ప్రభాతవార్త: తండ్రికి తగ్గ తనయుడు జగన్ అని టి.నర్సాపురం జడ్పిటిసి సామంతపూడి సూరిబాబు అన్నారు. స్థానిక సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన మళ్లీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలోఆయన మాట్లాడారు. తాను ఏదైతే అన్నాడో ఏదైతే విన్నాడో ఏదైతే మాట ఇచ్చాడో వాటి అన్నింటినీ నెరవేసినటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నటువంటి ప్రభుత్వం మాది అని అన్నారు. మండలంలో వందలాది మందికి కాలనీ ఇల్లు ఇచ్చి పేదలను సంతృప్తి పరిచినటువంటి ప్రభుత్వ మాది అన్నారు. అందుకే మళ్ళీ జగన్ కి ఓటు వేయాలన్నారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ తుమ్మూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బియ్యం ప్రతి ఇంటికి తీసుకెళుతున్నటువంటి ఘనత ఈ ప్రభుత్వానిదే న్నారు. వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసింది ఈ ప్రభుత్వం అన్నారు. కొత్తగా



సచివాలయాలు ఏర్పాటు చేసింది ఈ ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వ పాలనలో కొత్త పోకడలు తీసుకొచ్చింది ఈ ప్రభుత్వం అన్నారు అందుకే మళ్ళీ ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు దేవరపల్లి ముత్తయ్య, వాసిరెడ్డి మధు, శ్రీను రాజు, తహసిల్దార్ ఎండిఓ, సెక్రటరీలు, వైయస్సార్ పార్టీ కార్యకర్తలు, మహిళలుపాల్గొన్నారు.

# గిరిజన మహిళ హత్య

పోలవరం ప్రభాత వార్త 10. సహజీవనం చేసిన వాడే కాలయముడై కాటికి పంపించిన దుర్ఘటన పోలవరం మండలంలో సంచలనం రేకేత్తించింది.దశాబ్ద కాలంగా తోడుగా,నమ్మకంగా ఉన్నా సహచరుడి చేతిలోనే విగత జీవిగా మారుతుందని తెలియదు. భార్య భర్తల బందం అన్ని బంధాలకంటే గొప్పది అని మన పెద్దలు చెప్తారు. ఎందుకంటే ఏ బంధమైనా కొంత కాలమే మనకు తోడుగా ఉంటుంది. కానీ చివరి వరకు ఒకరి ఒకరు తోడు ఉండేది భర్యాభర్తలే.. అయితే దాంపత్య జీవితంలో ఇమడలేక కొన్ని జంటలు విడిపోతున్నాయి. మరి కొందరు వివాహేతర సంబంధాలను ఏర్పరుచుకుని జీవితాలను నాశనం చేసుకోవడం కాదు ప్రాణాలను కూడా పోగుట్టుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు గతంలో కోకొల్లలు. అలాంటి ఘటనే తాజాగా ఏలూరు జిల్లా పోలవరం లో జరిగింది. వివరాలలోకి వెళ్తే.. ఏలూరు జిల్లా లోని పోలవరంలోని బాపూజీ కాలనిలో సంకురు బుజ్జమ్మ (35)అనే మహిళ నివాసం ఉంటుంది. కాగా వివాహిత అయిన బుజ్జమ్మ కొన్ని కారణాల చేత గత 15 సంవత్సరాలుగా భర్తకు దూరంగా ఉంటూ.. ఒంటరిగా నివసిస్తుంది.ఈ క్రమంలో షేక్ సుభాని అనే వ్యక్తి తో వివాహేతర సంబంధాన్ని గత పది సంవత్సరాలుగా కొనసాగిస్తున్నది. అయితే



ఏం జరిగిందో ఏమోగానీ.. మహిళ పైన షేక్ సుభాని విచక్షణారహితంగా కత్తితో దాడి చేసి హతమార్చాడు. అనంతరం నిందితుడు పోలీసు స్టేషన్ కి వెళ్లి లోంగిపోయాడు. అయితే హత్యకు గల కారణాలు తెలియలేదు.. గత కొంత కాలంగా ఇద్దరి మధ్య మనస్పర్థలు చోటు చేసుకున్నాయని.. ఆ మనస్పర్థల కారణంగానే నిందితుడు హత్య చేసి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. ఈ నిందితుడి అంగీకారం మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా ఈ కేసుకి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పిడుగుపాటు గుర్రై బల్లించిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

## చేసిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ

లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 10... లింగపాలెం మండలం తమ్ముంద్రువారి గూడెంలో పిడుగుపాటుకు గురై మరణించిన1 సోంగ మనిషా, మరియు 2సొంగ దేవమాత ఒక్కొక్కరికి 1500 రూపాయలు 25 కేజీలు బియ్యం ప్రచారి సరుకులు ఇవ్వటమైనది ట్రేసు స్వచ్ఛందసంస్థ చైర్మన్, భారతీయ జనతా పార్టీ చింతలపూడి నియోజకవర్గ కో కన్వీనర్ డిడ్ల ఆంజిలో గారు ఏలూరు స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు మార్గ నిశ్రీనివాసరావు గారు%హాఎఖీ% కోఆర్డినేటర్ తాటిపూడి అబ్రహం లింకన్ గారు లైన్స్ క్లబ్ ట్రెజరర్ పైడిపాటి శివకుమార్ గారు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఎస్ చక్రధర్ రావు గారు లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్ర



వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

గణపవరం ప్రభాతవార్త నవంబర్ 10: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడని గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు తెలియజేశారు వారు తెలిపిన వివరాలు ప్రకారం గణపవరం మండలం వరదరాజపురం గ్రామానికి చెందిన మన్నే వెంకట దుర్గారావు (18) పెంటపాడు గోయంక కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు ప్రతిరోజు తన ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ పై కాలేజీకి వెళ్లి వస్తూ ఉండేవాడు ప్రతిరోజు లాగునే గురువారం కాలేజీ అయినా అనంతరం పెంటపాడు నుండి వరదరాజపురం తన మోటార్ సైకిల్ పై వచ్చుచుండగా పిప్పర గ్రామము రాజ్ అండ్ రాజ్ కళ్యాణ మండపం వద్దకు వచ్చేసరికి ఎదురుగా యాక్టివా మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి అతివేగముగా వచ్చి మన్నే వెంకట దుర్గారావు నడుపుతున్న మోటార్ సైకిల్ ను గుద్దగా మోటార్ సైకిల్ నడుపుతున్న ఇద్దరు వ్యక్తులు రోడ్డు మీద పడిపోగా మన్నే వెంకట దుర్గారావు కి కాలు విరిగిపోయినట్లు అంతట ఇద్దరినీ తాడేపల్లిగూడెం చైతన్య హాస్పటల్ కు చికిత్స నిమిత్తం తీసుకుని వెళ్ళగా అచ్చట చికిత్స పొందుతూ మన్నే వెంకట దుర్గారావు కు తగిలిన బలమైన గాయముల వలన కోలుకోలేక శుక్రవారం ఉదయం 11 గంటలకు చనిపోయినట్లు మన్నె వెంకట దుర్గారావు తండ్రి అయిన మన్నే శ్రీను పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు ఇవ్వగా సదరు ఫిర్యాదిపై కేసు నమోదు చేయడమైనది ఎస్ ఐ వేముల వెంకటేశ్వరరావు కేసు దర్యాప్తు చేయుచున్నారు

# హెల్మెట్ వినియోగంపై అవగాహన

అత్తిలి - నవంబర్ 10( ప్రభాత వార్త ): తణుకు మహిళా కళాశాల వద్ద హెల్మెట్ వినియోగం పై ట్రాఫిక్ పోలీసులు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ ధరించని వారిని ట్రాఫిక్ పోలీసులు గుర్తించి ప్రమాద నివారణకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని కోరారు. ట్రాఫిక్ ఏస్ ఐ.సతీష్ ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# జిల్లేళ్లగూడెం రహదారి కి మోక్షం ఎప్పుడు?

## పాలకులు, అధికారులపై గిరిజనలు విమర్శలు



జీలుగుమిల్లి, నవంబర్-10, ప్రభాతవార్త: గిరిజన అభివృద్ధికి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రతి సంవత్సరం వేలాది కోట్లు ఖర్చు పెడుతున్న నేటికీ సరైన రహదారి లేని మండలంలోని జిల్లేళ్లగూడెం దుస్థితి ఇది. ప్రభుత్వాలు మారుతున్న తమ రహదారి మాత్రం బాగుపడటం లేదని గిరిజనులు విమర్శిస్తున్నారు.

**గ్రామానికి రహదారి ఒక్కటే మార్గం:**

కామయ్యపాలెం నుండి జిల్లేళ్లగూడెం చేరుకోవాలంటే నాలుగు కిలోమీటర్లు దూరం ఉంది. మారుమూల గ్రామమైన జిల్లేళ్లగూడెం గిరిజనులు బయటకు రావాలన్న వెళ్లాలన్న ఈ మార్గం ఒక్కటే దిక్కు. పైగా ఈ దారిలో ఏదైనా వాహనం వెళ్లాలన్న మళ్లీ తిరిగి రావాలన్నా సవాలుగా మారిపోతుంది. ఎందుకంటే ఒక వాహనమే వెళ్లగల ఇరుకైన రహదారి, మరో ప్రక్కదారి పొదవున రెండు వైపులా స్ట్రెంచ్ ఉండటంతో రెండు వాహనాలు ఎదురైతే తప్పించుకుని వెళ్లాలంటే ఏదో ఒక వాహనం కాళీ ప్రదేశం దొరికేవరకు వెనక్కి వెళ్లాల్సిందే! లేదంటే ఏదో ఒక వాహనం ప్రమాదానికి గురి కావలసి వస్తుంది. ఇలాంటి ప్రమాదాలు ఇప్పటికే అనేక సార్లు జరిగాయని గిరిజనులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే రహదారి అంతా లేచి పోయిన రాళ్లు, గోతులతో ఆటో, ద్విచక్ర వాహనాల్లో గ్రామం వెళ్లాలంటే గిరిజనులకు ఒళు ్ళ హునం అయి అయిపోతుందని గిరిజనులు ఆ సహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఎన్నాళ్ళు ఎన్నేళ్లు ఈ బాధలు ఎదుర్కోవాలని గిరిజనులు తమకు తాను ప్రశ్నించుకుంటున్నారు.

**జల్లేరు రిజర్వాయర్ సాకు:**

భవిష్యత్తులో నిర్మించబోయే చింతలపూడి ఎత్తిపోతల పథకం జల్లేరు రిజర్వాయర్ ముంపు లో ఈ గ్రామం ఉండడంతో అధికారులు రహదారి నిర్మాణం గాలికి వదిలేసారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇంకా మొదలు పెట్టని ఈ రిజర్వాయర్ నిర్మాణంం కోసం ఏళ్ల తరబడి రహదారిని పట్టించుకోక పోవడం దారుణమని గిరిజనుల ఆవేదన వ్యక్తం చేస్తున్నార్ను.

**ఎన్ని సార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదు:**

తమ గ్రామానికి రహదారి వేయాలని ప్రజా ప్రతినిధులకు అధికారులకు గత 20 ఏళ్లుగా వినతి పత్రాలు ఎన్నిసార్లు ఇచ్చిన ఫలితం లేదని గిరిజనులు విమర్శిస్తున్నారు. ఎన్నికల్లో తమ ఓట్లు కావాలి కానీ, గ్రామానికి రహదారి నిర్మాణం మాత్రం పట్టించు కోక పోవడం అన్యాయమని గిరిజనులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు .తమ సమస్యను అర్థం చేసుకొని గ్రామానికి రహదారి నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.

## సీఎం జగన్ ప్రజలతోనే పొత్తు రాష్ట్ర ప్రభుత్వ

### చీఫ్ విప్ ముదునూరి



మొగల్తూరు నవంబర్ 10 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలతోనే పొత్తు అనే కార్యక్రమాన్ని మొగల్తూరు మండలం కాళీపట్నం ఈస్ట్ గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ నరసాపురం శాసనసభ్యుడు ముదునూరి ప్రసాద్ రాజ్ వైఎస్సార్కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశీర్వాధంతో ముందుకెళ్తున్నామని ఆంధ్రప్రదేశ్ కి జగనే మళ్ళీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలిని ప్రతీ గడపకు వెళ్లి వివరిస్తున్నాంఅన్నారు అలగే కుల,మత,ప్రాంత,వర్గ,పార్టీ తారతమ్యం లేకుండా అర్హులైన వారికి సంక్షేమ కార్యక్రమాలు క్రమం తప్పకుండా అందాలంటే అంధ్రప్రదేశ్ కి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనే కావాలి గ్రామంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఎంత మొత్తం ఖర్చు చేశామో సచివాలయాల వద్ద ప్రదర్శన బోర్డ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ సర్పంచ్ లు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎంపిటిసిలు వార్డు మెంబర్లు వైఎస్సార్ నాయకులు కార్యకర్తలు అబిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాచీన సాహిత్యం మరియు ఆధునిక సాహిత్యం పై వర్క్ షాప్ నిర్వహణ



చింతలపూడి నవంబర్ 10: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి తె లుగు శాఖ ఆధ్వర్యంలో ది. శుక్రవారం ప్రాచీన సాహిత్యము మరియు ఆధునిక సాహిత్యపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తిరువూరు నుండి డా. వై విజయానందరాజు తెలుగు ఉ పన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నారాయణపురం డా. కె. రవి తెలుగు ఉపన్యాసకులు వీరిని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉ ంటాము పాటలు నృత్యాలు అలాగే వర్క్ షాప్ ఇవన్నీ కూడా విద్యార్థులను ఉద్దేశించి ,మంచి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు జ్ఞానోదయం కలుగుతుంద ని వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ న్ జె కె నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషను బ్రతికించుకోవాలంటే మనమంతా కూడా తెలుగు పదాలు ఎక్కువగా వాడాలని వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి డాక్టర్ వై. విజయానంద రాజు మాట్లాడుతూ మతపరమైన మరియు శాస్త్రీయ పత్రాలు, కథలు, కవిత్వం మరియు నాటకాలు, రాజ శాసనాలు మరియు ప్రకటనలు మరియు రాతి, మట్టి పలకలు, పాపిరి, తాటి ఆకులు మరియు లోహంతో సహా వివిధ మాధ్యమాలలో రికార్డ్ చేయబడిన ఇతర రకాల రచనలు ఉన్నాయి అని వివరించారు. డా. కొండా రవి మాట్లాడుతూ ఆధునిక సాహిత్యంలో ఉన్న కవి రామ్మూర్తి పంతులు దగ్గర నుంచి శ్రీ శ్రీ వరకూ కవిత రూపంలోనూ, కథల రూపంలోనూ కావ్య రూపంలో ఉన్న విషయాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధిపతి డా. జి శ్రీనివాస్, తెలుగు అధ్యాపకురాలు డా. బి సరస్వతి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించండి

## - వ్యవసాయ అధికారి శివశంకర్





చాట్రాయి, నవంబర్10 , ప్రభాతవార్త : రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారిస్తే ఆరోగ్యవంతులుగా జీవించేందుకు అవకాశాలు ఉ ంటాయని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన కూరగాయలు ఇతర పంటలను ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రదర్శనతో పాటు అమ్మకాలు కూడా జరుగుతున్నట్లు ఆయన చెప్పారు.రైతులు రసాయనక ఎరువులు, పురుగు మందులు మరియు కలుపు మందులు అధిక ఎరువులను తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తే మేలని చెప్పారు.అంతే కాకుండా మట్టి గడ్డలు మెత్తగా అవటంవల్ల నేలకు ఆక్సిజన్ అందడం ద్వారా చాలా స్వభావము మారుతుందని చెప్పారు. రైతులు పచ్చిరొట్టెరువులపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జీలుగ, జనుము, పిల్లి పెసర ద్వారా నేలకు సేంద్రియ పదార్థం అందటమే కాకుండా పంట బాగా దిగుబడి వచ్చేందుకు అవకాశం ఉందని చెప్పారు. నత్రజని,బాస్వరం పొటాషియం అంది భూములో మొక్కలు ఏపుగా ఎదుగుదలకు దోహదపడతాయన్నారు. రైతులు ముఖ్యంగా కాంప్లెక్స్ ఎరువులను వాడకూడదని దీనివల్ల భూమి స్వభావం మారి వాన పాములు చనిపోతాయని భూమిలోని సహజత్వాన్ని హరింప చేస్తాయని చెప్పారు. రైతులు కచ్చితంగా సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం వల్ల జరిగే మేలును గుర్తించాలని కోరారు. రసాయనికి ఎరువులు ఆరోగ్యాన్ని దెబ్బ చేస్తాయని దేశవాళీ ఆవుల పేడ,మూత్రంతో పండించిన పంట మేలు చేస్తుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం పై మండలంలో విస్తృత ప్రచారం జరుగుతోందని రైతులు గమనించి అటువైపు దృష్టి మళ్లించాలని కోరారు. వ్యవసాయ పద్ధతుల్లో ఏమైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతు భరోసా కేంద్రాల్లో తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరై

### ఉత్తీర్ణత సాధించాలి : కలెక్టర్



ప్రభాతవార్త-ఏలూరు : కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్షిప్) పరీక్షకు ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు ఎక్కువ మంది హాజరై ,ఉ త్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం ఎన్ఎంఎంఎస్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా హాజరుకానున్న 8వ తరగతి విద్యార్థుల కోసం ఉచితంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు తమ విద్యను పేదరికం కారణంగా మధ్యలోనే నిలిపివేస్తున్నారని అన్నారు. అటువంటి ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు తమ విద్యను కొనసాగించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంఎంఎన్ మెరిట్ ఎగ్జామ్ ఏటా నిర్వహిస్తోందన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఏడాదికి 12,000 రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు 48 వేల రూపాయలను మెరిట్ స్కాలర్షిప్ గా కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ మెరిట్ స్కాలర్షిప్ తో ప్రతిభ కలిగిన గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు ఇంటర్మీడియట్ వరకు చదువును కొనసాగించవచ్చునని చెప్పారు. ఎన్ఎంఎంఎస్ పరీక్ష ప్రయోజనాలను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించి పిల్లలను ప్రోత్సహించాలన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు హాజరై ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు తర్ఫీదు ఇవ్వాలన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా అందించడానికి ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ తయారు చేసిన డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ రీ-ఆర్గనైజ్డ్ టీచర్స్ యూనియన్ సేవలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు జడ్పీ హై స్కూలు ప్రధానోపాధ్యాయులు, డెమొక్రటిక్ రీ-ఆర్గనైజ్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, సేవాదళ్ నాయకులు యువి.సత్యనారాయణ, నేరుసు శ్రీను, ఎస్ శ్రీనివాస్, జీ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



వీరవాసరం, ప్రభాతవార్త, నవంబర్ 10: ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక టీటీడీ కల్యాణ మండపం వద్ద జరిగింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామానికి చెందిన కాజా శ్రీనివాసరావు(52) శుక్రవారం ఉదయం వీరవాసరం నుండి తిల్లపూడి వైపు వెళుతుండగా నరసాపురం నుండి భీమవరం వైపు వస్తున్న ఆర్టిసి బస్సు ఢీకొన్నది. ఈ సంఘటనలో శ్రీనివాసరావు బస్సు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని మేనల్లుడు రావూరి కాశీ విశ్వనాథం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై పి రమేష్ తెలిపారు. భీమవరం సిఐ వై సత్య కిషోర్ సంఘటనా స్థలాన్ని సందర్శించి కేసును దర్యాప్తు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించండి : కలెక్టర్ వెంకటేష్

### -డిసెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్



ప్రభాతవార్త-ఏలూరు : ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు ఉండాలని లక్ష్యంతో వాటర్ జాబితా తయారీలో అందరూ భాగస్వాములు కావాలని గుర్తింపు పొందిన పార్టీ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కోరారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ గుర్తింపుపొందిన పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా ప్రక్రియ, ఓటింగ్ యంత్ర పరిశీలన తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఓటరు జాబితాను పకడ్బందీగా పారదర్శకంగా రూపొందించడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నామని ఓటరు జాబితాలో చేర్పులు ,మార్పులు కోసం డిసెంబర్ 9వ వరకు సమయం ఉన్నందున ఈ నెల రోజుల్లో అర్హులైన వారందరూ ఓటర్ గా జాబితాలో నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించి ఆన్లైన్లో పెట్టడంతో పాటు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారికి అందజేయడం జరిగిందని, వీటిలో లోటుపాట్లు ఉంటే తన దృష్టికి తీసుకొని రావచ్చని అన్నారు. ఎక్కడైనా బిఎల్వోలు డిసెంబర్ 2,3 ,తేదీలలో పోలింగ్ పరిధిలో బి. ఎల్ వోల సమక్షంలో ఓటరు నమోదు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ క్యాంపెన్ ను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి వివిధ పార్టీవారు, ప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలన్నారు ఎక్కడైనా బి ఎల్ వో లు హాజరు కాకపోతే తక్షణమే తమ దృష్టికి మెసేజ్ తో తెలియపరచవచ్చని, అలాగే సంబంధిత అధికారులకు కూడా తెలియజేయవచ్చన్నారు. గ్రామాల్లో టామ్ టామ్ వేయించి ప్రచారం నిర్వహించాలని అన్నారు. జనవరి 5వ తేదీన ఓటర తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. వీటిని రాజకీయ పార్టీల వారు ఓటర్ జాబితాన్ని పరిశీలించవలసి అవసరం ఉందని అన్నారు. జిల్లాలో ముసాయిదా ఓటరు జాబితా విడుదల నాటికి 15 లక్షల 88 వేల 622 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 4,5 తేదీన నిర్వహించిన స్పెషల్ క్యాంపెన్లో ఫారం- 6 కింద 7179, ఫారం- 7 కింద 16 71, ఫారం-8 కింద 2943 మొత్తం 11793 దరఖాస్తులు అందాయన్నారు. వీటిని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఓటింగ్ యంత్రాల తనిఖీ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలతో పూర్తి చేయడం జరిగిందని, అదేవిధంగా గుర్తింపు రాజకీయ పార్టీలు సమక్షంలో మార్క్ ఫోల్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ జాబితా సవరణ ప్రక్రియపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ ప్రారంభం నుండి వారం వారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి పారదర్శకంగా వాటర్ జాబితా రూపకల్పనకు జిల్లా యంత్రాంగం కృషిని అభినందించారు. సమావేశంలో డిఆర్వో యం.వెంకటేశ్వర్లు, నెరుసు నెలరాజు (భారతీయ జనతాపార్టీ ), సిర్రా భారత్ రావు (బిఎస్పీ), పి.ఆదిశేషు (సిపిఎం), ఎస్.బాబూ ప్రసాద్ (ఐఎన్ సి), ఆర్.సత్యనారాయణ (ఎఎంపి), పల్లి ప్రసాద్ (టిడిపి), కెఎస్.సాంబ (వైఎసల్ఆర్ సిపి) కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# పంగిడిగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెం గ్రామంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీజెండాను ఆవిష్కరించారు. రాష్ట్రానికి సీఎం జగన్ పాలన ఎందుకు కావాలనే దానిపై ప్రచారం నిర్వహించారు. మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారథి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలపై రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలి



పెనుమంట్ర, నవంబర్-10, ప్రభాతవార్త: అంగన్వాడి సమస్యలపై ఈనెల 17వ తేదీన తాసిల్దార్ కార్యాలయం వద్ద , 18వ తేదీన ప్రాజెక్టు కార్యాలయం వద్ద జరిగే రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కళ్యాణి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మార్టేరు గౌరీ శంకర్ దేవాంగ యువజన సంక్షేమ సంఘం కళ్యాణ మండపంలో ప్రాజెక్ట్ స్థాయి అంగన్వాడి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి అంగన్వాడి జిల్లా సహాయ కార్యదర్శి పి తులసి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వలె రాష్ట్రంలో అంగన్వాడి కార్యకర్తలకు రూ.1000/- రూపాయల అదనంగా ఇస్తామని హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐసిడియస్ కు నిధులు మంజూరు చేసి బలోపేతం చేయాలని కోరారు. మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని అన్నారు . సుప్రీంకోర్టు తీర్పు మేరకు కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తూ, పెన్షన్లు అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా జరిగే రిలే నిరాహారదీక్షలో ప్రభుత్వం కళ్ళు తెరిచి సమస్యలు పరిష్కారం చేయకుంటే డిసెంబర్ నెలలో జరిగే సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాజా రామ్మోహన్ రాయ్ , కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు కూసంపూడి సుబ్బరాజు, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకౌంటింగ్ డే



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం సీఎస్ టీఎస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అకౌంటింగ్ డే జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చార్టర్డ్ అకౌంటెంట్లు వందనపు రవికిరణ్, దాకారపు కృష్ణ, జి.వీరేంద్రకుమార్లు విద్యార్థులకు అకౌంటింగ్ గురించి వివరించారు. జి.వీరేంద్రకుమార్ బీకామ్ కంప్యూటర్ ల్యాబ్కు నాలుగు ఫ్యాన్లు బహూకరించారు. చార్టర్డ్ అకౌంటెంట్ కోటేశ్వరరావు, బీకామ్ డిపార్ట్మెంట్ ఇన్ఛార్జ్ డాక్టర్ కే.ఉత్తమ సాగర్, వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, సీహెచ్.రమాదేవి, కేవీవీ.శిరీష, పీఎస్.రావు తదితరులు ప్రసంగించారు.

## పిడుగుపాటు గురైన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసిన

### ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 10... లింగపాలెం మండలం తమ్ముంద్రువారి గూడెంలో పిడుగుపాటుకు గురై మరణించిన1 సోంగ మనిషా, మరియు 2సొంగ దేవమాత ఒక్కొక్కరికి 1500 రూపాయలు 25 కేజీలు బియ్యం ప్రచారి సరుకులు ఇవ్వటమైనది ట్రేసు స్వచ్ఛందసంస్థ చైర్మన్, భారతీయ జనతా పార్టీ చింతలపూడి నియోజకవర్గ కో కన్వీనర్ డిద్ల ఆంజిలో గారు ఏలూరు స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు మార్గ నిశ్రీనివాసరావు గారు%వాఎఐఖీ% కోఆర్డినేటర్ తాటిపూడి అబ్రహం లింకన్ గారు లైన్స్ క్లబ్ ట్రెజరర్ పైడిపాటి శివకుమార్ గారు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఎస్ చక్రధర్ రావు గారు లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## రాజాన సత్యనారాయణకు అభినందనలు



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం శ్రీనూకాలమ్మ వారి ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు)ను ఇటీవల తాడేపల్లిగూడెంకు చెందిన సిరిమువ్వ సోషల్ సర్వీస్, ఆర్ట్స్ అసోసియేషన్ పొట్టిశ్రీరాములు వేదిక ద్వారా రాజాన పండును ఆధ్యాత్మిక సేవా రత్న పురస్కారం లభించింది. శుక్రవారం నూకాలమ్మ ఆలయంలో వీరంపాలెం శ్రీబాలాత్రిపుర సుందరి దేవీ పీఠం ఆధ్యాత్మిక సేవా ప్రతినిధి ఈమని శశికుమార్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు గరిమెళ్ళ వెంకటరమణ వాస్త్రి ప్రతినిధుల ద్వారా ఆదిపూర్వక అభినందన సత్కారం అందుకున్నారు. రాజాన పండు ఆధ్యాత్మిక సేవలను ప్రస్తుతిస్తూ ఈమని శశికుమార్, కేఎల్ఎన్.ధనకుమార్, తిప్పాభట్ల రామకృష్ణ, రొంగల నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. రాజాన పండును శ్రీనూకాలమ్మ వారి కమిటి సభ్యులు నూకాంబిక సేవా బృందం వెలమ సంక్షేమ సంఘం, భక్తులు దుశ్శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించినట్లు ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలిపారు.

## పుట్లగట్లగూడెంలో 15 లీటర్ల నాటుసారా స్వాధీనం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెం గ్రామంలో 15 లీటర్లు సారా విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నట్టు లక్కవరం పోలీసులు శుక్రవారం తెలిపారు. నిందితులను రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.

## ప్రతి ఒక్క గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది : జెడ్పీ చైర్మన్



**ప్రభాతవార్త-ఏలూరు :** ఏలూరు జిల్లా పెదపాడు మండలం కొక్కిరపాడు రైతు భరోసా కేంద్రం వద్ద 2023 ఖరీఫ్ సీజన్లో జిల్లాలో మొట్ట మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పి చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పండిన ప్రతి ఒక్క గింజ ప్రభుత్వం కొనుగోలు జరిపేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటోందన్నారు. ధాన్యం కొనుగోలుకు సరిపడా గొను సంచులు సరఫరా చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం విక్రయాలకు సహకరించాలని రైతులను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ల సతీష్ చౌదరి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, తాసిల్దార్ విజయ్ కుమార్ రాజు,సర్పంచ్ మరీధు రెడ్డియ్య, వ్యవసాయ శాఖ ఏడీ సుబ్బారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రదీప్ కుమార్, సివిల్ సప్లై టెక్నికల్ అసిస్టెంట్ షేక్ సల్మా తదితరులు పాల్గొన్నారు.

# లేగ దూడల ప్రదర్శన

ఆగిరిపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త. : మండల పరిధిలోని కొమ్మూరులో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లెగ దూడ అందాల ప్రదర్శన పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు కృత్రిమ ధారణ లేగ దూడల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటికి అందించాల్సిన పోషక ఆహారంపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. దూడ అందాల పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానంలో నిలిచిన రైతులకు బహుమతులు అందజేశారు.

## నవడూరు సంఘటనపై సమగ్ర విచారణ జరపాలి



వీరవాసరం, ప్రభాతవార్త, నవంబర్ 10: మండలంలోని నవుడూరు గ్రామ మహిళా సర్పంచ్ పై కుల దూషణ చేసిన వారిపై చర్యలు తీసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. నవుడూరు గ్రామంలో శుక్రవారం కెవిపిఎస్ నాయకులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ నేటి సమాజంలో దళిత మహిళా సర్పంచ్ పై కులదోషణకు పాల్పడటమే కాకుండా అసభ్య పదజాలంతో దూషించడం దారుణం అన్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ నల్లమిల్లి వేణుక స్పందనలో ఫిర్యాదు చేసిన సంబంధిత పోలీస్ అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. అంతేకాకుండా మండలానికి చెందిన ఎస్సీ నాయకులు సర్పంచ్ కు బాసటగా నిలవకుండా ఉపసర్పంచ్ బొట్టా మునీంద్ర కుమార్ కు మద్దతుగా మాట్లాడటం దారుణం అన్నారు. మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ కెవిపిఎస్ నాయకులంతా న్యాయం వైపు నిలబడతామని ఈ విషయంపై కలెక్టర్ వెంటనే విచారణ చేపట్టాలని గ్రామ పంచాయతీ బోర్డు సభ్యులకు మీటింగ్ నిర్వహించి ఈ విషయంపై పూర్తిస్థాయి విచారణ చేయాలన్నారు. లేకుంటే అన్ని సంఘాలతో కలిసి కె వి పి ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీలు చేసి పోరాటాలు చేస్తామన్నారు. ముందుగా గ్రామ సర్పంచ్ నల్లమిల్లి వేణుక గ్రామ ఉప సర్పంచ్ తనతో ప్రవర్తించిన తీరు తదితర విషయాల గురించి వివరించారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే క్రాంతి బాబు, గరగపర్రు ఉద్యమ నాయకులు సిరింగుల వెంకటరత్నం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్, కోరం ముసలయ్య, గొట్టుముక్కల ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని తాడువాయి వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు డ్రైవర్తో సహా మృతి చెందిన సంఘటన జరిగింది. రాజమహేంద్రవరం నుంచి ఒక కారును రికవరీ వ్యానులో బొమ్మత్తుల సంజీవరావు (24), వల్లూరి రాజు (డ్రైవర్ 28), నున్నా శ్రీమన్నారాయణ (27) తీసుకెళ్తుండగా అశ్వారావుపేట నుంచి జంగారెడ్డిగూడెం వైపు వస్తున్న ఒక లారీ అతివేగంగా, అజాగ్రత్తగా నడపటంతో రికవరీ వ్యాన్లోని ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. సంజీవరావు, శ్రీమన్నారాయణలు మృతి చెందగా, డ్రైవర్ రాజును స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. బొమ్మత్తుల సుదర్శనరావు ఫిర్యాదు మేరకు జంగారెడ్డిగూడెం ఎస్సై మల్లిఖార్జునరెడ్డి కేసు నమోదు చేశారు. సీఐ రాజేష& దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాలకు శవ పరీక్షలు నిర్వహించి, వాటిని వారి బంధువులకు అప్పగించారు. మృతుల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

# పర్యావరణహిత పండుగ ఉత్పత్తులు..



**మన సంస్కృతిలో భాగమైన పూజలు, పండగలు పర్యావరణహితంగా జరిగితే? అంతకుమించి పండగ పరమార్థం ఇంకేముంటుంది? గోమయం, పూల వ్యర్థాలు వంటివాటిని వాడి పర్యావరణహిత పండగ ఉత్పత్తులు తయారుచేస్తూ శభాష్ అనిపించుకుంటున్నారీ మహిళలు.**

**పూల వ్యర్థాలతో...** పర్యావరణాన్ని రక్షించటంతో పాటు.. మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో పూల వ్యర్థాలతో పండగ ఉత్పత్తులు తయారీ మొదలుపెట్టారు



ఢిల్లీకి చెందిన పూనమ్.. నదులను దేవతలుగా పూజించే క్రమంలో పూలను నీటిలో వదులుతుంటాం. నదులను గౌర వించడం మంచి సంప్రదాయమే అయినా పూలవ్యర్థాలు నదుల్లో పెద్దమొత్తంలో పేరుకుని నీటిని కలుషితం చేస్తున్నాయి. అలా కాకుండా వాటితో ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చు అంటున్నారు పూనమ్. ఢిల్లీలోని వివిధ దేవాలయాల నుంచి వాడిన పూలను సేకరించి ఫ్లవర్ సైక్లింగ్ పద్ధతి ద్వారా శుభ్రం చేస్తున్నారు. తర్వాత రసాయనాలు వాడకుండా ఆర్గానిక్ ధూపం, ఎయిర్ ఫ్రెషనర్స్, డెకరేటివ్ ఐటమ్స్ వంటివి తయారుచేస్తారు. ఇవన్నీ మహిళలే తయారు చేస్తారు. మనం చేసే చిన్న చిన్న ప్రయత్నాలే పర్యావరణానికి మలే చేస్తాయంటారు పూనమ్.

**గోబర్ దియా వెలుగులు..** గ్రామీణ మహిళలకి ఆవుపేడతో పిడకలు చేయడం కొత్తేం కాదు. మరో అడుగు ముందుకేసి వాటితో దివ్వెలు తయారు చేసి ఉపాధి పొందే మార్గం చూపించారు ఉత్తర్ ప్రదేశ్‌కి చెందిన ఐఎఎస్ అధికారిణి దుర్గాశక్తి నాగ్‌పాల్.. గ్రామీణ మహిళల జీవితాల్లో నిజమైన పండగ సంతోషాలు నింపాలనుకున్నారు దుర్గాశక్తి. ఇందుకోసం 'గోబర్ దియా' ఆలోచన చేశారామె. అజీవిక మిషన్ ప్రారంభించి.. ప్లాస్టిక్, ఎలక్ట్రికల్ దీపాలకు ప్రత్యామ్నాయంగా ఆవుపేడతో చేసిన గోబర్ దియాల తయారీలో మహిళలకు శిక్షణ ఇప్పించారు. ఇందులో భాగంగా స్థానిక మహిళలు ఆవు, గేదె పేడను సేకరించి వాటిని పిడకలుగా మార్చి ఎండబెడతారు. వాటిని పొడిచేసి, బంకమట్టితో కలిపి మెషిన్ సాయంతో చిన్న దీపాలుగా తయారు చేసి వాటిని విక్రయిస్తున్నారు. అన్నట్టు దీపాలని ఉపయోగించిన తర్వాత చివరికి బూడిద మాత్రమే వ్యర్థంగా మిగులుతుంది. దీన్ని కూడా పంటలకు, మొక్కలకు చక్కని ఎరువుగా వాడుకుంటున్నారు. ఆదాయం.. ఆరోగ్యం రెండూ సొంతం అని స్థానిక మహిళలు అంటుంటే ఈ ఉద్పత్తుల అమ్మకాల ద్వారా ఆడవాళ్లు స్వయం ఉపాధి బాట పడుతున్నారని అంటున్నారు దుర్గాశక్తి.



**గంగానది కోసం..** గంగా నది మన కెంత పవిత్రమైనదో తెలిసిందే కాదా! కానీ కళ్లముందే ఈ నది కలుషితం కావడం చూసి తట్టుకోలేక పోయారు స్నేహ ధనూక, రక్షిత జాన్‌జిరేలు. వీళ్లు శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యార్థినులు. పండగలప్పుడు, వేడుకలప్పుడు.. వాడిన పూలను ట్రక్కులతో తీసుకు వచ్చి నదిలో కలపడాన్ని కళ్లారా చూసిన వీరు దీనికి పరిష్కారంగా ఏమైనా చేయాలనుకున్నారు. కనెక్టింగ్ డ్రీమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పూలతో ధూప్ స్టిక్స్, కోన్స్ తయారీ ప్రారంభించారు. వాటిని ఇన్‌స్టాలో 'ఎసెంట్' పేరుతో విక్రయానికి ఉంచారు. 'మన భక్తి ఎప్పుడూ పర్యావరణాన్ని కలుషితం చేసేవిధంగా ఉండకూడదు' అంటారు వీరు.



**ప్లాస్టిక్ వద్దని..** మన జీవనశైలి నుంచి ప్లాస్టిక్‌ని దూరం పెడదాం అన్న నినాదంతో మొదలుపెట్టి.. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాలు అందిస్తున్నారు శ్రీరామ్‌సమృద్ధి సంస్థ ప్రతినిధులు శైలజ, రాధికలు.. నేనే పుట్టి, పెరిగింది విజయవాడ. మా అమ్మమ్మ కాశీభట్ల సుబ్బమ్మ జీవనశైలి నన్ను బాగా ప్రభావితం చేసింది. ఏ వస్తువైనా సరే పదిరకాలుగా ఉపయోగించే వారామె. అలాగే మా ఇంట్లో ప్లాస్టిక్ వినియోగం చాలా తక్కువ. దానికి దులుగా ప్రత్యామ్నాయాల కోసం అన్వేషిస్తున్న క్రమంలోనే శ్రీరామ్ సమృద్ధి ఆలోచన వచ్చింది. మన జీవనశైలిలో ఉపయోగించే ఎన్నో వస్తువులని పర్యావరణహితంగా తయారుచేయడం మొదలు పెట్టాం. ప్రస్తుతం వట్టిపోయిన గోవులని సంరక్షించాలనే లక్ష్యంతో.. ఆధారిత ఉత్పత్తులను తయారు చేస్తున్నాం. అంటున్నారు శైలజ.



గోమయంతో తయారుచేసిన దీపాలని రెండు సార్లు ఉపయోగించు కోవచ్చు. ఈ దీపాలు వాతావరణాన్ని శుద్ధి చేస్తాయి. కేవలం దీపాలే కాదు పంచగవ్యతో సాంబ్రాణీ, అగరవత్తులు, సబ్బులు కూడా చేస్తున్నాం. ఆన్‌లైన్లో శ్రీరామ్ సమృద్ధి పేరుతో ఈ ఉత్పత్తులను విక్రయిస్తు న్నాం. పెద్దవాళ్లు కూడా పిల్లలకు పర్యావరణహిత ఉత్పత్తుల గురించి అవగాహన కలిగిస్తే మంచిది. ఇవన్నీ మహిళల ఆధ్వర్యంలోనే చేయిస్తున్నాం అంటున్నారు రాధిక. ❑

# దీపావళికి డ్రై ఫ్రూట్స్‌ని గిఫ్ట్‌గా..



**ఇటీవల కాలంలో ఇతరులకు గిఫ్ట్ ఇవ్వడంలో ట్రెండ్ మారిందనే చెప్పాలి.** చాలా విభిన్నంగా ఇవ్వాలనే చూస్తున్నారు. అందులోనూ ఆరోగ్య దృష్ట్యా మంచివి ఖరీదైన వాటిని ఇచ్చేందుకు చూస్తుంటారు కొందరూ. ఇటీవల పండుగకి స్వీట్స్ బదులు ఆరోగ్యానికి ఎంతో మంచివైన డ్రైఫ్రూట్ వంటివి గిఫ్ట్‌గా ఇచ్చే ట్రెండ్ బాగా వచ్చింది. ఈసారి దీపావళి పండుగకి డ్రై ఫ్రైట్స్ ని గిఫ్ట్‌గా ఇవ్వాలనుకుంటే కచ్చితంగా ఇవి గుర్తుంచుకోండి. డ్రైఫ్రూట్స్ ను కొనేటప్పుడు కచ్చితంగా ఇవి గమనించాలి..

- నట్స్ రంగు ఎలా ఉందో చూడాలి. సహజంగా ఉండాల్సిన దానికంటే మరింత ముదురు రంగులో ఉంటే అవి పాడైనట్టు, రుచిగా కూఐడా ఉండవు. కాబట్టి తీసుకోకూడదు. చాలా షాపులు తినడానికి శాంపిల్స్ ఇవ్వవు. ఇలాంటప్పుడు ఆ డ్రైఫ్రూట్స్ ను తక్కువ పరిమాణంలో కొనుక్కుని పరిశీలించాలి.
- నట్స్ ని వాసన చూడాలి. ఘాటైన వాసన వస్తే అవి చాలా పాతవి. వీటికి కొద్దిగా తేమ తగిలితే వెంటనే బూజు పట్టి త్వరగా పాడవుతాయి. ఇవి తినడం ఆరోగ్యానికి మంచిది కాదు నట్స్ ప్యాకెట్ మీద ఎఫ్ఎస్ఎస్ఏఐ ముద్ర, నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో చూడాలి. ఎప్పుడు ప్యాకింగ్ అయ్యింది? ఎప్పటిలోగా తినాలో సూచించే డేట్స్ ను సరిగా చూసుకోవాలి. ఈ డేట్స్ ముద్రించని ప్యాకెట్స్ కొనకూడదు.
- ప్యాకెట్ మీద ముద్రించిన సమాచారాన్ని జాగ్రత్తగా చదవాలి. ప్రిజర్వేటివ్‌లు కలిపిన నట్స్ ను కొనకపోవడమే మంచిది. ❑

# పిల్లల్లో ఏడుపు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పుట్టగానే శిశువు ఏడ్వవడం సహజం. పిల్లల అభివృద్ధిలో నార్మల్ పార్ట్ ఏడుపు అని చెప్పవచ్చు అందుకే బాలానాం రోదనం బలమ్ అంటారు. పరిసరాలకి, భావోద్వేగ ప్రతిస్పందనకు, శారీరక, మానసిక రుగ్మతలకి కారణం ఏడుపు ఇది పిల్లల్లో ఆటోమేటిక్ నేచురల్ ప్రాసెస్ అని చెప్పవచ్చు. తమ భావాల్ని వ్యక్తం చేయడానికి అవసరాలకి అనుగుణంగా పిల్లలు వ్యక్తం చేసే ప్రతి స్పందనే ఏడుపు. ఇది పిల్లలకి కమ్యూనికేషన్ లాంటిదని చెప్పవచ్చు. వారికేమి కావాలో తెలియచేసే అవసరమే ఏడుపు. చాలామంది తల్లిదండ్రులు పిల్లలు ఎందుకు ఏడుస్తున్నారో కారణం తెలియక కంగారు పడుతుంటారు. అబ్బాయిలు అమ్మాయిల కంటే తక్కువగా ఏడుస్తారు. మధ్యాహ్నం, సాయంత్రాలు ఎక్కువగా పిల్లలు ఏడుస్తుంటారని పిల్లల సైకాజిస్టులు చెపుతున్నారు. శివువుల సైకాలజీ ఒక్కొక్కరిలో ఒక్కో విధంగా ఉంటుంది.



**కారణాలు :** 95% పిల్లల్లో ఎటువంటి కారణం లేదు. 5% మంది పిల్లల్లో గ్యాస్ట్రోఈసోఫేజియల్ రిఫ్లెక్స్, చెవి ఇన్ఫెక్షన్స్, ఆనల్ ఫిషర్, ఇన్ఫెక్షన్స్, ముక్కు, చెవి, గొంతు వ్యాధులు, ప్రేగులు మడత పడడం, మెనింజైటిస్, హార్ట్ ఫెయిల్యూర్, తలకు దెబ్బ తగలడం, యూరిన్ ఇన్ఫెక్షన్స్. నర్వస్ సిస్టమ్ అబ్‌నార్మ లిటీస్, కార్నియల్ గాయాలు, కంట్లో నలుసు పడినా, ఆవుపాలు పడకపోయినా, లాక్టోజ్ ఇంటాలిరెన్స్, ఎలర్జీల వల్ల కూడా 3 గంటలపైనా, కంటిన్యూగా ఏడుస్తారు.

**రకాలు.....** మొదటి 3 నెలల్లో పాలు చాలకపోయినా, పాలు పట్టడం ఆలస్యమైనా, పాలు త్రాగిన తర్వాత బర్పింగ్ సరిగా చేయకపోయినా, గ్యాస్ వల్ల, ఆకలి వల్ల పిల్లలు ఏడవడాన్ని హంగర్ ఏడుపు అంటారు. వాతావరణంలో వేడిగా ఉండి దాహం వేసినా ఏడుస్తారు. పిల్లలకి ఎండాకాలం కాచి చల్లార్చిన నీళ్ళు కొద్ది కొద్దిగా త్రాగించడం అవసరం. ఐటి వాతావరణం చలిగా ఉన్నా, ఏసిలో ఎక్కువ సేపు ఉంచినా ఏడుస్తుంటారు. బైటి వాతావరణంలోని శబ్దాలు, వెలుతురు, ప్రయాణాలు చేసేటప్పుడు, టెన్షన్‌కి ఏడవడాన్ని ఓవర్ స్టిములేషన్ ఏడుపు అంటారు. మూత్ర విసర్జన తర్వాత పక్క తడిస్తే కెవ్వున ఏడుస్తారు. బట్టలు మార్చితే ఏడుపు మానేస్తారు. మలవిసర్జన తర్వాత డయాపర్స్ సరిగా, గట్టిగా క్లీన్ చేయడం వల్ల డయాపర్ రాష్ వల్ల, అపరిశుభ్రత వల్ల కూడా ఏడుస్తుంటారు. అలాగే స్నానం చేయించేటప్పుడు షాంపూలు, సబ్బుల ఘాటికి ఏడుస్తుంటారు. కోపం వచ్చినా, ఎవరూ కనిపించకపోయనా, ఎవరూ పట్టిం చుకోకపోయినా వేదనతో ఏడుస్తుంటారు. అప్పుడు వారిని ఎత్తుకుంటే సరిపోతుంది. దీన్నే ఆంగ్రీ ఏడుపు అంటారు. ❑

ఆరోగ్య భాగ్యం

# నరకం నుంచి విముక్తి

ఆధ్యాత్మికం

**చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు.** దీపాలు లేకుండా దీపావళి పండుగ అసంపూర్ణమనే చెప్పాలి. దీపావళినాడు దీపాలను వెలిగించడమనేదది సాంప్రదయంగా వస్తోంది. దీపాలు ఇంటికి వెలుగులు ఇవ్వటమే కాదు మనసుకు ఆహ్లాదాన్ని కూడా కలిగిస్తాయి. కొన్ని రాష్ట్రాల్లో దీపావళి పండుగ ఐదు రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. దీపావళి పండుగకి వెలిగించే దీపాల వల్ల నరకం నుండి విముక్తి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. నరక చతుర్దశి రోజున వస్తువులను దానం చేయడం సాంప్రదాయంగా వస్తోంది. చాలామంది ఆరోజు యమధర్మరాజు పూజలు కూడా చేస్తారు. ఈ పూజా కార్యక్రమంలో భాగంగా ఇంటి ప్రధాన ద్వారాల వద్ద పిండితో తయారు చేసిన దీపాలను వెలిగిస్తారు. ఇలా చేయడం వల్ల యమధర్మరాజు అనుగ్రహం లభించి ఆకాల మరణాలు సంభవించకుండా కాపాడుతాడని జ్యోతిష్య శాస్త్రం చెబుతున్నారు. అందుకే ఈ పూజాలో భాగంగా పిండితో తయారు చేసిన దీపాలను వెలిగిస్తారు. దక్షణం దిక్కున అభిముఖంగా ఈ పిండి దీపాలను వెలిగించి యమునికి ప్రీతికమైన శ్లోకాలను పాటిస్తే మంచి జరుగుతుందని అంటారు. ఇలా చేయడం వల్ల అనుగ్రహంతో పాటు యమధర్మరాజు అనుగ్రహం కూడా లభిస్తుంది అని పురాణాలు చెబుతున్నాయి. ముందుగా ఈ దీపాలను తయారు చేసుకోవడానికి ఒక కప్పుగోధుమ పిండిని తీసుకుని అందులో తగినంత నీటిని వేసుకొని బాగా కలపుకోవాలి. ఇలా కలుపుకున్న తర్వాత మిశ్రమాన్ని తీసుకొని చిన్న ఉండలుగా తయారు చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని దీపాల ఆకారంగా మార్చుకోవాలి ఉంటుంది. ఇలా తయారు చేసిన దీపాలతో నూనె చేసి వెలిగించుకోవాలి. ఈ దీపాలను వెలిగించడం వల్ల చనిపోయిన తర్వాత నరకం నుంచి కూడా విముక్తి లభిస్తుందని అంటారు. దీపంతో దోషం పరిహారం. .



జాతకంలో రాహు-కేతు దోషాలు తొలగిపోవాలంటే పూజగదిలో పిండి దీపం వెలిగించాలని పండితులు చెబుతున్నారు.

పిండి దీపం వెలిగించడ ద్వారా మీ కోరిక నెరవేరుందట. ఆర్థిక సమస్యలతో ఇబ్బందు వల్ల అష్ట ఐశ్వర్యాలు చేకూరుతాయని నమ్మకం. ❑

# పండుగకి కాజు పిస్తా రోల్స్



**కావలసినవి :** జీడిపప్పు-ఒకటిన్నర కప్పులు, పిస్తా పప్పు-ఒకటిన్నర కప్పులు, కండెన్స్‌డ్ మిల్క్ - ఒకటింబావు కప్పులు, గ్రీన్ ఫుడ్ కలర్ - ఐది చేక్కలు, బటర్ - రెండు టేబుల్ స్పూన్లు, పంచదార పొడి - కప్పు, యాలకులపొడి - పావు టీ స్పూను.

**తయారీ విధానం :** జీడిపప్పును దోరగా వేయించి, మెత్తగా గ్రైండ్ చేయాలి. గ్రైండ్ అయిన తరువాత జల్లెడపట్టి పొడిని తీసుకోవాలి. బాణలిలో వెన్న వేసి వేడెక్కనివ్వాలి. కరిగిన బటర్‌లో కండెన్స్‌డ్ మిల్క్ పోయాలి. నిమిషం పాటు పాలను కలుపుతూ ఉండాలి. తరువాత జీడిపప్పు పొడి చేయాలి. సన్నని మంటమీద తిప్పుతూ ఐదునిమిషాలు వేయించాలి. తరువాత దించేసి చల్లారనివ్వాలి. చేతులకు కొద్దిగా నెయ్యి రాసుకుని జీడిపప్పు మిశ్రమాన్ని ముద్దలా కలిపి పెట్టుకోవాలి. ఇప్పుడు పిస్తాపప్పుని దోరగా వేయించి మెత్తగా గ్రైండ్ చేయాలి. గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని జల్లెడపట్టి మెత్తటి పొడిని తీసుకోవాలి. పిస్తా పొడిలో పంచదార పొడి, యాకలుల పొడి, ఫుడ్ కలర్ కొద్దిగా వేడి నీళ్ల చల్లుకుంటూ ముద్దలా కలపాలి. ఇప్పుడు జిడాపప్పు ముద్దను రెండు ముద్దలుగా చేసి, ఒక్కో ముద్దను మందపాటి చపాతీలా వత్తుకుని, కాస్త వెడల్పుగా ఉండేలా ముక్కలు కోయాలి. పిస్తా ముద్దను చిన్న ఉండలుగా చేసి, వీటిని పొడవాటి రోల్స్‌లా చుట్టుకోవాలి. కాస్త వెడల్పుగా ఉండేలా ముక్కలు కోయాలి. పిస్తా మద్దను చిన్న ఉండులుగా చేసి వీటిని పొడవాటి రోల్స్‌ల చుట్టు కోవాలి. జీడిపప్పు ముక్కపైన పిస్తా రోల్‌ను పెట్టి, జీడిపప్పు ముక్కను రోల్ చేయాలి. పిండి ముద్దను మొత్తాన్ని ఇలా రోల్ చేసి, పైన కుంకుమ పువ్వు, సిల్వర్ పేపర్‌తో గార్నిష్ చేస్తే కాజుపిస్తా రోల్స్ రెడీ. ❑


# బంగారం కొనే ముందు !



**దీపావళి.. అనగానే ఎంతో కొంత బంగారం కొనాలి అనుకునేవారు చాలామందే అయితే ఇప్పుడే కాదు. పసిడి ఎప్పుడు కొన్నా తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటంటే...**

- బంగారు ఆభరణాలు కొంటున్నప్పుడు వాటి స్వచ్ఛతను సూచించే హాల్‌మార్క్ గుర్తు వాటి మీద ఉంటుంది. అది ఉందో లేదో గమనించాలి.
- వీలైనంతవరకూ అచ్చంగా బంగారంతో చేసిన నగలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఎప్పుడు మార్చుకున్నా పూర్తిస్థాయిలో నష్టం ఉండదు. రాళ్ల నగలు కొంటుంటే.. రాళ్లు, బంగారం విలువను వేర్వేరుగా చూపిస్తున్నారో లేదో గమనించుకోండి. సాధారణ రాళ్లకు అసలు విలువ ఉండదు. కానీ కొన్ని దుకాణాలు వీటికీ ధర ఎక్కువగా వేస్తుంటాయి. అందుకే బిల్లు వేసేటప్పుడే దానికి విలువ కట్టకుండా మాట్లాడుకోవాలి. పగడాలు, కెంపులు, అన్‌కట్స్‌కి కాస్త రీసేల్ వాల్యూ ఉంటుంది.
- నగలు కొన్నప్పుడు తెల్ల కాగితం మీద రాసి ఇచ్చన బిల్లును తీసుకోవద్దు. ఎప్పుడైనా సరే.. దుకారణం వివరాలు, రిజిస్ట్రేషన్ ఉన్న ఇన్‌వాయిస మాత్రమే తీసుకోవాలి. కంప్యూటర్ బిల్లు అయితే ఇబ్బంది ఉండదు. అందుకే అరగ్రాము బంగారం కొన్నా సరే దానికి వచ్చే బిల్లును తప్పనిసరిగా దాచుకోవాలి. ఒకవేళ బంగారం నాణ్యత విషయంలోఏ మోసపోతే వినియోగదారుల కోర్టును ఆశ్రయించవచ్చు. అలాగే బిఐఎస్ కేర్ యాప్ ద్వారా బంగారం స్వచ్ఛత గురించి స్వయంగా తనిఖీ చేసుకోవచ్చు.
- ఒకేసారి బంగారం కొనుగోలు చేయలేం అనుకునేవారు. వివిధ స్కీముల్లో డబ్బులు కడు తుంటారు. నమ్మకమైన సంస్థల్లో కట్టినప్పుడు మాత్రమే మీ డబ్బుకు, బంగారానికి భద్రత ఉంటుంది. బంగారం అప్పటికప్పుడు కొనుక్కోవలసిన అవసరం లేకపోతే కడ్డీలు, నాణేల రూపంలో కొనుక్కోవచ్చు. బ్యాంకులూ బంగారం అమ్ముతాయి.. కాస్త ఖరీదు ఎక్కువైనా నాణ్యత విషయంలో పూర్తి హామీ ఉంటుంది.
- బంగారాన్ని డిజటల్ రూపంలోనూ కొనుగోలు చేయచ్చు. దీనిని 'డిజటల్ గోల్డ్'గా పిలుస్తుంటరాఉ. వీటి ధరలు అంతర్జాతీయ మార్కెట్‌తో అనుసంధానమై ఉంటాయి. ఒకవేళ ధరలు పెరిగినప్పుడు దీన్ని అమ్ముకోవచ్చు కూడా ! ఆయా సంస్థల నుంచి కొన్న బంగారాన్ని డిజిటల్ వాల్ట్‌లో నిల్వ చేస్తారు. నామమాత్రపు ఛార్జీలు చెల్లించి ఈ బంగారాన్ని కావాల్సినప్పుడు భౌతికంగా పొందచ్చు. ఈ బంగారం వంద శాతం స్వచ్ఛమైనదే కాకుండా సురక్షితంగా భద్రపరచుకోవచ్చు.
- కొన్ని పెద్ద పెద్ద దుకాణాల్లో తరుగు,మజూరీ కలిపి అదనపు ఛార్జీ వేస్తుంటరాఉ. ఇది ఆరు శాతం నుంచి మొదలై నగను బట్టి ముప్పై శాతం వరకు ఉంటుంది. దీనికి అదనంగా జీఎస్టీ చెల్లించాలి. ఇవన్నీ లెక్కేస్తే.. కొన్నిసార్లు తీసుకున్న నగ కంటే అదనంగా బిల్లు చెల్లించాల్సి వస్తుంది. కొనే ముందు ఇవన్నీ పక్కాగా అర్థం చేసుకోగలిగితే డబ్బు వృథా కాదు. ❑










# అలంకరణ అవసరం లేదిక !

దీపావళికి ఇల్లంతా రంగవల్లికలు, పూలతో అలంకరించి వాటిల్లో దీపాలను ఉంచుతాం. ఇల్లంతా తీర్చిదిద్దడం ఎంత శ్రమ! వీటిని తెచ్చేసుకోండి. దియా స్టాండ్‌లుగా దొరకే వీటిల్లో దీపాలను వెలిగిస్తే చాలు. మరే అలంకరణ అవసరం లేకుండానే అందంగా కనిపిస్తాయి. బాగున్నాయి కదూ!













# అఫ్ఘాన్‌పై 5 వికెట్ల తేడాతో సఫారీలు ఘన విజయం

## ఆఖరి లీగ్ మ్యాచ్‌లో 244 పరుగులకు అఫ్ఘానిస్తాన్ ఆలౌట్




**అహ్మదాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** అఫ్ఘాన్‌పై 5 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. అహ్మదాబాద్ వేదికగా శుక్రవారం వన్డే వరల్డ్ కప్‌లో ఇంకా 15 బంతులు మిగిలి ఉండగా 47.3 ఓవర్లలో 247 పరుగులు చేసి దక్షిణాఫ్రికా గెలుపును కైవసం చేసుకుంది. సెమీస్ చేరే అవకాశాలు లేనప్పటికీ విజయం కోసం ఆఖరి వరకూ ఆఫ్ఘాన్ జట్టు పోరాడింది. అఫ్ఘాన్లు నిర్దేశించిన 245 పరుగుల స్వల్ప చేధనలోనూ సఫరీలు తడబడ్డారు. ఒకానొక దశలో 130 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన వాండర్ డస్సెన్ (76 నాటౌట్) నిలకడగా ఆడుతూ దక్షిణాఫ్రికా జట్టును విజయతీరాలకు చేర్చారు. క్వింటన్ డికాక్ 41 పరుగులు, డెంబ బవుమా 23 పరుగులు, ఐడెన్ మార్క్రమ్ 25 పరుగులు, హెన్రిచ్ క్లాసెన్ 10 పరుగులు, డేవిడ్ మిల్లెర్‌క 24 పరుగులు, ఆండిలే ఫెహ్లుక్వాయో నాటౌట్‌గా 39 పరుగులు చేశారు. ఇక వన్డే వరల్డ్ కప్‌లో సెమీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే భారీ తేడాతో నెగ్గాల్సిన మ్యాచ్‌లో అఫ్ఘాన్ చేతులెత్తేసింది. తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆఫ్ఘాన్ మరో ఆలోచన లేకుండా మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఆఫ్ఘానిస్తాన్ నిర్ణీత 50 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. టోర్నీ ఆసాంతం నిలకడగా రాణిస్తున్న టాపార్డర్ బ్యాటర్లు విఫలమయ్యారు. ఆల్ రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ 107 బంతుల్లో 97 పరుగులు చేసి నాటౌట్‌తో 7 ఫోర్లు, 3సిక్సర్లు చేసి తృటిలో సెంచరీని కోల్పోయాడు. ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ 22 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్సర్ చేయగా, ఇబ్రహీం జద్రాన్ 30 బంతుల్లో 15 పరుగులు, 3 ఫోర్లు చేసి తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించారు. కానీ నాలుగు పరుగుల వ్యవధిలో అఫ్ఘాన్ ఓపెనర్లతో పాటు, కెప్టెన్ హష్మతుల్లా షాహిది (2) వికెట్లను కోల్పోయారు. 45 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన అఫ్ఘాన్ రెహ్మత్ షా 46 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లు, అజ్మతుల్లా ఆదుకునే ప్రయత్నం చేశారు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 49 పరుగులు జోడించింది. అర్ధ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జోడీని లుంగి ఎంగిడి విడదీశాడు. ఆ తర్వాత అఫ్ఘాన్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది.

ఇక్రామ్ అలిచల్ 12 పరుగులు, మహ్మద్ నబీ 2 పరుగులు, రషీద్ ఖాన్ 14 పరుగులతో విఫలమయ్యారు. ఒక వైపు వికెట్లు పడుతున్నా అజ్మతుల్లా మాత్రం పట్టుదలతో బ్యాటింగ్ చేసి 71 బంతులోనఅర్ధ సెంచరీకి చేరుకున్నాడు ఈ వరల్డ్‌కప్‌లో అజ్మతుల్లాకు ఇది మూడో హాఫ్ సెంచరీ. రషీద్ ఖాన్ నిష్క్రమించగానే అఫ్ఘాన్ ఇన్నింగ్స్ త్వరగానే ముగుస్తుందని భావించినా లోయరార్డర్‌లో నూర్ అహ్మద్ 32 బంతుల్లో 26 పరుగులు, 4ఫోర్లు చేసి కొద్దిసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు.

అజ్మతుల్లా, నూర్‌లు 8వ వికెట్‌కు 44 పరుగులు జోడించగా, ఈ జోడీని కొయెట్జ్ విడదీశాడు. ఇక ఎంగిడి వేసుకున్న 47వ ఓర్లో 4, 6 తో 80 పరుగుల్లోకి వచ్చిన అజ్మతుల్లా అతడే వేసిన 49వ ఓవర్లో సిక్సర్ బాది 90 పరుగుల్లోకి రావడంతో అందరి కళ్లూ అతడి సెంచరీ మీద పడ్డాయి. రబాడా వేసిన చివరి ఓవర్లో నవీన్ ఉల్ హక్ తొలి బంతికి సింగిల్ తీశాడు. అజ్మతుల్లా రెండో బాల్‌కు సింగిల్‌కు రాగా మూడో బంతికి నవీన్ ఒక్క పరుగు తీసి అజ్మత్‌కు స్ట్రైక్ ఇచ్చాడు కానీ 4, 5 బంతికి పరుగు రాలేదు. ఆఖరి బందికి నవీన్ ఉల్ హఖ్ రనౌట్ అవడంతో అఫ్గాన్ ఇన్నింగ్స్ ముగిసింది. సఫారీ బౌలర్లలో కొయెడ్జ నాలుగు వికెట్లు తీయగా, ఎంగిడి, మహారాజ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు.

## ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో

# భారత్‌కు మూడు స్వర్ణాలు

న్యూఢిల్లీ: ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఒకే రోజు మూడు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం దక్కింది. భారత స్టార్ ఆర్చర్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తా చాటింది. థాయిలాండ్‌లో జరుగుతున్న ఏషియన్ అర్చరీ చాంపియన్‌షిప్‌లో టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం, వ్యక్తిగత ఈవెంట్‌లో రజతం గెలుచుకుంది. మహిళల కాంపౌండ్ ఈవెంట్‌లో జ్యోతి, పర్ణీత్ కౌర్, అదితి స్వామిలతో కూడిన భారత జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌లో భారత జట్టు 234-233 తేడాతో చైనీస్ తైపీకి చెందినవాంగ్‌లు యున్, చెన్ యి హ్సు వాన్, హువాంగ్ జో త్రయాన్ని ఓడించి గోల్డ్ మెడల్ సాధించింది.

మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఈవెంట్‌లో పర్ణీత్ కౌర్ ఆసియా చాంపియన్‌గా అవతరించింది. ఫైనల్‌లో పర్ణీత్ కౌర్ 145(9)-145(8) తేడాతో జ్యోతి సురేఖపై గెలిచింది. మొదటి మూడో గేములు ముగిసే సరికి 87-85తో జ్యోతిని లీడ్‌లో ఉండగా, ఆ తర్వాత పర్ణీత్ పుంజుకుంది. గాలుగో గేమ్‌లో పైచేయి సాధించి, ఐదో గేమ్‌ను గ్రా చేసుకున మ్యాచ్‌ను టై బ్రేకర్‌కు మళ్లించి మరీ విజయం సాధించింది. అంతర్జాతీయ స్థాయిలో పర్ణీత్ కౌర్‌కు ఇదే తొలి స్వర్ణం. మరోవైపు జ్యోతి రజతంతో సరిపెట్టి టోర్నీలో రెండో పతకం గెలుచుకుంది. అలాగే అదితి స్వామి, ప్రియాన్స్‌లతో కూడి భారత ద్వయం 156-151 తేడాతో థాయిలాండ్ జంటను ఓడించింది.

అలాగే పురుషుల కాంపౌండ్ కేటగిరీలో అభిషేక్ శర్మ 147-146 తేడాతో కొరియాకు చెందిన జూ జైహున్‌పై నెగ్గి కాంస్య పతకం సాధించాడు. దాంతో ఒక్క రోజునే భారత్ మూడు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం గెలుచుకుంది. దాంతో టోర్నీలో పతకాల సంఖ్య 7కు చేరింది.

# శ్రీలంకకు షాకిచ్చిన ఐసిసి

## సభ్యత్వం సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్‌లో వరుస ఓటములతో పాటు, క్రికెట్ బోర్డు సభ్యులందరినీ తొలగిస్తూ ఆ దేశ ప్రభుత్వం తీసుకున్న నిర్ణంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న శ్రీలంక క్రికెట్ బోర్డు (ఎస్ఎల్‌సీ)కు మరో భారీ షాక్ తగిలింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)లో ప్రస్తుతం ఉన్న ఫుల్ మెంబర్‌షిప్ హోదా కలిగిన శ్రీలంక జట్టు సభ్యత్వాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు శుక్రవారంనసంచలన ప్రకటన చేసింది. నశ్రీలంక క్రికెట్ స్వయం ప్రతిపత్తితో వ్యవహరించలేకపోతుందని, బోర్డులో ప్రభుత్వం జోక్యం చేసుకోవడంపై ఐసీసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సభ్యత్వాన్ని సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది.

# నేడు పెరేడ్ గ్రౌండ్స్‌లో బిజెపి ఆధ్వర్యంలో మాదిగల విశ్వరూప సభ

## ప్రధాని మోడీ రాక సందర్భగా భారీ బందోబస్తు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, నవంబర్ 10, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనవారం నాడు బిజెపి ఆధ్వర్యంలో జరగనున్న మాదిగల విశ్వరూప సభకు ప్రధాని నరేం ద్ర మోది సహా బిజెపి ప్రముఖులు హాజరు కానుండడంతో పరేడ్ గ్రౌండ్స్‌తో పాటు పరిసర ప్రాంతాలలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పరేడ్ గ్రౌండ్స్‌ను ఎస్‌పిజి కమెండోలు తమ స్వాధీనంలోకి తీసుకోగా వారికి సహకరించేందుకు సిటీ పోలీసులు రంగంలో దిగారు. భద్రతా ఏర్పాట్లను కొత్వాల్ సందీప్ శాండి ల్యాతో పాటు శాంతి భద్రతల అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్ సహా ఇతర అధికారులు స్వయంగా పర్యవేక్షించ సాగారు. సభా వేదికపై ముందుగా నిర్ణయించిన వారు మినహా ఇతరులను అనుమతించబోమని పోలీసు అధికారులు తెలిపారు. మోది పాల్గొననున్న వేదిక సహా మొత్తం పరేడ్ గ్రౌండ్స్‌ను ఎస్‌పిజి కమెండోలు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**ప్రధాని మోడీ సభ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు**

కాగా, ప్రధాని మోది పాల్గొననున్న మాదిగల విశ్వరూప సభ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలలో శనివారంవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్, టివోలి జంక్షన్, పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలలో ట్రాఫిక్ రద్దీ వుండే వీలున్నందున ఈ మార్గాలలో రాకపోకలు సాగించే వారు ఇతర మార్గాలను ఎంచుకోవాలని సుధీర్ బాబు కోరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జెబిఎస్‌కు వచ్చే ప్రయాణీకులు ముందుగానే బయలు దేరాలని ఆయన కోరారు. ఇదే సమయంలో చిలకలగూడ చౌరస్తా, ఆలుగడ్డ బావి చౌరస్తా, సంగీత్ చౌరస్తా, వెఎంసిఎ చౌరస్తా, ప్యాట్నీ చౌరస్తా, ఎస్‌బిహెచ్ చౌరస్తా, ప్లాజా, సిటిఓ జంక్షన్, బ్రూక్‌బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్, ఉప కార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, తిరుమల్ గిరి చౌరస్తా, తాడ్‌బంద్ చౌరస్తా, సెంటర్ పాయింట్, డై మండ్ పాయింట్, బోయిన్‌పల్లి చౌరస్తా, రసూల్‌పురా, బేగంపేట్ లలో ట్రాఫిక్ ఇబ్బందులు వుంటాయని గుర్తించారు. ఈ ప్రాంతాల గుండా రాకపోకలు సాగించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ చీఫ్ కోరారు.

**ట్రాఫిక్ మళ్లింపు వివరాలు**

1. బోయిన్‌పల్లి తాడ్‌బండ్ నుంచి టివోలి వైపు వచ్చే వాహనాలను బ్రూక్‌బాండ్, రాణీగంజ్ వైపు మళ్లిస్తారు. 2. సంగీత్ చౌరస్తా నుంచి బేగంపేట్ వచ్చే వాహనాలను వైఎంసిఎ నుంచి బాలంరాయి వైపు మళ్లిస్తారు. 3. బేగంపేట్ నుంచి సంగీత్ చౌరస్తా వైపు వచ్చే వాహనాలను స్వీకార్ ఉపకార్ మీదుగా బాలంరాయి వైపు మళ్లిస్తారు. 4 కార్ఖానా నుంచి ప్యాట్నీ వైపు వచ్చే వాహనాలను క్లాక్ టవర్ వైపు మళ్లిస్తారు. 5. సికింద్రాబాద్ ఎస్‌బిహెచ్ నుంచి స్వీకార్ ఉపకార్ వైపు వచ్చే వాహనాలను వైఎంసిఎ వైపు మళ్లిస్తారు. 6. ఆర్‌టిఎ తిరుమల్‌గిరి నుంచి ప్లాజా వైపు వచ్చే వాహనాలను బాలంరాయి వైపు మళ్లిస్తారు. 7. టివోలి చౌరస్తా నుంచి ప్లాజా వైపు వచ్చే మార్గాన్ని ఇరువైపులా మూసివేస్తారు. 8. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి బేగంపేట్ వైపు వచ్చే వాహనాలను పంజాగుట్ట నుంచి ఖైరతాబాద్ వైపు మళ్లిస్తారు.

# బైజూస్‌కు షాకిచ్చిన కోర్టు!

**వాషింగ్టన్, నవంబరు 10:** ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు మరో షాక్ తగిలింది. కంపెనీకి చెందిన ఓ యూనిట్‌ను రుణదాతల గ్రూప్ తమ అధీనంలోకి తీసుకోవడాన్ని డెలావెర్ ఛాన్స్‌రీ కోర్టు సమర్థించింది. బైజూస్ పలుసార్లు రుణ చెల్లింపు నిబంధనలను ఉల్లంఘించిందని నిర్ధారించింది. బైజూస్‌కు రెడ్‌వుడ్ ఇన్వెస్ట్‌మెంట్స్, సిల్వర్ పాయింట్ కేపిటల్ సహా మరికొన్ని సంస్థలు 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని అందచేశాయి. కానీ కొవిడ్ తర్వాత ఎడ్‌టెక్ బిజినెస్ దెబ్బ తినడంతో కష్టాల్లో కూరుకుపోయిన బైజూస్ వాయిదాలను సకాలంలో చెల్లించలేకపోయింది. ఇది రుణ ఎగవేతకు దారితీసింది. ఫలితంగా నిబంధనల ప్రకారం, రుణదాతలు ఎంపిక చేసిన టిమోతీ పోల్ అనే వ్యక్తి కంపెనీకి చెందిన 'బైజూస్ ఆల్ఫా'లో ఏకైక డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నియామకం రుణ షరతుల ప్రకారమే జరిగినట్లు తాజాగా కోర్టు తేల్చింది. ఆయన




నియామకాన్ని సవాల్ చేస్తూ బైజూస్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. రోజురోజుకీ బైజూస్ ఆర్థిక కష్టాలు పెరిగిపోతున్న నేపథ్యంలో 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని వసూలు చేసుకోవడం కోసం రుణదాతలు తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఈ క్రమంలో కంపెనీ రుణ అవసరాల నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'స్పెషల్ పర్పస్ వెహికల్' బైజూస్ ఆల్ఫాను తమ ప్రయోజనాలను రక్షించేలా హోల్డింగ్ కంపెనీలా మార్చినట్లు రుణదాతల తరపు న్యాయవాది తెలిపారు. ఎడ్‌టెక్ కంపెనీని పూర్తిగా టేకోవర్ చేయడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు.

# చైనా బ్యాంకు ఐసిబిసిపై సైబర్ దాడి

**బీజింగ్, నవంబరు 10:** చైనాకు చెందిన అతిపెద్ద బ్యాంకు 'ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంకు ఆఫ్ చైనా లిమిటెడ్ (ఐసిబిసి)' అమెరికా యూనిట్‌పై సైబర్‌దాడి జరిగింది. దీంతో ఈ సంస్థ కొన్ని యూఎస్ ట్రెజరీ ట్రేడ్‌లను నిర్వహించలేక పోయింది. దాడి ప్రభావం మరింత విస్తరించకుండా కొన్ని వ్యవస్థలను వేరుచేయడం వల్లే ట్రేడ్‌లను నిలిపివేయాల్సి వచ్చిందని కంపెనీ వివరించింది. వీటిని తర్వాత ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సెటిల్ చేసినట్లు వెల్లడించింది. ఈ వారంలోనే ఈ ఘటన జరిగినట్లు తెలిపింది. న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ తాజా సైబర్‌దాడిపై విచారణ చేపట్టినట్లు ఐసిబిసి వెల్లడించింది. అలాగే దర్యాప్తు సంస్థలకూ సమాచారం ఇచ్చినట్లు తెలిపింది. కంపెనీ బ్యాంకింగ్, మెయిల్ సహా ఇతర ఏ వ్యవస్థలపై దాడి ప్రభావం లేదని స్పష్టం చేసింది. దీనిపై సంస్థ ఇంతకుమించి ఎలాంటి విషయాలను బహిర్గతం




చేయలేదు. అయితే రష్యన్ మాట్లాడే ర్యాన్‌సమ్‌వేర్ సిండికేట్ అయిన లాక్‌బిట్ గ్రూప్ ఈ దాడి వెనకాల ఉన్నట్లు కొన్ని నివేదికలు వెల్లడించాయి. పాత సోవియట్ యూనియన్‌లో లేని దేశాలపై ఈ గ్రూప్ సైబర్ దాడులకు పాల్పడుతుంటుందని తెలిపాయి. 2019 నుంచి ఇది క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు వేలాది సంస్థలపై ఇది సైబర్‌దాడులకు పాల్పడ్డట్లు తెలుస్తోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం నష్టాలతో ప్రారంభించిన సూచీలు చివరలో ఒక్కసారిగా వచ్చిన కొనుగోళ్ల మద్దతు లభించడంతో లాభాల్లో ముగిసాయి. రాబోయే రోజుల్లో మరిన్ని రేట్ల పెంపులు తప్పకపోవచ్చని అమెరికా ఫెడ్ చైర్మన్ పావెల్ చేసిన వ్యాఖ్యలతో పాటు రూపాయి బలహీనతలు కూడా సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 72.48 పాయింట్లు పెరిగి 64,904.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.05 పాయింట్లు పెరిగి 19,425.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో, ఏసియన్ పెయింట్స్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో హిండాల్కో ఇండస్ట్రీస్ ఏకీకృత ఆదాయం వార్షిక ప్రాతిపదికన 3.6 శాతం తగ్గి రూ.54,169 కోట్లకు చేరింది. ఏకీకృత లాభం 0.4శాతం తగ్గి రూ.2,196 కోట్లుగా నమోదైంది. కంపెనీ షేరు శుక్రవారం 0.71 శాతం నష్టపోయి రూ.481 వద్ద నిలిచింది.



# ఎం అండ్ ఎం లాభం రూ.3,451 కోట్లు

## వాణిజ్యం

**ముంబై, నవంబరు 10:** మహీంద్రా అండ్ మహీంద్రా శుక్రవారం తన రెండవ త్రైమాసికం ఫలితాలు విడుదల చేసింది. రూ.3,451.88 కోట్ల స్టాండ్‌లోన్ నికర లాభాన్ని నివేదించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.2,068 కోట్ల నుంచి 66.9శాతం తీవ్ర వృద్ధిని నమోదు చేసింది. 2024లో కార్యకలాపాల ద్వారా ఆటోమొబైల్ మేజర్ స్వతంత్ర రాబడి 15.7శాతం పెరిగి రూ.21,010.13 కోట్ల నుంచి రూ.24,చ309.89 కోట్లకు చేరుకుంది. ఆపరేటింగ్ స్థాయిలో సెప్టెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికంలో వడ్డీ, పన్ను, తరుగుదల, రుణ విమోచనకు ముందు ఆదాయాలు 20శాతం పెరిగి రూ.2,443 కోట్ల నుంచి రూ.2,935 కోట్లకు చేరింది. ఎబిటా మార్జిన్ 11.6శాతం నుంచి 12.1శాతానికి పెరిగింది. ఏకీకృత ప్రాతిపదికన మహీంద్రా అండ్ మహీంద్రా ఆదాయం 15శాతం పెరిగి 34,436కోట్లకు చేరుకుంది. నికర లాభం 6శాతం పెరిగి రూ.2,348కోట్లకు చేరుకుంది. రెండవ త్రైమాసికంలో ఆటో, ఫార్మ్, సర్వీసెస్ అంతటా నిర్వహణ పనితీరు బలంగా ఉంది. ఆటో వేగంగా వృద్ధి చెంది దాని నిర్వహణ లాభాలను రెట్టింపు చేసింది. కఠినమైన మార్కెట్ పరిస్థితులు ఉన్నప్పటికీ వ్యవసాయం నిలకడగా కొనసాగుతోంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో ఆటోమోటివ్ సెగ్మెంట్ సంవత్సరానికి 22శాతం విలువైన ఆదాయ వృద్ధిని సాధించి రూ.18,405.46 కోట్లకు చేరుకుంది. సెగ్మెంట్ లాభం రూ.883.11 కోట్ల నుంచి 88శాతం పెరిగి రూ.1,662.35 కోట్లకు చేరుకుంది. ఆటో సెగ్మెంట్ 18శాతం వృద్ధితో 22.078 యూనిట్ల వద్ద అత్యధిక త్రైమాసిక వాల్యూమ్‌లను నమోదు చేసింది. ట్రాక్టర్ మార్కెట్ వాటా 150 బిపిఎస్ పెరిగి 41.6శాతానికి చేరుకుంది. ఇది ఒక దశాబ్దంలో దాని అత్యధిక రెండవ త్రైమాసిక మార్కెట్ వాటాగా ఉంది. 'మేము బలమైన హెచ్1 ఎఫ్24 ఆపరేటింగ్ పనితీరును ఇపిఎస్‌తో రూ.52.4కి అందించాము. 18శాతం పెరిగింది. మా మూలధన కేటాయింపు చర్యల ద్వారా కార్యాచరణ కొలమానాలు మరియు విలువ సృష్టిపై దృష్టిసారించాం. మేము 18శాతం కంటే ఎక్కువ ఆర్ఒఇని అందించడం కొనసాగిస్తునాం' అని మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మనోజ్ భట్ అన్నారు. రెండవ త్రైమాసికంలో ఆటో, ఫార్మ్, సర్వీసెస్‌లో నిర్వహణ పనితీరు పటిష్ఠంగా ఉందని మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒ డాక్టర్ అనీష్ షా తెలిపారు. ఆర్థిక ఫలితాలు విశ్లేషకుల అంచనాలను మించిపోయాయి. ఐదు బ్రోకరేజ్ సంస్థల సగటు అంచనా ప్రకారం కంపెనీ పిఎటి సంవత్సరానికి 37 శాతం పెరిగి రూ.2,844 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు.

# పవన్ ముంజాల్ ఆస్తులు జప్తు

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రముఖ వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ముంజాల్‌కు చెందిన రూ.24.95 కోట్ల విలువ చేసే ఆస్తులను జప్తు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తెలిపింది. ఆయనపై నమోదైన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు శుక్రవారం వెల్లడించింది. భారత్ నుంచి విదేశీకరెన్సీని అక్రమంగా తరలించారంటూ పవన్‌ముంజాల్ సహా మరికొందరిపై 'డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్' ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగానే దర్యాప్తు చేపట్టినట్లు ఇడి తెలిపింది. 54 కోట్ల విలువ చేసే విదేశీ కరెన్సీని పవన్ ముంజాల్ భారత్ నుంచి బయటకు తరలించారని డిఆర్ఐ తమ ఫిర్యాదులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరపగా పవన్ ముంజాల్ ఈ కరెన్సీని ఇతరుల పేరు మీద జారీచేసి, తర్వాత దాన్ని ఆయన విదేశాల్లో తన వ్యక్తిగత ఖర్చులకు వాడుకున్నట్లు ఇడి తెలిపింది. ఈ విదేశీ నిధులను ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తమ ఉద్యోగుల పేరు మీద వివిధ డీలర్లనుంచి విత్‌డ్రాచేసినట్లు పేర్కొంది. సదరుకంపెనీ ఈమొత్తాన్ని పవన్ ముంజాల్ రిలేషన్‌షిప్ మేనేజర్‌కు ఇచ్చినట్లు తెలిపింది. ఆయన దీన్ని పలు బిజినెస్ ట్రిప్పుల్లో విదేశాలకు వెళ్లినప్పుడు సీక్రెట్‌గా తీసుకెళ్లినట్లు వివరించింది. రెమిటెన్స్ స్కీమ్ ప్రకారం ఒక వ్యక్తి ఒక యేడాదిలో 2.5 లక్షల డాలర్లు మాత్రమే తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది.

# ఉద్యోగులకు ఇపిఎఫ్ఒ గుడ్‌న్యూస్

**ముంబై, నవంబరు 10:** ఉద్యోగ భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) ఉద్యోగులకుగుడ్‌న్యూస్ అందించింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పిఎఫ్ నిల్వలపై వడ్డీ మొత్తానికి పిఎఫ్ ఖాతాదారుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇప్పటికే కొందరి ఖాతాల్లో వడ్డీ మొత్తాలు జమఅవ్వగా, ఇంకా పలువురి ఖాతాల్లో జమకావాల్సి ఉంది. అకౌంట్లలో కనిపించడానికి కాస్త సమయం పడుతుందని ఇపిఎఫ్ఒ ఓ ఎక్స్ యూజర్‌కు ఇచ్చిన సమాధానంలో పేర్కొంది. 2022-23ఆర్థిక సంవత్సరానికి ఇపిఎఫ్ నిల్వలపై 8.15 శాతం వడ్డీ చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో ఇపిఎఫ్ఒ వడ్డీని ఆయా ఖాతాల్లో జమ చేస్తోంది. ఇపిఎఫ్ వడ్డీ మొత్తం జమా అయ్యిందో లేదో ఇపిఎఫ్ఒ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇపిఎఫ్ఒ వెబ్‌సైట్ లో సర్వీసెస్ విభాగంలోకి వెళ్లి 'ఫర్ ఎంప్లాయీస్' సెక్షన్ ఎంచుకోవాలి. అందులో మెంబర్ పాస్‌బుక్‌ను ఎంచుకోవాలి. తర్వాత లాగిన్‌పేజీలో యుఎఎన్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అవ్వడం ద్వారా ఇపిఎఫ్ బ్యాలెన్స్‌ను చెక్ చేసుకోవచ్చు. కేంద్రం తీసుకొచ్చిన ఉమాంగ్ యాప్ ద్వారా కూడా పిఫ్ వడ్డీ మొత్తం జమ అయ్యిందో లేదో చూసుకోవచ్చు. ఉమాంగ్ యాప్‌లో ఇపిఎఫ్ సెక్షన్‌లోకి వెళ్లి వ్యూ పాస్‌బుక్ ఆప్షన్ ఎంచుకోవాలి. ఆ తర్వాత యుఎఎన్ నంబర్ ఎంటర్ చేసి గెట్ ఒటిపి ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత మొబైల్ నంబర్‌కు వచ్చే ఒటిపిని ఎంటర్ చేయాలి. అప్పుడు ఇపిఎఫ్ అకౌంట్ వివరాలు కనిపిస్తాయి. కావాలంటే ఇ-పాస్‌బుక్‌ను పిడిఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ కూడా చేసుకోవచ్చు.

# క్షీణించిన భారత్ రూపాయి

**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారత రూపాయి రికార్డుస్థాయిలో పడిపోయింది. యుఎస్ ట్రెజరీ దిగుబడుల పెరుగుదల మధ్య ఆసియా దేశాల మార్కెట్ల బలహీనతతో యుఎస్ డాలర్‌తో పోలిస్తే భారత్ రూపాయి రికార్డు స్థాయికి పడిపోయింది. స్థానిక కరెన్సీ దాని మునుపటి ముగింపు 83.28తో పోలిస్తే డాలర్‌కి జీవితకాల కనిష్టస్థాయి 83.3050కి చేరుకుంది. రూపాయి శుక్రవారం సెషన్ ఫ్లాట్‌గా 83.28 వద్ద ప్రారంభమైంది. రూపాయి గతంలో జీవిత కాల కనిష్టస్థాయి 83.2950 ఆరు కరెన్సీల బుట్టకు వ్యతిరేకంగా గ్రీన్‌బ్యాక్ బలాన్ని అంచనా వేసే డాలర్ ఇండెక్స్ 0.02శాతం తగ్గి 105.89 వద్ద ట్రేడవుతోంది. గురువారం అమెరికా కరెన్సీతో రూపాయి ఒక పైసలు తగ్గి 83.28 వద్ద ముగిసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.